/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | మంగళవారం • 14-2-2023 • సంపుటి:7 • సంచిక:40 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

మాఘమాసం, మంగళవారం, తిథి: నవమి, ఉ.9.04 నుంచి రేపు ఉ.7.39 వరకు, నక్షత్రం: అనురాధ, ఉ.2.35 నుంచి రేపు ఉ.2.01 వరకు, వర్జ్యం: ఉ.7.20-8.51 వరకు, దుర్ముహూర్తం: మ.12.07-12.53 వరకు, రాహుకాలం: మ.3.22-4.47 వరకు

## బెంబేలెత్తిస్తున్న నిత్యావసరాల ధరలు

దేశంలో పెరిగిన రిటైల్ ద్రవ్యోల్బణం



2

## అదానీ వ్యవహారంపై కమిటీ ఏర్పాటుకు కేంద్రం ఓకే



2

# 'జగనన్నే మా భవిష్యత్తు'

- అదే నినాదంతో ముందుకు పోదాం
- ప్రతిపక్షాలను తిప్పికొడదాం • నిర్లక్ష్యం వద్దు
- పనితీరు మార్చుకోకుంటే టిక్కెట్ ఇచ్చేది లేదు
- 30 మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం
- గడపగడపకూ కార్యక్రమం అత్యంత కీలకం
- ప్రతి ఇంటికీ వెళ్లాలి
- గతానికి, ఇప్పటికీ తేడాను వివరించాలి
- సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి



**అమరావతి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్):** వైఎస్ఆర్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం ముగిసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో.. ఆయన క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రాంతీయ సమన్వయకర్తలు, జిల్లా పార్టీ అధ్యక్షులతో ఈ సమీక్ష సమావేశం జరిగింది. రాబోయే రోజుల్లో పార్టీ పరంగా ప్రారంభించనున్న కార్యక్రమాలపై దిశానిర్దేశం చేసిన సీఎం జగన్.. 'జగనన్నే మా భవిష్యత్తు' నినాదంతో ప్రతీ గడపకూ వెళ్లి గృహ సారథులు పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు.'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో వెనుకబడిన 30 మంది ఎమ్మెల్యేలపై సీఎం జగన్ మండిపడ్డారు. పనితీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇచ్చేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యేల పనితీరుపై చేసిన సర్వే నివేదికను సోమ వారం ఆయన ప్రదర్శించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తక్కువ రోజులపాటు తిరిగిన పలువురు ఎమ్మెల్యేల వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి గతంలో హెచ్చరించినా ఇప్పటికీ పనితీరు మెరుగుపరుచుకోని ఎమ్మెల్యేలపైనా సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం అస్సలు ప్రదర్శించవద్దని హెచ్చరించారు.''గడపగడపకూ కార్యక్రమం అత్యంత కీలకం. నిర్దేశించుకున్న విధంగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి. ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వం, మన ప్రభుత్వం మధ్య వ్యత్యాసం వివరిం చాలని'' సీఎం జగన్ ఈ సందర్భంగా ఆదేశాలు జారీ చేశారు. అలాగే.. ఎన్ని కల కోడ్ లేని జిల్లాల్లో గడప గడప మన ప్రభుత్వం కొనసాగించాలని, ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా మిగతా జిల్లాల్లో నిర్వహించాలని సూచించారు.

**93 శాతం గృహసారథుల నియామకం పూర్తి**

దాదాపు 5 లక్షల మంది గృహసారథులను నియమించుకున్నామని ఈ సంద ర్భంగా పార్టీ కేడర్‌ను ఉద్దేశించి సీఎం జగన్ ..మిగతా 2లో

## ఎన్నో అవకాశాలకు రన్‌వే..

'ఏరో ఇండియా'ను ప్రారంభించిన ప్రధాని మోదీ



**బెంగళూరు, ఫిబ్రవరి 13:** ఆసియాలోనే అతి పెద్ద వైమానిక ప్రదర్శన మొదలైంది. బెంగళూరు శివారులోని యలహంక వైమానిక శిక్షణ క్షేత్రంలో 14వ 'ఏరో ఇండియా 2023' షోను ప్రధాని నరేంద్రమోదీ సోమవారం ప్రారంభించారు. అనంతరం పలు విమానాల విన్యాసాలను ఆయన తిలకించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కర్ణాటక ముఖ్య మంత్రి బసవరాజు బొమ్మై తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నో అవకాశాలకు రన్‌వే: మోదీ**

ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. ఈ ప్రదర్శన ఎన్నో ..మిగతా 2లో

# దయనీయ దృశ్యాలు

- వేల సంఖ్యలో మృతదేహాలు
- సమాధులు తవ్వేందుకు ప్రొక్లెయిన్లు..!
- మరోసారి స్వల్ప భూప్రకంపనలు



**అంకారా, ఫిబ్రవరి 13:** తుర్కియే, సిరియాలో భూకంపం సృష్టించిన విలయం.. ఎన్నో దయనీయ దృశ్యాలను కళ్లముందుంచుతోంది. ఇప్పటికే వారం గడవడం, గడ్డకట్టే చలి కావడంతో కుటుంబసభ్యులు తమ వారి ప్రాణాలపై నమ్మకం కోల్పోతున్నారు. అయినా ఎక్కడో చిన్న ఆశతో ఎదురుచూసిన వారికి కన్నీరే మిగులుతోంది. దాంతో మృతుల సంఖ్య వేలకు వేలు పెరిగిపోతోంది. ఈ పరిస్థితుల్లో ఒకే దగ్గర భారీ సంఖ్యలో మృతదేహాలను ఖననం చేస్తున్నారు.ఆదివారం నాటికి తుర్కియేలోని మరాష్ ప్రాంతంలో దాదాపు 5 వేల మృతదేహాలను ఒకే ప్రాంతంలో సమాధి చేశారు. శవాలను మోసుకొచ్చే వాహనాల శబ్దం వినిపిస్తూనే ఉందని స్థానిక యంత్రాంగం వెల్లడించింది. తమ వారిని ఖననం చేసేందుకు వచ్చినవారి రోదనలు ఆ ప్రాంతంలో మిన్నంటాయి. శ్మశాన వాటిక కోసం ..మిగతా 2లో

## ఏజీ సర్టిఫికెట్ ఇవ్వడం లేదు

రాష్ట్రాలకు జీఎస్టీ పరిహారంలో జాప్యానికి కారణమదే

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** జీఎస్టీ పరిహా రం చెల్లింపుల్లో కేంద్రం జాప్యం చేస్తోందం టూ పలు రాష్ట్రాలు విమర్శిస్తున్న వేళ కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సమాధానం ఇచ్చారు. ఇదే అంశంపై లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు సోమవారం ఆమె సమాధానమిచ్చారు. ఆయా రాష్ట్రాలు ఏజీ (అకౌంటెంట్ జనరల్) సర్టిఫికేట్‌ను సమర్పించకపోవడం వల్లే జీఎస్టీ పరిహారం చెల్లింపు ఆలస్యమవుతోందని వెల్లడించారు. 2017- 18 నుంచి కేరళ ప్రభుత్వం ..మిగతా 2లో

## ఏపీ విధానాలు, లక్ష్యాలు.. మావి ఒక్కటే!

- ఆస్ట్రేలియా చట్ట సభ్యుల ప్రశంసలు



**అమరావతి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్):** ఆస్ట్రేలియాకు చెందిన ఎంపీల వాణిజ్య ప్రతినిధుల బృందం ఒకటి.. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసింది. సోమవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యా లయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా.. ఏపీలో వాణిజ్యంపై ఆసక్తికనబరుస్తూ.. ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలపై ప్ర శంసలు గుప్పించింది ఆ బృందం.విక్టోరియా స్టే ట్ చెందిన లేబర్ పార్టీ ఎంపీలు ..మిగతా 2లో

## మీ అప్యాయత, సహకారం మరువలేం

- రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారు
- గవర్నర్ హరిచందన్‌తో సీఎం జగన్ దంపతుల భేటీ



**అమరావతి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్):** గవర్న ర్‌తో ముఖ్య మం త్రి జగన్మోహన్ రె డ్డి భేటీ అయ్యారు. సీఎం జగన్ మో హన్ రెడ్డి తన సతీ మణి శ్రీమతి భారతితో కలిసి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్, ఆయ న సతీమణి సుప్రవ హరిచం దన్‌ను రాజ్ భవన్‌లో మర్యాద పూర్వకంగా సందర్శించారు.ఛత్తీస్‌గఢ్ గవర్న ర్‌గా నియ మితులైన హరిచందన్‌కు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యక్తిగతంగా శుభా కాంక్షలు తెలిపారు. క్లిష్ట కోవిడ్-19 మహమ్మారి పరిస్థితిలో గవర్నర్ హరి చందన్ దయతో, ప్రజలకు మరియు రాష్ట్ర పరిపాలనకు ..మిగతా 2లో

## మార్చి 31 నాటికి 100కు పైగా సబ్‌స్టేషన్లు

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**అమరావతి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్):** వేసవి దృష్ట్యా రాష్ట్రంలో విద్యుత్ కొరతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంపై దృష్టిపెట్టామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ ఏడాది లక్షకు పైగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామన్న మంత్రి.. మార్చిలోగా పెండింగ్ కనెక్షన్లు కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు విద్యుత్ సరఫరా, పంపిణీ అంశాలపై సచివాలయంలో జెన్కో, ట్రాన్స్‌కో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం సమీక్ష వివరాలను పెద్దిరెడ్డి ..మిగతా 2లో

## కేంద్ర ఉన్నత విద్యాసంస్థల్లో 14,600 అధ్యాపక పోస్టులు ఖాళీ

లోక్‌సభలో వెల్లడించిన కేంద్రం




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** కేంద్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో నడుస్తోన్న ఉన్నత విద్యా సంస్థల్లో భారీగా అధ్యాపక పోస్టుల ఖాళీలు ఉన్నాయి. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో వెల్లడించింది. మొత్తంగా 14, 606 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నట్టు ప్రకటించింది. లోక్‌సభలో ఓ ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుభాష్ సర్కార్ లిఖితపూర్వక సమాధానంలో ఈ వివరాలను పేర్కొన్నారు. ఈ మేరకు అన్ని విద్యా సంస్థల్లో ఖాళీలను ..మిగతా 2లో

## రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి పరుగులు

- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు
- సీఎం జగన్ నిర్ణయాన్ని ఎందుకు స్వాగతించకూడదు?
- మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ



**అమరావతి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్):** సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లలా ప్రభుత్వం పరిపాలన చేస్తోందని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని కొనియాడారు. సీఎం నేతృత్వంలో పారిశ్రామికాభివృద్ధి పరుగులు తీస్తోందని.. దేశంలో అధిక పెట్టుబడులను సాధించిన రాష్ట్రంగా ఏపీ నిలిచిందన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని మంత్రి తెలిపారు. పరిపాలన సంస్కరణలో ..మిగతా 2లో

మౌనంగా ఉండే నాయకుడు కోటలో ఉన్నా..

# పేటలో ఉన్నా ఒకటే

- గంజాయికి ఏపీ కేరాఫ్ అడ్రస్‌గా మారింది
- జనసేన అధినేత పవన్ కల్యాణ్



**అమరావతి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్):** తాడేపల్లిలో అంధ యువతి హత్య పూర్తిగా శాంతిభద్రతల వైఫల్యమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆడబిడ్డలకు అసలు రక్షణ ఉందా? సీఎం నివాసం దగ్గరలోనే ఘాతుకాలు జరిగినా మౌనమేనా? అని ప్రశ్నించారు. తాడేపల్లి అసాంఘిక శక్తులకు, గంజాయికి అడ్డాగా మారిందన్నారు. తాడేపల్లిలోనే గతంలో జరిగిన రేప్ కేసులో ఒక నిందితుడిని ఇప్పటికీ పట్టుకోలేకపోయారని విమర్శించారు. ''తన నివాసం పరిసరాల పరిస్థితులనే సీఎం సమీక్షించుకోలేకపోతే ఎలా? తల్లి పెంపకంలోనే లోపం ఉందని చెప్పే మంత్రులు ఉన్న ప్రభుత్వమిది.. దొంగతనానికి వచ్చి రేప్ చేశారని చెప్పే మంత్రులున్న ప్రభుత్వమిది.. అఘాయిత్యాలు జరుగుతుంటే మహిళా కమిషన్ ఏం చేస్తోంది? గంజాయికి ..మిగతా 2లో

## జనసేనతో కలిసే వెళ్తాం

బీజేపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థిగా పీవీఎన్ మాధవ్

బీజేపీ నేత సునీల్ థియోధర్




**అమరావతి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్):** ఏపీలో జనసేనతో కలిసి నడుస్తామన్నారు బీజేపీ నేత సునీల్ థియోధర్. వైసీపీ ఎంపీలు ఢిల్లీలో మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఏపీలో అభివృద్ధికి కేంద్రం సహకరించడం లేదని అబద్ధాలు చెబుతున్నారు.నరేంద్ర మోడీ, బీజేపీ నెంబర్-1. ఏపీలో ..మిగతా 2లో

## గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్‌కు విస్తృత ఏర్పాట్లు

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి



**అమరావతి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్):** మార్చి 3, 4 తేదీల్లో విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్ (ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు)కు విస్తృతమైన ఏర్పాట్లు చేయడం జరుగుతోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి పేర్కొ న్నారు. సోమవారం అమరావతి రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు సీఎస్ సమావేశ మంది రంలో గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సుకు సంబంధించిన 3వ వర్కింగ్ కమిటీ సమావేశం సీఎస్ అధ్య క్షతన జరిగింది. ఈ సమావేశంలో రానున్న గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన ..మిగతా 2లో

విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు

# వంగవీటి రంగా పేరు పెట్టాలి

- కృష్ణా, మచిలీపట్నం జిల్లాల్లో ఒక దానికి కూడా
- రాజ్యసభలో ఎంపీ జీవీఎల్ డిమాండ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు రాజ్యసభలో వంగవీటి మోహన రంగా గురించి ప్రస్తావించారు. రాజ్యసభ జీరో అవర్‌లో మాట్లాడిన ఆయన.. వంగవీటి మోహనరంగా గురించి తెలియని తెలుగువారు ఉండరన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాలు ఆయన్ను ఆరాధ్య దైవంగా కొలుస్తారన్నారు. అత్యంత పెద్ద సామాజికవర్గమైన కాపులకు చెందిన రంగా.. కేవలం ఒక్కసారి మాత్రమే ఎమ్మెల్యేగా పని చేసినప్పటికీ, గొప్ప ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. అలాంటి రంగాను కొందరు ..మిగతా 2లో

## పెరిగిన ఇండియా జీడీపీ తలసరి

రాజ్యసభలో ఎంపీ విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

2



**మంచిమాట**

ఒకసారి దురాశ చేతులు చాచడం మొదలు పెడితే.. అది మనిషి ఊహకందనంత దూరానికి వెళ్తుంది.

**శుభోదయం**

# బెంబేలెత్తిస్తున్న నిత్యావసరాల ధరలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: దేశంలో నిత్యవసరాల ధరల మంట మండుతోంది. పెట్రోల్, డీజిల్‌తో పోటీగా కూరగాయలు, వంటనూనెల ధరలు రోజు రోజుకీ పెరిగిపోతూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ఈ ధరా భారం నిరుపేదలనే కాకుండా మధ్యతరగతి, ఆపై వర్గాల వారినీ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. దీని ప్రభావం కారణంగా ఆహార ద్రవ్యోల్బణం దూసుకెళ్తుంది. డిసెంబర్ నెలలో ఆహార ద్రవ్యోల్బణం 4.19 శాతం ఉండగా..జనవరిలో 5.94 శాతానికి చేరింది. ప్రైస్ ఇండెక్స్ బాక్స్ ప్రకారం..రిటైల్ ద్రవ్యోల్బణంలో ఆహార ధరల ద్రవ్యోల్బణం వాటా దాదాపు 40 శాతంగా ఉంది.ఆర్బీఐ తొలిసారి మూడు నెలల కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సీపీఐ) ద్రవ్యోల్బణం 6 శాతంగా అంచనా వేసింది. కానీ అంచనాలు తలకిందుల య్యాయి. ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోతున్నట్లు తెలుస్తోంది. గత ఏడాది అక్టోబర్ నెలలో ద్రవ్యోల్బణం 6.77 శాతంగా ఉంది. దేశంలో ఆహార ధరలు విపరీతంగా పెరగడం వల్లే రీటైల్ ద్రవ్యోల్బణం పెరిగింది. ఇక తృణధాన్యాల ధరలు ఏడాది ప్రాతిపదికన 16.12 శాతం పెరగగా, గుడ్లు 8.78 శాతం, పాలు 8.79 శాతం పెరిగాయి. కూరగాయల ధరలు 11.7 శాతం పడిపోయాయి.ద్రవ్యోల్బణం అంటే.. వస్తువుల సాధారణ ధరలు ఒక పీరియడ్ ఆఫ్ టైమ్‌లో క్రమంగా పెరిగే స్థాయినే ద్రవ్యోల్బణం అంటారు. మూడు నెలలు లేదా ఆరు నెలలు లేదా ఏడాది ఇలా ఒక పర్టిక్యులర్ కాలాన్ని లెక్కలోకి తీసుకొని ఈ ద్రవ్యోల్బణాన్ని కొలుస్తారు.

# అదానీ వ్యవహారంపై కమిటీ ఏర్పాటుకు కేంద్రం ఓకే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: అదానీ గ్రూప్ వ్యవహారం వెలుగుచూసిన వేళ సుప్రీంకోర్టు సూచన మేరకు సెబీ యంత్రాంగాన్ని పటిష్ఠ పరిచేందుకు కేంద్రం ముందుకొచ్చింది. ఇందుకోసం కమిటీ ఏర్పాటు చేసేందుకు అంగీకరించింది. స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ యంత్రాంగాన్ని పటిష్ఠ పరిచేందుకు ఇటీవల సుప్రీం చేసిన సూచనకు మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని సర్వోన్నత న్యాయస్థానానికి తెలియజేసింది. అదానీ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్‌తో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ప్రభుత్వం, సెబీ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విచారణకు హాజరయ్యారు. కమిటీకి సంబంధించి పేర్లను త్వరలోనే అందజేస్తామని, విస్తృత ప్రయోజనాలరీత్యా సీల్డ్ కవర్‌లో ఆ పేర్లను అందించనున్నట్లు ధర్మాసనానికి తెలియజేశారు.

కమిటీ ఏర్పాటు విషయంలో ఏదైనా అనుకోని సందేశం బయటకు వెళితే నిధుల ప్రవాహంపై ప్రభావం పడే అవకాశం ఉందని చెప్పారు. హిండెన్బర్గ్ నివేదిక అనంతరం తలెత్తిన పరిస్థితులపై సెబీ సహా ఇతర అత్యున్నత సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయని తెలిపారు. హిండెన్ బర్గ్ నివేదిక తర్వాత అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువ భారీగా పతనం కావడంపై దాఖలైన రెండు వేర్వేరు పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ఇటీవల విచారణ చేపట్టింది. స్టాక్మార్కెట్లో రూ.లక్షల కోట్లు ఆవిరి కావడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. భారత మదుపర్ల సొమ్మును రక్షించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ఇందుకు పటిష్ఠమైన యంత్రాంగం రూపొందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. దీనిపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి పర్యవేక్షణలో నిపుణుల కమిటీని వేయాలని సూచించింది. భవిష్యత్లో ఇలాంటివి జరగకుండా ఉండాలంటే ఏం చేయాలి? విధి విధానాలు ఎలా ఉండాలన్న అంశంపై కేంద్రం, సెబీలు తమ వైఖరిని తదుపరి విచారణలో తెలిపేలా చూడాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ధర్మాసనం ఆదేశిస్తూ విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో కమిటీ ఏర్పాటు విషయంలో కేంద్రం తన వైఖరిని సుప్రీంకోర్టుకు తెలియజేసింది.

# ఎన్నో అవకాశాలకు రన్‌వే

(మొదటిపేజీ తరువాయి)

అవకాశాలకు రన్వేగా నిలుస్తుందన్నారు. ''నవ భారత సామర్థ్యాలను చాటిచెప్పేందుకు బెంగళూరు గగనతలం వేదికైంది. ఏరో ఇండియా మన బలాన్ని, సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోంది. ఇది కేవలం ప్రదర్శన మాత్రమే కాదు.. మన ఆత్మవిశ్వాసానికి ప్రతీక. ఈ రోజు దాదాపు 100 దేశాలు మన ప్రదర్శనలో పాల్గొంటున్నాయంటే.. భారత్‌పై ఈ ప్రపంచం ఎంత విశ్వాసంగా ఉందో స్పష్టమవుతోంది. ఇప్పుడు విదేశీ రక్షణ రంగ ఉత్పత్తులకు మన దేశం కేవలం మార్కెట్ మాత్రమే కాదు.. ఎన్నో దేశాలకు బలమైన రక్షణ భాగస్వామిగా మారింది. ప్రపంచంలోనే అతిపెద్ద రక్షణ రంగ ఎగుమతిదారుగా ఎదిగే దిశగా భారత్ ముందడుగు వేస్తోంది'' అని మోదీ వెల్లడించారు. 'ద రన్ వే టు ఏ బిలియన్ ఆపర్చునిటీస్' పేరిట నిర్వహిస్తున్న ఈ ప్రదర్శన నేటి నుంచి ఐదు రోజుల పాటు జరగనుంది. ఈ ఏడాది రికార్డు స్థాయిలో 98 దేశాలు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి. 809 రక్షణ, వైమానిక రంగ ప్రదర్శనకారులు తమ విన్యాసాలను ప్రదర్శించనున్నారు. భారతీయ, విదేశీ రక్షణ రంగ సంస్థలు ఈ ప్రదర్శనలో.. భారీ ప్రదర్శనకారుల విభాగంలో తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. వీటిల్లో ఎయిర్బస్, బోయింగ్, లాక్హీడ్ మార్టిన్, ఇజ్రాయెల్ ఏరోస్పేస్, బ్రహ్మోస్ ఏరోస్పేస్, ఆర్మీ ఏవియేషన్, హెచ్సీ రోబోటిక్స్, సాబ్, సఫ్రాన్, రోల్స్ రాయిస్, ఎల్‌అండ్టీ, భారత్ ఫోర్జ్ లిమిటెడ్, హెచ్‌ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, బీఈఎంఎల్ వంటి సంస్థలున్నాయి. ఈ ఎయిర్షోలో భాగంగా భారత్, విదేశీ రక్షణ కంపెనీల మధ్య రూ.75వేల కోట్ల విలువైన 251 ఒప్పందాలు జరగనున్నట్లు కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్ వెల్లడించారు.

**వాయుసేనాధిపతి 'గురుకుల్' ప్రదర్శన**

ఈ ఎయిర్ షోలో భాగంగా భారత వైమానిక దళ అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌధరీ పాల్గొన్నారు. స్వయంగా యుద్ధ విమానాన్ని నడిపి 'గురుకుల్' విన్యాసానికి నాయకత్వం వహించారు.

# ఏజీ సర్టిఫికెట్ ఇవ్వడం లేదు

(మొదటిపేజీ తరువాయి)

ఒక్కసారి కూడా అలాంటి సర్టిఫికేట్ ఏదీ సమర్పించలేదన్న నిర్మలమ్మ.. గతేడాది మే 31 నాటికి అన్ని రాష్ట్రాలకు రూ.86,912 కోట్లు మేర జీఎస్టీ పరిహారం విడుదల చేసినట్టు తెలిపారు. జీఎస్టీ పరిహారాన్ని ఎవరికి విడుదల చేయాలనేది చట్ట ప్రకారం జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయిస్తుంది తప్ప కేంద్ర ప్రభుత్వం కాదన్నారు. రాష్ట్రాలు, కేంద్రం మధ్య ఈ చెల్లింపుల ప్రక్రియకు ఏజీ ధ్రువీకరణ పత్రం తప్పనిసరని.. ఇది అంగీకరించిన ప్రక్రియేనన్నారు. ఒకవేళ ఏజీ సర్టిఫికెట్‌ను పొందడంలో ఏదైనా ఆలస్యం జరిగితే.. అది ఏజీ, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశమని.. వారే సరిచేసుకోవాలన్నారు. వారి మధ్య ఏవైనా ఇబ్బందులు ఉంటే సర్టిఫికెట్ కేంద్రానికి చేరడంలో ఆలస్యం జరుగుతుండం వల్లే జీఎస్టీ పరిహారం బకాయి పడుతోందని తెలిపారు. కేరళ రాష్ట్రాన్ని ప్రస్తావిస్తూ.. జీఎస్టీ పరిహారం బకాయిల కోసం 2017-18 నుంచి 2020-21వరకు ఒక్కసారి కూడా ఆ రాష్ట్రం ఏజీ సర్టిఫికెట్ను పంపించలేదని తెలిపారు. అయినా.. కేంద్రం సకాలంలో బకాయిలు విడుదల చేయడంలేదని నిందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో ఒకసారి కూర్చొని ఏజీ సర్టిఫికేట్‌ను పంపించాలని కోరాలని ఈ అంశంపై అనుబంధ ప్రశ్న సంధించిన కేరళ ఎంపీ ఎన్కే ప్రేమ్చంద్రన్‌కు సూచించారు. సహేతుకమైన సమయంలో ఆ సర్టిఫికేట్లను స్వీకరించాక బకాయిలను క్లియర్ చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. తమిళనాడు ప్రభుత్వం 2017-18కి సంబంధించి ఏజీ సర్టిఫికెట్ ఇచ్చాక నిధులు విడుదల చేశామన్నారు. అదే రాష్ట్రం నుంచి 2020-21 గాను రూ.4,223 కోట్ల పరిహారానికి సంబంధించి ఏజీ సర్టిఫికెట్లు రాగా.. అక్కడ కొన్ని వివాదాలు ఉన్నప్పటికీ ప్రాసెస్ చేశామని.. బకాయిలను క్లియర్ చేస్తామని తెలిపారు.

# 'జగనన్నే మా భవిష్యత్తు'

(మొదటిపేజీ తరువాయి)

ఫిబ్రవరి 16 లోగా అక్కడక్కడా మిగిలిపోయిన నియామకాలను పూర్తిచేయాలి. పార్టీ కార్యక్రమాలు నిరంతరరాయంగా జరగాలంటే గృహసారథులనేవాళ్లు చాలా ముఖ్యమైనవాళ్లు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల మొదటి బ్యాచ్‌కు శిక్షణ కార్యక్రమాలు 387 మండలాల్లో ముగిశాయి. రెండో బ్యాచ్‌కు శిక్షణ కార్యక్రమాలు మిగిలిన మండలాల్లో నేటి(మంగళవారం) నుంచి ప్రారంభమై, ఫిబ్రవరి19 వరకూ నడుస్తాయి. మండలాల వారీగా జరిగే ఈ శిక్షణ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు పాల్గొనాలి. ఈ శిక్షణ కార్యక్రమాలు ముగిసిన తర్వాత క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలి.

**డోర్ టు డోర్ క్యాంపెయిన్**

సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల రూపేణా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సుమారు 5.65 లక్షల మందితో క్షేత్రస్థాయిలో పార్టీ సైన్యం ఉంది. వీరంతా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొంటారు. దాదాపు 1.65 కోట్ల గృహాలను సందర్శిస్తారు. మార్చి 18 నుంచి 26 వరకూ కూడా జగనన్నే మా భవిష్యత్తు క్యాంపెయిన్‌ను పార్టీకి చెందిన సచివా లయ కన్వీనర్లు, గృహసారథులు డోర్ టు డోర్ నిర్వహిస్తారు. గత ప్రభుత్వం కన్నా.. ఈ ప్రభుత్వం అందించిన మెరుగైన పాలన, అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తారు. గృహసారథులను కో-ఆర్డినేట్ చేసే బాధ్యతను సచివాలయ కన్వీనర్లకు అప్పగించాలన్నారు.

**వాళ్లను తిప్పికొడదాం**

''సుమారు 14 నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయి. టీడీపీకి బాకా ఊదుతున్న ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ-5 లాంటి వ్యక్తులతో మనం యుద్ధం చేస్తున్నాం. ఉన్నది లేనట్టుగా, లేనివి ఉన్నట్టుగా అవి చూపిస్తున్నాయి. ప్రజలకు నిరంతరం ఏదో ఒక భ్రమ కల్పించే పనులు చేస్తున్నాయి. వాటిని తిప్పికొడుతూ మనం ముందుకు సాగాలి. గ్రాడ్యుయేట్లు, టీచర్లకు సంబంధించిన ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల పరిశీలకులు వీరంతా కలిసికట్టుగా పనిచేయాలని'' సీఎం జగన్ సూచించారు.

**పుంజుకోవాల్సిందే..**

గడప గడపకూ మన ప్రభుత్వంపైన కూడా ముఖ్యమంత్రి సమీక్ష నిర్వ హించారు. ఇప్పటివరకూ దాదాపు 7,447 సచివాలయాల్లో గడపగడపకూ కార్యక్రమం నిర్వహణ జరిగింది. సగటున నెలలో సుమారు 6 సచివాలయాలను సందర్శించారు ఎమ్మెల్యేలు. అలాగే.. ప్రతి ఇంట్లో ఉన్నవారిని కూడా పలకరించి వారితో కొంత సమయం గడపాలని సీఎం జగన్.. ఎమ్మెల్యేలకు సూచించారు. గడప గడపకి మనప్రభుత్వ కార్యక్రమం నిర్వహణ అత్యంత కీలకమని మరోసారి స్పష్టంచేసిన సీఎం జగన్.. నిర్వహణలో వెనకబడ్డ ఎమ్మెల్యేలు పుంజుకోవాలని చెప్పారు. వచ్చే సమీక్ష సమావేశం నాటికి ఆ ఎమ్మెల్యేలు మెరుగుపడాలని తెలిపారు. మళ్ళీ ప్రతి ఎమ్మెల్యే గెలవాలి. నిరంతరం ప్రజల్లోనే ఉండాలని ఆయన ఎమ్మెల్యేలకు సూచించా.

# గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్‌కు విస్తృత ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాట్లపై ఆయన సంబంధిత శాఖల అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎస్ డా.జవహర్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 3, 4తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న ప్రపంచ పెట్టుబడిదా రుల సదస్సును విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పెద్దఎత్తున్న విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ సదస్సులో పాల్గొనే పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, వివిధ జాతీయ అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులు, ఇతర డెలిగేట్లు, తదితరులు అందరికీ ఆహ్వాన పత్రాలు అందించడంతో పాటు వారికి ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం తగిన రవాణా, వసతి వంటి అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను సీఎస్ ఆదేశించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈగ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సుల్లో వివిధ సెక్టార్లపై పెద్ద ఎత్తున చర్చ జరగనుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి చెప్పారు. ముఖ్యంగా ఏరో స్పేష్ అండ్ డిఫెన్సు, అగ్రి అండ్ ఫుడ్ ప్రాసెసింగ్, ఏరోనాటికల్ అండ్ ఎలక్ట్రానిక్ వాహనాలు, హెల్త్ కేర్ అండ్ మెడికల్ ఇక్విప్మెంట్, ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, పెట్రో అండ్ పెట్రోకెమికల్స్, రెన్యువల్ ఎనర్జీ, ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్, టెక్స్‌టైల్స్ అండ్ అపారెల్స్, టూరిజం, స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎడ్యుకేషన్, ఎలక్ట్రానిక్స్, స్టార్టప్స్ అండ్ ఇన్నోవేషన్, ఐటి అండ్ జిసిసి వంటి రంగాలపై పెద్దఎత్తున చర్చ జరగనుందని సీఎస్ పేర్కొన్నారు. ప్రతి రంగంలోను చర్చకు సంబంధించి ఇతర ప్రతినిధుల తోపాటు ఇద్దరు అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొనే చూడాలని చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్‌కు సంబంధించి ఈనెల 14వ తేదీన బెంగుళూర్ లోను, 17న చెన్నైలోను, 20న ముంబై లోను, 24న హైదరాబాదులోను డొమెస్టిక్ రోడ్డు షోలు నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి తెలిపారు. ఈ సదస్సుకు వచ్చే ఆహ్వానితులందరికీ త్వరితగతిన ఆహ్వాన పత్రికలు అందించే ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు సదస్సులో పాల్గొన్న ఆహ్వానితులకు జ్ఞాపికలు అందించేందుకు వీలుగా జ్ఞాపికల ఎంపికను కూడా త్వరగా పూర్తి చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. ఇంకా ఈసమావేశంలో గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు విజయవంతానికి సంబంధించి పలు అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి అధికారులతో సమీంచారు. ఈసమావేశంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికల వలవన్, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరిష్ కుమార్ గుప్త, చేనేత జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత, ఐటిశాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్, పరిశ్రమలు శాఖ అధికారులు, సిఐఐ ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే వీడియో లింక్ ద్వారా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రజత్ భార్గవ, వై.శ్రీలక్ష్మి, కె.విజయానంద్, ముఖ్య కార్యదర్శి కృష్ణ బాబు, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున, విశాఖపట్నం పోలీస్ కమీషనర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు వంగవీటి రంగా పేరు పెట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

ద్రోహుడు 1986 డిసెంబర్ నెలలో హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వంగవీటి రాజకీయ శక్తిగా ఎదుగుతున్న తరుణంలో.. 'కాపునాడు' సభలను నిర్వహిస్తున్న టైంలో ఈ హత్య జరిగిందని గుర్తు చేశారు. లక్షల మంది ప్రజలు, కాపు వర్గం నేతలు వంగవీటిని సమర్థించిన సమయంలో.. ఆయన్ను హతమార్చడం దిగ్భ్రాంతి కలిగించిందని జీవీఎల్ పేర్కొన్నారు. రంగా చనిపోయి 36 సంవత్సరాలు అవుతున్నా.. ఇప్పటికీ ఆయనను ప్రజలు స్మరించుకుం టారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక జిల్లాకు వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలన్న ప్రతిపాదన వచ్చిందని తెలియజేశారు. ఇతర నాయకుల పేర్లను జిల్లాలకు పెట్టారు కానీ, కానీ రంగా పేరును మాత్రం పెట్టలేదని తెలిపారు. కృష్ణా, మచిలీపట్నం జిల్లాల్లో ఒక జిల్లాకు రంగా పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే.. విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు రంగా పేరు పెట్టాలని తాను కేంద్రాన్ని కోరుతున్నానని జీవీఎల్ వెల్లడించారు.

కాగా.. గతేడాది వంగవీటి వర్ధంతి సందర్భంగా కృష్ణా జిల్లాకు ఆయన పేరు పెట్టాల్సిందిగా జీవీఎల్ డిమాండ్ చేశారు. కాపు సామాజిక వర్గానికి సంపూర్ణ రాజ్యాధికారం దక్కాల్సిన అవసరం ఉందని పేర్కొన్న ఆయన.. కృష్ణా జిల్లాకు వంగవీటి పేరు పెట్టడంతో పాటు విశాఖ బీచ్ రోడ్‌లో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కాపులను కేవలం ఓటుబ్యాంకుగా చూసే వైఎస్ఆర్సీపీ, టీడీపీలకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రభుత్వంలో కాపు సామాజిక వర్గ నాయకులకు అధికవాటాను కల్పించాలని కోరారు.

# ఏపీ విధానాలు, లక్ష్యాలు.. మావి ఒక్కటే!

(మొదటిపేజీ తరువాయి)

సీఎం జగన్ను కలిశారు. వీరిలో లేజిస్లేటివ్ కౌన్సిల్ ప్రభుత్వ విప్, లెజిస్టేటివ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కూడా ఉన్నారు. ఎనర్జీ, విద్య, నైపుణ్యాభివృద్ధి రంగాలపై సీఎం జగన్ సర్కార్ చూపిస్తున్న చొరవను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించింది ఆస్ట్రేలియా ఎంపీల బృందం. శక్తి, విద్య, నైపుణ్యాల అభివృద్ధి రంగాలకు సంబంధించి వరుస చర్చలు జరగ్గా.. సీఎం జగన్తో భేటీపై సదరు ఎంపీల ప్రతినిధి బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. పవన, సౌర శక్తి రంగాల కింద ప్రభుత్వం కార్యక్రమాలు ఆసక్తికరంగా ఉన్నాయని అక్కడి ప్రభుత్వ విప్, ఎంపీ అయిన లీ టర్మలీస్ పేర్కొన్నారు.ఇక్కడ ఏపీలో పవన, సౌరశక్తి పరంగా ప్రభుత్వం చేపట్టిన ఆసక్తికరమైన కార్యక్రమాలు, అభివృద్ధి గురించి నేను వింటున్నాను. ఎనర్జీ, పునరుత్పాదకతపై చర్చించాం. విద్య విధానాల పరంగా.. నైపుణ్యాభివృద్ధి పరంగా మాకు, ఇక్కడి ప్రాంతానికి చాలా సారూప్యతలు ఉన్నాయి. ఒకే దృష్టి ఉంది కాబట్టి.. పరస్పర సహాయం అందించుకుంటాం అని ఎంపీ లీ టర్మలీస్ తెలిపారు. ఇరు రాష్ట్రాల మధ్య సమన్వయం స్పష్టంగా కనిపించింది. ముఖ్యమంత్రి తన సమయంతో చాలా ఉదారంగా ఉన్నారు. అందువల్లే మా సంభాషణ ఉదారంగా సాగింది. పాఠశాల కార్యక్రమాల కింద ప్రాథమిక మార్పులకు సంబంధించి మేము తీసుకువస్తున్న విధానాలు, మా లక్ష్యాలు ఒకే విధంగా ఉన్నాయి అని డిప్యూటీ స్పీకర్, ఎంపీ మాథ్యూ ఫ్రెగోన్ తెలిపారు.

# పెరిగిన ఇండియా జీడీపీ తలసరి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13, మనం బ్యూరో: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నివేదిక ప్రకారం 2013-14లో 89,796 రూపాయలుగా ఉన్న భారతదేశ జీడీపీ తలసరి 2021-22 నాటికి 1,72,913 రూపాయలకు పెరిగిందని ప్రణాళిక శాఖ సహాయ మంత్రి రావ్ ఇంద్రజిత్ సింగ్ వెల్లడించారు. దేశ జాతీయ ఆదాయంలో టాప్ 1 శాతం కలిగిన ధనికులు 40 శాతం, టాప్ 10 శాతం కలిగిన ధనికులు 57 శాతం ఉంటే, దిగువనున్న 57 శాతం మంది ప్రజలు జాతీయ ఆదాయంలో కేవలం 13 శాతం మాత్రమే కలిగి ఉన్నారన్న వరల్ ఇనీక్వాలిటీ రిపోర్ట్-2022 గణాంకాలు వాస్తవమేనా అంటూ సోమవారం రాజ్యసభలో వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ వరల్ ఇనీక్వాలిటీ రిపోర్టు -2022 నివేదిక సందేహాస్పదంగా ఉండడంతో దానిని పరిగణలోకి తీసుకోలేమని, ఆ నివేదిక ఆధారంగా కోరిన వివరాలపై వ్యాఖ్యానిం చలేమని మంత్రి తెలిపారు. దేశంలో పేదరికం, ఆర్థిక అసమానతలు తొలగించేందుకు, వీక్షిత్ భారత్ ఉద్దేశాన్ని సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**ఏపీలో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ప్రతిపాదన లేదు**

ఆంధ్రప్రదేశ్ లో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదీ తమ వద్ద లేదని కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్లో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందా? డిఫెన్స్ కారిడార్లకు సేవలందించే విధంగా ఎన్సీసీ కేడెట్లకు సాంకేతిక శిక్షణ అందించ నున్నారా? డిఫెన్స్ కారిడార్లలో ఉద్యోగ నైపుణ్యాలు పెంపొందిం చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఏవైనా చేపట్టనున్నారా? ఉంటే వాటికి సంబంధించిన వివరాలు తెలపాలంటూ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ ఎన్సీసీ కేడెట్లకు సాంకేతిక శిక్షణ ఇచ్చే ఆలోచన లేదని చెప్పారు. యువతలో సత్ప్రవర్తన, క్రమశిక్షణ, వివేకం, జ్ఞానం, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం పెంపొందించి తద్వారా వారు సమాజానికి నిస్వార్థమైన సేవలు అందించడంతో పాటు, రక్షణ దళాల వైపు మొగ్గ చూపే లక్ష్యంతోనే ఎన్సీసీ కేడెట్లకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

# మౌనంగా ఉండే నాయకుడు కోటలో ఉన్నా.. పేటలో ఉన్నా ఒకటే

(మొదటిపేజీ తరువాయి)

కేరాఫ్ అడ్రస్‌గా ఆంధ్రప్రదేశ్ని మార్చారు. మౌనంగా ఉండే నాయకుడు కోటలో ఉన్నా.. పేటలో ఉన్నా ఒకటే. యువతిని కిరాతకంగా చంపిన మృగాడిని కఠినంగా శిక్షించాలి. ఇలాంటి దారుణ ఘటనలపై అన్ని వర్గాలు స్పందించాల్సిన అవసరం ఉంది'' అని పవన్ పేర్కొన్నారు.

**అసలేం జరిగింది...**

గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఎన్టీఆర్ కట్ట ప్రాంతంలో ఓ యువతి దారుణ హత్యకు గురైంది. ఇంట్లో ఒంటరిగా ఉన్న అంధురాలైన యువతిపై అదే ప్రాంతంలో ఉంటున్న దుండగుడు కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడ్డ ఆమెను విజయవాడలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించేలోగా ప్రాణాలు కోల్పోయింది. దాడి చేసిన వ్యక్తిని స్థానికుడు రాజుగా పోలీసులు గుర్తించారు. గంజాయి మత్తులో అతడు ఈ దాడి చేసినట్లు సమాచారం. నిన్న రాజు యువతితో అసభ్యంగా ప్రవర్తించడంతో.. ఆమె ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో తల్లిదండ్రులు, స్థానికులు అతడిని మందలించారు. ఈ నేపథ్యంలో కక్ష పెంచుకున్న అతడు.. ఇవాళ ఇంట్లో ఎవరూ లేని సమయంలో యువతిపై కత్తితో దాడికి పాల్పడ్డాడు.

# మీ అప్యాయత, సహకారం మరువలేం

(మొదటిపేజీ తరువాయి)

ఆయన అందించిన సలహాలు మరియు మార్గద ర్శకాలను ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వం సజావుగా సాగేందుకు, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేందుకు గవర్నర్ నుంచి తనకు ఎంతో ఆప్యాయత, సహకారం, మార్గదర్శకత్వం లభించిందని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ముందుగా రాజ్‌భవన్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు గవర్నర్ జాయింట్ సెక్రటరీ సూర్యప్రకాష్, డిప్యూటీ సెక్రటరీ నారాయణస్వామి. ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ముఖ్యమంత్రి కార్యదర్శి ముత్యాల రాజు, జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, డిప్యూటీ పోలీస్ కమిషనర్ విశాల్ గున్ని, ప్రోటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏపీ గవర్నర్‌గా సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి అబ్దుల్ నజీర్ నియమితులయిన సంగతి తెలిసిందే.

# కేంద్ర ఉన్నత విద్యాసంస్థల్లో 14,600 అధ్యాపక పోస్టులు ఖాళీ

(మొదటిపేజీ తరువాయి)

త్వరితగతిన భర్తీ చేయాలని ఆదేశించినట్టు వెల్లడించారు. విద్యాశాఖ పరిధిలోని ఉన్నత విద్యా సంస్థల్లో 14,606 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. ఇప్పటివరకు 6వేల అధ్యాపక, అధ్యాపకేతర పోస్టుల్ని భర్తీ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లోనే కొందరు పదవీ విరమణ చేయడం, మరికొందరు రాజీనామాలు చేయడానికి తోడు విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటంతో అదనపు అవసరాల రీత్యా ఈ పోస్టుల్లో భారీగా ఖాళీలు ఏర్పడ్డాయని వివరించారు. విద్యార్థుల చదువుకు ఇబ్బంది లేకుండా సిబ్బంది కొరతను అధిగమించేందుకు ఆయా విద్యా సంస్థలు తగిన చర్యలను తీసుకుంటున్నాయని తెలిపారు.

# దయనీయ దృశ్యాలు

(మొదటిపేజీ తరువాయి)

పైన్ అడవులను కొట్టివేశారు. ఇక సమాధులను తవ్వేందుకు బుల్డోజర్లు, పొక్లెయిన్లు నిరంతరం పనిచేస్తూనే ఉన్నాయి. చనిపోయిన వారిని సంప్రదా యబద్ధంగా పంపించాలని అయినవారు కోరుకుంటున్నారు. ఆ నిమిత్తం అధికారులు తాత్కాలిక టెంట్లు ఏర్పాటు చేశారు. అక్కడ మృతదేహాలకు అంతిమ సంస్కారాలు నిర్వహిస్తున్నారు.

**మరోసారి ప్రకంపనలు.. 35 వేలకు మృతులు**

ఈ రెండు దేశాల్లో సంభవించిన భూకంప ధాటికి ఇప్పటివరకూ 35 వేల మరణాలు సంభవించాయి. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇక తుర్కియేలోని మరాష్‌కు సమీపంలో ఆదివారం మరోసారి భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై 4.7గా నమోదైంది.రు.

# మార్చి 31 నాటికి 100కు పైగా సబ్‌స్టేషన్లు

(మొదటిపేజీ తరువాయి)

మీడియాకు వెల్లడించారు. మార్చి 31 నాటికి 100కు పైగా సబ్‌స్టేషన్లు ప్రారంభిస్తామని తెలిపారు. జగనన్న కాలనీల్లో విద్యుత్ కనెక్షన్లు, సరఫరా లైన్లు పూర్తి చేయడానికి సమీక్షలో నిర్ణయం తీసుకున్నామన్నారు. థర్మల్ పవర్ స్టేషన్లలో బొగ్గు కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. 2-3 నెలలకోసారి బొగ్గు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని పెద్దిరెడ్డి చెప్పారు.

# జనసేనతో కలిసే వెళ్తాం

(మొదటిపేజీ తరువాయి)

టీడీపీ, వైసీపీ విఫలం అయ్యాయి. రాష్ట్ర ప్రజల పరిస్థితి పెనం నుంచి పోయిలో పడ్డట్టుగా ఉందన్నారు సునీల్ ధియోధర్. ప్రాంతీయ, కుటుంబ పార్టీలతో నష్టం జరుగుతోంది. ఏపీకి న్యాయం చేయగలిగేది బీజేపీ ఒక్కటే అన్నారు. ప్రజల తరపున రోడ్డెక్కి పోరాడతాం అన్నారు. ఏపీలో జనసేన, బీజేపీ పొత్తు కొనసాగుతుంది. రెండుపార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల తరపున పీవీఎన్ మాధవ్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

జనసేనతో కలిసి 2024 ఎన్నికలకు వెళ్తున్నాం అని ప్రకటించారు సునీల్ ధియోధర్. ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మించడం ఒక్క బీజేపీ - జనసేనకే సాధ్యం. మాధవ్‌ను మళ్లీ పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించాలని సునీల్ ధియోధర్ విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన - బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నట్టు ప్రకటించారు మాధవ్.

# రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి పరుగులు

(మొదటిపేజీ తరువాయి)

దేశానికే ఏపీ ఆదర్శంగా నిలిచిందన్నారు. పేదరికాన్ని రూపుమాపడమే సీఎం జగన్ లక్ష్యమని పేర్కొన్నారు. డీబీటీ ద్వారా రూ.1.98 లక్షల కోట్లు అందించామన్నారు. ప్రభుత్వంపై టీడీపీ అవాస్తవాలను ప్రచారం చేస్తోందని విమర్శించారు. చంద్రబాబు మోసాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

'ఏపీ జీఎస్‌డీపీ 11.43 శాతంగా ఉంటే.. దేశ జీఎస్.డీపీ 8.7 % శాతం ఉంది. దేశ జీఎస్‌డీపీ కంటే ఏపీ జీఎస్.డీపీ 2.73% శాతం ఎక్కువ. కోవిడ్ సమయంలో దేశం వృద్ధి రేటు మైనస్ 6.60% ఉంది. మన రాష్ట్రం 0.08% శాతం వృద్ధిరేటు ఉంది. దేశంలోనే తలసరి ఆదాయంలో ఏపీ 6వ స్థానంలో ఉంది. చంద్రబాబు పాలనలో వృద్ధి రేటు 5.36 శాతమే. వైఎస్ జగన్ సీఎం సీఎం అయ్యాక వృద్ధి రేటు 11.43 శాతానికి చేరింది. వృద్ధి రేటు పెరిగితే అది అభివృద్ధి కాదా?

## పరిశ్రమల స్థాపనలో ఏపీ మూడో స్థానం

డీపీఐఐపీ నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా 2022 జూలై చివరి నాటికి లక్షా 71వేల 285 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. అందులో 40,361 కోట్ల పెట్టుబడులు ఏపీ సాధించింది. 2022 డిసెంబర్లో జగన్ పాలనలో 23,985 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐ.పీబీ ఆమోదం తెలిపింది. ఇతర రాష్ట్రాలతో పోల్చితే పెట్టుబడులు సాధించడంలో ఏపీది 5 వ స్థానం. పరిశ్రమల స్థాపనలో ఏపీది 3వ స్థానం. దక్షిణాదిరాష్ట్రాల్లో ఏపీ మొదటి స్థానంలో ఉంది. 40 ఏళ్ల అనుభవం ఉన్న చంద్రబాబు తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేయలేకపోయాడు.

**ఏపీ అగ్రస్థానం**

పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ స్థాయి సంస్థలు ముందుకొస్తున్నాయి. నాలుగేళ్ల నుంచి ఈజ్ ఆఫ్ డూయింగ్ లో ఏపీనే నెంబర్ 1. 2022 జూన్‌లో బీఆర్ఏపీ ఇచ్చిన రేటింగ్లో ఏపీ అగ్రస్థానంలో నిలిచింది. బల్క్ డ్రగ్ పార్క్ గ్రాంట్ కోసం దక్షిణాది రాష్ట్రాలన్నీ పోటీ పడితే వెయ్యికోట్ల గ్రాంట్ ఏపీకి దక్కింది. ఎంఎస్ఎంఈలకు మార్కెట్లో విస్తృత ప్రాధాన్యతను కల్పించాం. కోవిడ్ సమయంలో రీస్టార్ట్ ప్యాకేజీని పొడిగించాం

రైతులను ఆదుకోవడానికి ఆర్బీకేలను ఏర్పాటు చేశాం. రైతులు మోసపోకుండా చర్యలు తీసుకున్న ఏకైక రాష్ట్రం ఏపీ. అమూల్ సహకారంతో పాడి రైతులు నష్టపోకుండా చూశాం. తన పరిపాలన కాలంలో అవాస్తవాల తో చంద్రబాబు పబ్బం గడుపుకున్నాడు. రాష్ట్రం విడిపోతున్నప్పుడు ఏపీకి ఏం కావాలో చంద్రబాబు చెప్పాడా. కనీసం చర్చల్లో పాల్గొన్నాడా? అనువైన ప్రాంతాన్ని చంద్రబాబు రాజధానిగా ఎంపిక చేయలేదు.' అని మంత్రి విమర్శించారు.

## శ్రీ ముగిలేశ్వర స్వామి ఆలయంలో సర్వదోష నివారణ పూజలు

బంగారు పాళ్యం, ఫిబ్రవరి 13, మనం న్యూస్: బంగారుపాలెం మండలంలోని మొగిలి శ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం 730. గంటల నుండి 9 గంటల వరకు ఆలయంలో సర్వ దోష నివారణ పూజలను ఘనముగా ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ వంశపార ధర్మకర్త ఎంబి విజయకుమార్ నాయుడు గారు. కార్యనిర్వాహణాధికారి మునిరాజు. ఆధ్వర్యంలో సర్వ దోష నివారణ పూజలను ఘనముగా నిర్వహించారు. ఆలయానికి మండలంలోని మొగిలి. మొగిలి వారి పల్లి. టేకుమంద. బంగారుపాళ్యం. ఇందిరమ్మ కాలనీ. తగ్గువారిపల్లి. జయంతి. కేజీ సత్రం. గుండ్ల కట్ట మించి. పలమనేరు. వీకోట. బైరెడ్డిపల్లి. మదనపల్లి. జిల్లాలోని చిత్తూరు. జిల్లాగాని జిల్లా తమిళనాడు. కర్ణాటక రాష్ట్రం నుండి మహిళా భక్తులు మొగిలి ఆలయానికి సోమవారం కావడంతో సర్వ దోష నివారణ పూజలకు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు అభిషేకరించగలరు. అనంతరం ఆలయ సాంప్రదాయపత్రం దండుపాని గురుకుల. ఆరేశ్వర గురుకుల. సోమేశ్వర గురుకుల. పలువురు ఆలయ సిబ్బంది కుమారు. మధు. బాలాజీ. వారి ఆధ్వర్యంలో తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి మహిళా భక్తులకు పసుపు కుంకుమ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు

## శంకర్ నేత్ర ఉచిత కంటి వైద్య శిబిరం



బంగారుపాళ్యం, ఫిబ్రవరి 13, మనం న్యూస్. బంగారుపాలి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆవరణములో చెన్నై శంకర్ నేత్రాలయం వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ నేత్రాలయ డాక్టర్ మురళీకృష్ణ . వారిచే సోమవారం శంకర్ నేత్రాలయంఉచిత కంటి వైద్య శిబిరం ,90 రాగా ఇందులో 56 మందిని ఎంపిక చేసి కంటి వైద్య శిబిరానికి తరలించినట్లు తెలిపారు. అలాగే



ఈ శిబిరానికి ఎంపిక వారికి తోడుగా ఒక వ్యక్తి వారికి భోజనం బస్సు చార్జీ రాను పోను అన్ని వసూలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## దళితుల సమస్యలను పరిష్కరించండి..!

**- చింతమాకుల పుణ్యామూర్తి**



చంద్రగిరి, ఫిబ్రవరి 13, మనం న్యూస్ : దళితుల సమస్యలను పరిష్కరించండి...! అని చంద్రగిరి మండల కార్యాలయం ఎదుట సోమవారం దళితులు నిరసన వ్యక్తం చేశారు. అఖిలభారత అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతమాకుల పుణ్యమూర్తి ఆధ్వర్యంలో మామండూరు గ్రామంలో హరిజనవాడ స్మశానవాడిక దారి ఆక్రమించుకున్న దామోదర్ నాయుడు పై తహశీల్దార్ శిరీష కు వినత పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులపై దాడులు ఒక బౌండర్ లోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా దళితులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఎదురు పక్కదారి మళ్లించారని ఆవేదన వ్యక్తం చేశారు.మామండూరు గ్రామంలో దళితులకు జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి అధ్యక్షులు బాదురు ఎల్లయ్య, దళిత నాయకులు ఆ గ్రామస్తులు తహశీల్దార్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం నాగరాజ, మాజీ సర్పంచ్ కె కృష్ణయ్య, ఎ మార్కండేయులు, కె నవీన్, భార్గవ, విజయలక్ష్మి, వెంకటమ్మ, ధనమ్మ, పి చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఇద్దరు టీడీపీ నేతలు అనారోగ్యంతో మృతి..



రామకుప్పం, ఫిబ్రవరి 13, మనం న్యూస్ : రామకుప్పం మండల పరిధిలో సోమవారం ఇద్దరు టి. డి. పి నేతలు అనారోగ్యంతో మృతి చెందినట్లు ఆ పార్టీనేతలు తెలియజేశారు గోరివిమాకుల పల్లి గ్రామపంచాయితీ పెద్దబలదారుగ్రామానికి చెందినతెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వెంకటేష్ మరియు రాజుపేట గ్రామపంచాయితీ రాజుపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత నాగ భూషణం సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా మండల పార్టీ అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి ప్రధానకార్యదర్శ నరసింహులు కుప్పం మాజీ ఏ. ఎం. సి వైస్ ఛైర్మెన్ గంట్లగౌడు పత్రానా రాయణ మనోహర్ వెంకటస్వామీ తదితరులు మృతులకు పూలమాల వేసి నివాళర్పించి మృతులు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## నిరుపేద కుటుంబముకు ఆర్థిక సహాయం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు



కుప్పం, ఫిబ్రవరి 13, మనం న్యూస్ : కుప్పం మండలం సంబంధించిచెక్కునత్తం పంచాయతీ బాబునగర్ గ్రామానికి చెందిన అడవిచేను గ్రామంలో వుండు బేత్రాయన్ భార్య కన్నమ్మ (45) అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఈమె మృతికి తెలుగ ుదేశం పార్టీ నాయకులు నివాళ్లు అర్పించి చంద్రబాబు నాయుడుతరుపున ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్రశేఖర్ తెలుగు యువత మణి మాజీ ఎంపీటీసీ కృష్ణమూర్తి , మాజీ సర్పంచ్ దేవేంద్రన్, బూత్ ఇంఛార్జి కనకరాజు మరియు గణేష్, వెంకటేష్,విజయకుమార్, వినోద్ మరియు స్థానికులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించింది

**-రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షుడు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి**




మదనపల్లి, ఫిబ్రవరి 13, మనం న్యూస్: ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాల కోసం పంపించిన కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించి ఎస్సీలకు మొండి చేయి చూపడాన్ని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి తీవ్రంగా ఖండించారు.బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి ఆందోళనలో భాగంగా ఈరోజు ఎస్సీ ఎస్టీలకు అభివృద్ధి కోసం కేంద్రం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించడం తీవ్రమైన నేరంగా పరిగణిస్తూ రాజంపేట జిల్లా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మదనపల్లి ఆర్డీవో కార్యాలయం దగ్గర నిరసన తెలియజేస్తూ ఆర్డిఒకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ అసంబద్ధ విధానాల కారణంగా ఎస్సీ ఎస్టీ యువత నిరుద్యోగులుగా మారారు. విదేశాలలో చదువుతున్నటువంటి ఎస్సీ ఎస్టీ విద్యార్థులు రాష్ట్రం నిధులు విడుదల చేయకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఎస్సీ ఎస్టీలకు ఇచ్చేటటువంటి లోన్లు సక్రమంగా చెల్లించకపోవడం వల్ల ఎస్సీ ఎస్టీలు వలస కూలీలుగా ఇతర రాష్ట్రాలకు వెళ్ళి బతికే పరిస్థితి ఈరోజు ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పడింది అని డాక్టర్ అన్నారు. ప్రభుత్వం వెంటనే పక్కదారి పట్టించిన కేంద్ర నిధులను ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన ఖాతాలలో తిరిగి చెల్లించి కేంద్రం సహాయ సహకారాలతో అమలు కావలసిన ఎస్సీ ఎస్టీ సహాయక పథకాలను అమలు చేయకపోతే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధమవుతుందని ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మధ్య జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు గారు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్ర కుమార్ రెడ్డి గారు బిజెపి జిల్లా కార్యదర్శి నానబాల కుమార్ గారు సీనియర్ నాయకులు భగవాన్ గారు స్టేట్ కౌన్సిల్ నెంబర్ అంజనమ్మ గారు బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు మల్లికా రాణి గారు బిజెపి మండల అధ్యక్షులు వసంత కుమార్ గారు పుంగనూరు పట్టణ అధ్యక్షుడు బాబు గారు ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు గారు తదితరులు పాల్గొన్నారు.

## పోతక్క, పోలేరమ్మ ఆలయానికి గ్రానైట్ వితరణ మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్



మదనపల్లి, ఫిబ్రవరి 13, మనం న్యూస్ : పోతబోలు పంచాయతీలో 24 గ్రామాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ పోతక్క పోలేరమ్మ జాతర మార్చి నెల 14,15 తేదిలలో వైభవంగా నిర్వహించ డానికి గ్రామస్థులు అందరూ కలిసి నిర్ణయించి నట్లు మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్ తెలియజేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం పోతపోలు గ్రామపంచాయతీలో వెలసిన శ్రీ శ్రీ పోతక్క పోలేరమ్మ ఆలయ పునర్నిర్మాణానికి ముస్లిం మైనార్టీ నాయకుడు, పోతబోలు మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్ రూ.1.20లక్షలు విలువచేసే గ్రానైట్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయం వద్ద గ్రామస్తులతో కలిసి ఆలయ పునర్నిర్మాణ పన ులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోతబోలు చెరువు కట్టమీద వెలసిన దాదాపు 100 సంవత్సరాలు చరిత్ర గల అతి ప్రాచీన దేవాలయం పునర్మించుకో వాలనే ఉద్దేశంతో గ్రామంలో ఉన్న 24 పల్లెల్లో ఉన్న కుల మతాలకతీతంగా అందరూ ఏకమై ఈ దేవాలయాన్ని నూతనంగా పునర్ నిర్మించుకోవాలని నిర్మించుకుంటు న్నామని తెలిపారు . అందులో భాగంగా పోతక్క పోలేరమ్మ దేవాలయానికి సంబంధించి పూర్తిగా గ్రానైట్ పోతబోలు మాజీ సర్పంచ్ స్థానిక కస్పాకు చెందిన అమ్మవారి మీద ఉన్న భక్తిశ్రద్ధలతో ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలో సుఖ సంతోషాలతో మంచి పంటలతో., గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకుంటూ మరీ ముఖ్యంగా ఈ అమ్మవారు దేవాలయంలో ప్రతి ఐదు సంవత్సరాలలో ఒకసారి గంగజాతర మరీ ముఖ్యంగా ముస్లింలు అందరూ ముందరుండి జరిపిస్తారన్నారు. అదేవిధంగా దాదాపు రెండు రోజులు కొన్ని వేల మంది భక్తదులులు పాల్గొని ఎంతో భక్తిగా జాతరను జరిపిస్తారన్నారు. వచ్చేనెల మార్చి 14, 15 తేదీల్లో అత్యంత వైభవంగా అమ్మవారి గంగజాతరను నిర్వహించేందుకు గ్రామస్తులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే ఈ దేవాలయానికి దాదాపు రూ.30 లక్షలు పైగా గ్రామస్తులు అందరూ కలిసి ఆలయాన్ని పునర్నిర్మించుకున్నట్లు తెలిపారు

## జంతుబలి నిషేధ చట్టం కఠినంగా అమలు చేయాలి

**స్వామిదయానంద పిలుపు**




బళ్లారి, ఫిబ్రవరి 13, మనం ప్రతినిధి: దేశంలో జంతుబలి నిషేద చట్టాన్ని కఠినంగా అమలు పరచాలని, విశ్వ ప్రాణి కళ్యాణమండలి అధ్యక్షుడు, శ్రీ దయానంద స్వామి పిలుపుని చ్చారు. సోమానం పత్రికా భవనంలో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడా రు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, జంతు బలి నిషేధ చట్టాన్ని అమలుపరిచే 60 సంవత్సరాలు గడిచిన, ప్రభుత్వ ఆదేశాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని వాపోయారు. సమాజ ంలో జంతుబలి నిషేధంపై విద్యావంతులు అవగాహన కల్పించాలని, చట్టాన్ని అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని అప్పుడే దేశంలో సంపూర్ణంగా జంతుబలి నిషేధం జరుగుతుందన్నారు. తాము రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాలలో జాతరలు ఉత్సవాలు లాంటి పేర్లతో జంతుబలి జరగ కుండా శ్రమిస్తున్నట్టు వివరించారు. మాంసాహార విషయం వ్యక్తిగత అభిప్రాయమని, కానీ దేవుడి పేరుతో జంతుబలులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బళ్లారి జిల్లాలో సిరివార, గ్రామంలో, జాతర సందర్భంగా ఈనెల 14వ తేదీ మంగళవారం రాత్రి జంతువులలు జరిగే సమాచారం తనకు ముందుగా తెలిసిన అందువల్ల జిల్లా అధికారిని కలిసి వినతి పత్రం సమర్పించారు అన్నారు. జిల్లా అధికారి జిల్లా ఎస్పీ ఈ విషయంపై దృష్టి సారించి జంతుబలి జరగకుండా నిషేజానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మరో విషాదకర విషయం ఏమిటంటే మన దేశంలో, గోమాతగా పూజించే హిందువులు, జంతుబలులకు ముందు కావడం విచారకరం అన్నారు. మనదేశంలో నుండి విదేశాలకు మాంసం రవాణా అవుతున్నట్టు, ప్రభుత్వం మౌన పాత్ర పోషించడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు. తమ సంఘం నేతృత్వంలో జంతు బలి నిషేధంతోపాటు, పరిసరాల సంరక్షణ, సేంద్రియ వ్యవసాయం లాంటి అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. సందర్భంగా విలేకరుల సమావేశంలో సునంద దేవి, కార్యదర్శి భరత్ సేన, సంఘం ప్రముఖుడు శివశంకర్ పాటిల్, జీతాలతో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారి కార్యాలయానికి వెళ్లి జిల్లా అధికారి పవన్ కుమార్ మాలపాటిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.

## మృగాల దాడిలో 15 గొర్రెలు మృతి





రామసముద్రం, ఫిబ్రవరి 13, మనం న్యూస్: రామసముద్రం మండలంలోని కురిజల గ్రామానికి చెందిన మునెమ్మ కు సంబంధించిన గొర్రెల దొడ్డిలో ఆదివారం రాత్రి గుర్తతెలియని మృగం దాడి చేసిన ఘటన లో 15 గొర్రెలు మృతి చెందగా మరో ఐదు గొర్రెలు గాయపడ్డాయి. గొర్రెల దొడ్డిలో మొత్తం 35 గొర్రెలు ఉండేవి. బ్రతుకు తెరువు కోసం గొర్రెలు మేపుతు కాస్త మెతుకులు మింగుతున్న మునెమ్మకు గొర్రెల మృతితో ముద్ద ఎలా తినాలో మింగుడుపడడం లేదని బోరున విలపిస్తోంది.ఈమె ధీన గాథ చూసి గ్రామస్తులు సైతం శోకసంద్రంలో మునిగిపోయారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి న స్థానిక బీట్ ఆఫీసర్ శ్రీదేవి మృతి చెందిన గొర్రెలు శవ పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ దాడి చేసిన జంతువు ఆనవాళ్లు ఏవి సంఘటన స్థలంలో లేవని,గ్రామ సమీపంలో నే కర్ణాటక సరిహద్దు కలిగిన అటవీప్రాంతం ఉండడంతో గొర్రెలపై దాడికి హైనా కారణంగా భావిస్తున్నామని ఆమె అన్నారు. గొర్రెలు మృతిపై ప్రభుత్వానికి నివేదిక అందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం కోసం కృషి చేస్తామని ఆమె తెలిపారు.

## చెన్నేకొత్తపల్లి మండల వాల్మీకులు

**వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు స్థలం ఇవ్వాలని ఎం ఆర్ ఓ కు వినతి**

చెన్నేకొత్తపల్లి ఫిబ్రవరి 13 మనం న్యూస్: స్థానిక మండల కేంద్రము నందు వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటుకు స్థలము కేటాయించాలని రాజకీయ పార్టీలకు అతీతంగా సోమవారం తహసిల్దార్ సుబ్బలక్ష్మి కి ఎం .ఆర్. ఓ కార్యాలయానికి వాల్మీకులు (బోయలు) వెళ్లి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నేకొత్తపల్లి మండల వాల్మీకులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు లాక్కెళ్ళిన దుండగులు



నల్లచెరువు, పిబ్రవరి 13, మనం న్యూస్ : నల్లచెరువు మండలం కమ్మ వారి పల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు గోవిందమ్మ తెల్లవారుజామున రెండు గంటల సమయంలో తను బాత్రూం వెళ్తుండగా వెనుక వైపు నుంచి వచ్చి తన నోటిని గట్టిగా అదిమి తనను కొట్టి తన మెడలోని మంగళసూత్రాన్ని,బంగారు చైన్, లాక్కుని వెళ్లారని చెప్పింది. బంగారు చైను మూడు తులాలు ఉంటుంది అని దాని ఖరీదు 1.5 లక్షలు ఉంటుందని గోవిందమ్మా తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు నల్లచెరువు మండల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న ఎస్ఐ వరలక్ష్మి సంఘటన జరిగిన చోటును సందర్శించి కేసు నమోదు చేశారు.

## రైలు పట్టాలు దాటబోయి రైలు కిందపడ్డ చేనేత కార్మికుడు



ధర్మవరం. ఫిబ్రవరి 13, మనం న్యూస్: పట్టణ శివార్లలోని కేతిరెడ్డి కాలనీకి చెందిన చేనేత కార్మికుడు పామాల నారాయణ స్వామి(47) సోమవారం తెల్లవారుజామున కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం కాలనీ సమీపంలో రైలు పట్టాలు దాటుతున్న సమయంలో ఓ రైలు అతడిని ఢీకొంది. అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న జీఆర్పి హెడ్ కానిస్టేబుల్ ఎర్రి స్వామి, కానిస్టేబుల్ కృష్ణలు సంఘటనా స్థలానికి చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య లక్ష్మీదేవి, ఐదేళ్ల కుమారుడు వున్నారు.

## బెస్ట్ ఇన్నోవేషన్ అగ్రికల్చర్ యూనివర్సిటీపై చర్యలు తీసుకోండి..

**ఆర్.యు.ఎస్.ఎఫ్, ఎన్ ఎస్ ఎఫ్ నాయకుల డిమాండ్**



ధర్మవరం. ఫిబ్రవరి 13, మనం న్యూస్ : సత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని బెస్ట్ ఇన్నోవేషన్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ధర్మవరం ఆర్ యు ఎస్ ఎఫ్ నాయకులు పీక్కిలి మహేష్, ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు జగన్నాథరెడ్డి లు డిమాండ్ చేశారు.అగ్రికల్చర్ నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి మనోహర్ ఒకరోజు ఫీజు ఆలస్యంగా చెల్లించడంతో అతడిని పరీక్షలకు అనుమతించలేదన్నారు. దీంతో అతడు మన స్థాపానికి గురై ఆత్మహత్యకు యత్నించడం జరిగిందన్నారు. ఈ విషయంపై సోమవారం ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్ర రెడ్డికి, విజయవాడలో ఉన్న తమ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేసినట్లు నాయకులు తెలిపారు. విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతూ వేలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్న యూనివర్సిటీ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్ యు ఎస్ ఎఫ్ , ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు డిమాండ్ చేశార.

## మానెంపల్లి పంచాయతీ సర్పంచ్ నిర్మలమ్మ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



లేపాక్షి, ఫిబ్రవరి 13, మనం న్యూస్: మానెంపల్లి పంచాయితీ గౌరిగానిపల్లి గ్రామం నందు సర్పంచ్ నిర్మలమ్మ వారిభర్తవేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గౌరిగానిపల్లి గ్రామం లో క్రికెట్ టోర్నమెంట్నునిర్వహించడంజరిగింది ఈ టోర్నమెంట్ లో మానెంపల్లి చుట్టూ ప్రక్కల వున్న గ్రామాల్లోయువకులు టోర్నమెంట్లోపాల్గోనడంజరిగింది మూడురోజుల పాటు ఈ టోర్నమెంట్ జరగడం జరిగింది చివరికి ఫైనల్ కు గౌరిగానిపల్లి జట్టు ,జగరెడ్డి పల్లి జట్టు రావడం జరిగింది. ఈరోజు ఫైనల్ మ్యాచ్ లో గౌరిగానిపల్లి జట్టు విన్నర్ గా, జగరెడ్డిపల్లిజట్టు రన్నర్ నిలవడం జరిగింది. గెలుపు పోందిన జట్టులకు సర్పంచ్ నిర్మలమ్మ చేతులుమీద గా బహుమతులను మొదటి బహుమతిని గౌరిగానిపల్లి జట్టుకు 12,000/- రూ ,రెండవ బహుమతి జగరెడ్డిపల్లి జట్టు కు7,000/- రూ లను నగదును అందించడం జరిగింది . ఈకార్యక్ర మంలో సర్పంచ్ నిర్మలమ్మ, వేణుగోపాల్ రెడ్డి,శంకరప్ప , రఘునా థ్ రెడ్డి,వెంకటచలపతి(చలిస్వామి), ఆశ్వత్తప్ప,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు: ఎంపీపీ కృష్ణారెడ్డి




గంగవరం ఏజెన్సీ, ఫిబ్రవరి 13, మనం న్యూస్: వేసవికాలంలో గ్రామాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు పల్లాల కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం ఎంపీపీ కృష్ణారెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వేసవిలో మంచినీటి కొరత లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో మంచినీటి కొరతను అరికట్టేందుకు కొత్తగా ఐ టి డి పి ఓ ఆదేశాల మేరకు 25 బోర్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. పాత బోర్లను రిపేరు చేయడం ఫ్లషింగ్ చేయడం వంటి పనులతో పాటు బోర్లు రిపేర్ లకు అవసరమైన సామాన్లను కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా పరిషత్, మండల పరిషత్, 15వ ఆర్థిక సంఘం నిధులతో మంచినీటి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా కోఆప్షన్ సభ్యుడు కేఎస్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ మండలంలో వచ్చే ఏడాది నుండి మార్టేరు వరి పరిశోధనా కేంద్రం రూపొందించిన ఎంపీలు 13-18 రకం వరి విత్తనాలను సిఫారసు చేయాలని మండల వ్యవసాయ అధికారికి సూచించారు. సూరంపాలెం ప్రాజెక్టు నుండి ఖరీఫ్, రబి పంటలకు సాగునీరు అందించేందుకు అధికారుల చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ పరిధిలో బందుల దొడ్లు ఏర్పాటు చేయడం ద్వారా రబీ సీజన్లో రైతులు పంటలు వేసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. మొల్లేరు, నెల్లిపూడి యూపీ పాఠశాలలలో ఉపాధ్యాయులు కొరత ఉందని గిరిజన ప్రాంతంలో రేసు ప్రకారం 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలని ఆయన కోరారు. నెల్లిపూడి పాఠశాలలో 116 మంది విద్యార్థులు ఉండగా కేవలం ముగ్గురు మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వై మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ విధి విధానాల వల్ల ఉపాధ్యాయులను వేరే ప్రాంతాలకు పంపించాల్సి వస్తుందని సమాధానం ఇచ్చారు. అలాగే ప్రభుత్వం ద్వారా పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద, విద్యా దేవన, అమ్మ ఒడి, అమలు జరుగుతుందనిఏప్రిల్ 10వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయని మండలం నుండి ఎనిమిది పాఠశాలలకు చెందిన 267 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. అమ్మ ఒడికి సంబంధించి విద్యార్థుల డేటాను సమీకరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూజల జీవన్ మిషన్లో ప్రారంభించిన ఇంటింటికి కొళాయి కనెక్షన్లు సక్రమంగా, పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయబడలేదని గతంలో ఉన్న పైపులైనులను జల జీవన్ మిషన్ పనుల్లో పూర్తిగా పాడైపోయి నందు వల్ల గతంలో వచ్చే నీరు కూడా రాక ప్రజలు తమను నిలదీస్తున్నారని వాపోయారు.వేసవి సీజన్లోనైనా వాటిని పూర్తిస్థాయిలో మెరుగుపరిచి ప్రజలకు మంచినీరు అందించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ జేఈ అబ్బాయి ద్వారా మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల కాంట్రాక్టర్లు మిగిలిన పనులను నిలిపివేశారని దీని వల్లనే మంచినీటి సమస్య ఏర్పడిందని అన్నారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ మాట్లాడుతూ మండలములోని 53 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, మౌలిక సదుపాయాలు గర్భిణీలు బాలింతలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల పథకంలో గతంలోనే మంజూరు చేయడం జరిగిందని వాటికి కూడా బిల్లులు సకాలంలో అందకపోవడం వల్ల పూర్తిస్థాయిలో ఏర్పాటు కాలేదని ప్రస్తుతం వాటికి బిల్లులు ఇచ్చే పరిస్థితి ఉందని గతంలో 700 ఐఎస్ఎల్ మంజూరై ఉన్నాయని వాటికి తోడుగా కొత్తగా ఎవరికైనా అవసరమైతే దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. గ్రామాల్లో వీధిలైట్లు నిరంతరాయంగా వెలగటం వల్ల అధికంగా బిల్లులు వస్తున్నాయని ప్రభుత్వం నుండి వచ్చిన గ్రాండ్లను కరెంటు బిల్లులు కట్టేందుకే సరిపోతున్నాయని అభివృద్ధి పనులకు నిధులు కొరత ఏర్పడిందని పలువురు సర్పంచులు వాపోయారు. వీధిలైట్లకు సంబంధించి ప్రతి పంచాయతీ నుండి లక్ష నుండి లక్షన్నర వరకు నిధులు విద్యుత్ శాఖకు జమ చేయడం జరిగి సుమారు ఏడాది కావస్తున్న విద్యుత్ శాఖ అధికారులు స్పందించడం లేదని సర్పంచులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి బేబీ రత్నం, ఎంపీడీవో శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారి వై మల్లేశ్వరరావు, మండల ఇంజనీరింగ్ అధికారి వెంకటేశ్వరరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రంపులలో సీతారాముల ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): జీ కే వీధి మండలం, పెదవలస పంచాయతీ రంపులలో గ్రామ పెద్దల సమక్షంలో గ్రామస్తులు అందరూ కలిసి సోమవారం సీతారాముల ఆలయ నిర్మాణానికి శంకస్థాపన చేయటం జరిగినది. ఈ ఆలయ నిర్మాణం తిరుపతి దేవస్థానం (టి టి డి) వారి యొక్క అధ్వర్యంలో జరుగుతుందని రంపుల గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కంకిపాటి గిరిప్రసాద్, విరోజి త్రిమూర్తులు (మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్), పూజారి బాలరాజు, లక్ష్మి పడాల్, వీరయ్య దొర, నరేశ్ గ్రామస్తులు పాల్గొన్నారు.గ్రామస్తులు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలు కొనసాగించాలి


- బీజేపీ ఎస్సి, ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో

**జిల్లా కలెక్టరేట్ లో 24 గంటల నిరాహార దీక్ష**




డుంబ్రిగుడ (పాడేరు), ఫిబ్రవరి 13, మనం న్యూస్: రాష్ట్రంలో ప్రస్తుతం పాలిస్తున్న వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన 26 ఎస్సి, ఎస్టీ సంక్షేమ పథకాలు కొనసాగించాలని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు డిమాండ్ చేశారు. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం బీజేపీ ఎస్సి మోర్చా జోనల్ (కోనసీమ) ఇంచార్జి పెనుమాక రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24 గంటల నిరాహార దీక్ష కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంతకుమారి బీజేపీ నేతలకు పూలమాలలు వేసి 24 గంటల నిరాహార దీక్ష ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దారి మళ్లించిన ఎస్సి,ఎస్టీ సంక్షేమ పథకాలు ఎస్సి, ఎస్టీల కోసం ఖర్చు చెయ్యాలన్నారు. అంబేద్కర్ విదేసి విద్య స్కీమ్, ప్రధాన మంత్రి ఆదర్స్ గ్రామ యోజన, స్టాండప్ ఇండియా, ఎస్సి, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రావడం వల్ల మధ్యాహ్నం 2 గంటలకు దీక్ష కుదించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు ఎస్సి మోర్చా జోనల్ ఇంచార్జితో అందరూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణ రావు, ఎస్టీ మోర్చా జోనల్ ఇంచార్జి కురుస రాజారావు, జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షుడు చింతా దుర్గారావు, జిల్లా ఉపాధ్యక్షుడు సెరభ వేమనబాబు, జిల్లా కోశాధికారి ఆనంద్ , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్ల రామకృష్ణ, కే రాఘవేంద్ర రావు, పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవి చంద్ర, జిల్లా కార్యదర్శి ఈ స్వప్న కుమారి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్ రావు, ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండ బాబు,జిల్లా గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యుడు కదుళ్ల శ్రీనివాసరావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, కార్యదర్శి తాంగుల కళావతి, ఎస్టీ మోర్చా నేతలు రామ్ చంద్ర, కిల్లో ఆనంద్, కొర్ర ఆనంద్, జి మాడుగుల మండల అధ్యక్షులు సలుగు సతీష్ పడాల్, హుకుంపేట అధ్యక్షుడు వంతాల గాసన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి



జీలుగుమిల్లి, ఫిబ్రవరి 13, మనం న్యూస్: గ్రామాల్లో మహిళ సంరక్షకుల పాత్ర చాలా కీలకమని ప్రతి ఒక్కరు చిత్తశుద్ధి తో విధులు నిర్వహించాలనీ పోలవరం డీఎస్పీ లతాకుమారి తెలిపారు.సోమవారం జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ ఆవరణ లో పోలవరం సబ్ డివిజన్ పరిధిలోని సిఐ లు,ఎస్ ఐ ల తో కలిసి మహిళ పోలీసులకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ స్థాయిలో మహిళ సంరక్షకుల పాత్ర చాలా కీలకమని అందుకు గాను ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధి తో పని చేయలని తెలిపారు.అదే విధంగా గ్రామాల్లో జరుగు వివిధ కేసులకు సంబంధించి ఏమైనా సమాచారం వీలైనంత త్వరగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చినచో వాటి పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని అన్నారు..అదే విధంగా ప్రతి ఒక్కరికి క్రైమ్ సమాచారం పట్ల అవగాహన వుండాలని జూద క్రీడల పై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి సి.ఐ బి.వెంకటేశ్వరావు, పోలవరం సిఐ విజయబాబు, కుకునురూ సిఐ సత్యనారయణ, సబ్ డివిజన్ ఎస్ఐలు చంద్ర శేఖర్, జయబాబు, సతీష్, విష్ణు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

జగ్గంపేట, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): మండల కేంద్రంలో ఉన్న స్వామి వివేకానంద విద్యాసంస్థల అధినేత శ్రీ వమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో సోమవారం ఆసంస్థలోజాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. జాతీయ మహిళా దినోత్సవాన్ని ఫిబ్రవరి 13 న దేశ వ్యాప్తంగా పాటిస్తారు. స్త్రీల అభ్యున్నతికి కృషిచేసిన సరోజిని నాయుడు జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధురాలు, భారతదేశ తొలి మహిళా గవర్నర్ సరోజినినాయుడు ఫిబ్రవరి 13, 1879న హైదరాబాద్ లో జన్మించారు. హైదరాబాద్ లోని బెంగాలీ బ్రాహ్మణ కుంటుంబంలో ఫిబ్రవరి 13, 1897న ఆమె జన్మించారు. తల్లిదండ్రులు అఘోరనాథ చటోపాధ్యాయ, వరద సుందరీ దేవి. శాస్త్రవేత్త,తత్వవేత్త అయిన అఘోరనాథ చటోపాధ్యాయ హైదరాబాద్లో నిజాం కాలేజీ ని స్థాపించి, ప్రిన్సాల్గా చాలా కాలం పనిచేశారు. తల్లి వరద సుందరీ దేవి



కవియిత్రి. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహిళల కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేసిన వారిలో సరోజినీనాయుడు ప్రముఖ రాలు. కవిత్వంతో మాధుర్యాన్ని కురిపించి నైటింగేల్ ఆఫ్ ఇండియా (భారత కోకిల) గా ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచారు.ఆమె అనిబెసెంట్ తర్వాత జాతీయ కాంగ్రెస్ పార్టీకి రెండవ మహిళా అధ్యక్షురాలిగా 1925లో ఎన్నికయ్యారు. ఆమె 1928లో దేశంలో ప్లేగ్ వ్యాధి ప్రబలిన కాలంలో చేసిన పనులకు గుర్తింపుగా బ్రిటిష్ ప్రభుత్వం ఖైసేర్ ఏ హింద్ బిరుదును అందించింది.ఆమె 1947 నుండి 1949 వరకు ఆగ్రా మరియు ఔద్ సమైక్య ప్రావిన్సుకు తొలి గవర్నరుగా నియమించబడి, దేశంలో తొలి మహిళాగవర్నర్ గా చరిత్రకెక్కారు.సరోజిని నాయుడు కొన్నిరచనలు' గోల్డెన్ త్రెషోల్ అనే మొదటి కావ్య సంకలనాన్ని ఆమె 1905లో ప్రచురించారు.' ది బర్డ్ ఆఫ్ టైం: సాంగ్స్ ఆఫ్ లైఫ్ డెత్ అండ్ ది స్ప్రింగ్. ది ఇండియన్ వీవర్స్, ది బాంగిల్ సెల్లెర్స్అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని ఆయనతెలియజేసారు.

## చేయి చేయి కలుపుదాం రాహుల్ గాంధీ నాయకత్వం బలపరుద్దాం!

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు శాంత కుమారి**



డుంబ్రిగుడ (అరకులోయ), ఫిబ్రవరి13, మనం న్యూస్: చేయి చేయి కలుపుదాం... రాహుల్ గాంధీ నాయకత్వం బలపరుద్దమనికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాచిపెంట శాంత కుమారి పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి మండలం మాదల పంచాయతీ నందివలస గ్రామంలో కాంగ్రెస్ పార్టీ హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం 2వ రోజు సోమవారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గిరిజన విభాగ రాష్ట్ర చైర్మన్ పాచిపెంట శాంతకుమారి ఆధ్రయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు గిరిజన దింసా నృత్యం సాంప్రదాయ బద్ధ డప్పు డోలు సన్నాయి మేళ తాళ్లతో గిరిజన మహిళలు బొట్టు పెట్టి గ్రామం మహిళలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ముందుగా నంది వలస గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ సింహాద్రి అప్పన్న స్వామి వారిని దర్శించుకుని స్వామి వారి ఆశీర్వాదంతో గిరిజన ప్రజల బ్రతుకు మార్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ ధోరణి పాలనపై దండయాత్ర చేపడుతున్నట్లు శాంత కుమారి పేర్కొన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలు పెంచడం వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఏమీ తినలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ప్రతి ఒక్క గిరిజన ప్రజలు ఈ యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని బిజెపి, వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ సందేశాన్ని ఇంటింటికి పంచి గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ విధివిధానాలను తెలియజేశారు. ఈ కార్యక్రమలో పిసిసి డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి, అరకువేలి మండల అధ్యక్షుడు బోయి మోహనరావు, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మజ్జి అద్దు, మండల మహిళా జాయింట్ సెక్రెటరీ జి అప్పలమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయి రఘు, జంపరంగి వెంకటబాబు, సమ్మారెడ్డి బంగర్ రాజు, బి ఆనందరావు, బేవర్త త్రినాథ్, జి అప్పలస్వామి, కే నాయుడు, కే భూషణం, జె అప్పన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివేకా హత్య కేసులో సీబిఐ విచారణ వేగవంతం చేయాలి



రెడ్డిగూడెం, ఫిబ్రవరి 13, (మనం న్యూస్): మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మండల తెదేపా నాయకులు మాట్లాడుతూ వివేకానంద రెడ్డిని హత్య చేసిన దోషులను శిక్షించాలని, సిబిఐ కోర్టు విచారణను వేగవంతం చేయాలని అన్నారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత బాబాయ్ హత్య జరిగితే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దౌర్భాగ్యమన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సిబిఐ కాకుండా పక్క రాష్ట్ర సిబిఐ విచారణ చేపట్టాలని వివేకా నంద రెడ్డి కూతురు అన్నదంటే జగన్ మీద ఎంత నమ్మకం ఉందో అర్థమవుతుందన్నారు. ఇటీవల కాలంలో వివేకానంద రెడ్డి హత్య కేసు పై సిబిఐ విచారణ జరుగుతుంటే కడప ఎంపీ అవినాష్ రెడ్డి తో పాటు ఒక్కొక్కరికి నోటీసులు పంపి విచారణ చేపడుతున్న సంగతి అందరికీ తెలు సు అన్నారు. సిబిఐ అనుమానాలు తాడేపల్లి ప్యాలెస్ వైపే ఉన్నాయ ని సిబిఐ విచారణను వేగవంతం చేయాలని మండల తెదేపా నాయకులు కోరారు.

## వివేకా హత్యలో సూత్రధారులు ఎవరైనా శిక్ష పడాల్సిందే



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 13, మనం న్యూస్: మాజీ మంత్రి వివేకానంద రెడ్డి క్రూర హత్యలో సూత్రధారులు ఎంత పెద్ద స్థాయిలో ఉన్న వారైనా శిక్ష పడాల్సిందేనని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. సోమవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ క్రూరత్వం ప్రజలకు తెలిసిపోయింది అన్నారు వివేకానంద రెడ్డి హత్యపై అన్ని ఆధారాలతో తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన జగనాసుర రక్త చరిత్ర పుస్తకంతో ప్రజలకు జగన్ క్రూరత్వం తెలిసిందని అందుకే తాడేపల్లి ప్యాలెస్ కనిపించిపోతోందని అన్నారు. వివేక హత్య కేసులో సూత్రధారి తాడేపల్లి ప్యాలెస్ లో ఉంటే ప్రధాన సూత్రధారులు ఎంపీ అవినాష్ రెడ్డి అతని కుటుంబ సభ్యులని ప్రజలకు తెలిసిందన్నారు. సిబిఐ అవినాష్ రెడ్డిని విచారించగానే తాడేపల్లిగుట్టు అంతా బయటపడింది అన్నారు వాస్తవాలు బయటికి రావటంతో విషయం తెలియని వారితో మీడియా ముందు కు వదిలి మాట్లాడిస్తు న్నారనిఅన్నారు. సొంత పేపర్లో ఎన్ని తప్పుడు రాతలు రాసిన నిజాన్ని చెరపలేరని రాజగోపాల్ అన్నారు.వివేక హత్య కేసులో గుట్టంతా బయటపడిన ఇంకా అవినాష్ రెడ్డి అమాయకుడైనట్టుగా

వైసీపీ నేతల చేత జగన్మోహన్ రెడ్డి మాట్లాడించడం సిగ్గుచేటని రాజగోపాల్ అన్నారు. సిబిఐ విచారణలో ఇంకా అన్ని నిజాలు ప్రజలకు తెలుస్తాయని జగనాసు ర రక్త చరిత్ర పుస్తకంలో లేవలెత్తిన పలు ప్రశ్నలకు నేరుగా సీఎం ఎందుకు సమాధానం ఇవ్వటం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పట్టణ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ నేతలు సంక వెంకట్రావు, ధూళిపాళ్ల లక్ష్మణరావు కర్రీ చిన్న కౌన్సిల్ సభ్యు లు కన్నెబోయిన రామలక్ష్మి గొట్టే నాగరాజు నేతలు షేక్ అన్వర్ షేక్ మదర్ గల్లా వైకుంఠేశ్వర రావు కెళ్ళి నాగేశ్వరరావు పితాని శ్రీనాథ్ గుమ్మ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణలో ప్రభుత్వ విప్ సామినేని

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 13, మనం న్యూస్: జగ్గయ్యపేట పట్టణంలోని జమ్మి చెట్టు సెంటర్ లో ఎగుమతి దిగుమతి వర్తక సంఘ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమంలో ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సామినేని మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని తెలుగుజాతి ఔన్నత్యం కోసం అహర్నిశలు ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు.నేటి యువత ఆయన ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. గత 60 సంవత్సరాలకు పైగా ఉన్న విగ్రహాన్ని ఆధునికరించి పున ప్రతిష్ట చేసుకోవడం ఆనందదాయకమని ఈ వీధికి పొట్టి శ్రీరాములు విధిగాపేరు పెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ కౌన్సిల్ సభ్యులు నూకల సాంబ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్ వాణిజ్య విభాగం అధ్యక్షులు చారగుండ్ల కొండ ఎస్టి విభాగం అధ్యక్షులు బద్దు నాయక్ కార్మిక విభాగం అధ్యక్షులు గోగుల వెంకయ్య మాజీ యార్డ్ చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్ర చౌడవరపు జగదీష్ కొత్త పురుషోత్తం గెల్ల పూర్ణచంద్రరావు తుమ్మేపల్లి గోపాల్ వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గురుకులం విద్యార్థిది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

- భాదిత కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థిక సాయం చేసిన హరీష్ బాలయోగి



కాత్రేనికోన, ఫిబ్రవరి 13, మనం న్యూస్: ఇటీవల ఆత్మహత్య చేసుకున్న అల్లవరం మండలం గోడి గురుకుల పాటశాల విద్యార్థి రాజ్ వర్ధన్ ది ప్రభుత్వ హత్యే అనే అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జియం హరీష్ బాలయోగి ఆరోపించారు. గోడి హాస్టల్ లో చదువుతూ ఇంటికి వచ్చి ఆత్మ హత్య చేసుకున్న విద్యార్థి కుటుంబాన్ని అయన సోమవారం పల్లంకుర్రు లో పరామర్శించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతిగృహంలో సమస్యల కారణం, సరైన భోజనం, త్రాగునీరు లేకనే ఎక్కడ తన తండ్రి గురుకుల హాస్టల్ కి పంపించేస్తరనే భయంతోనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని హరీష్ ఆరోపించారు.వసతిగృహంలో సౌకర్యాలు లేమితో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని చదువు మీద శ్రద్ధ చూపించలేక వత్తిడికి లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు .విద్యార్థి కుటుంబానికి అండగా వుంటామని,వారి తరుపున ఎటువంటి పోరాటానికైనా సిద్దంగా వుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటం చేస్తే కోనసీమ అభివృద్ధి ప్రధాత పేరు మార్చారే తప్ప సమస్యలు తీర్చలేక పోయారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. తన వంతుగా యాభై వేలు రూపాయలు ఆర్థిక సాయం సోమవారం అందజేశారు. కార్యక్రమంలో కాత్రేనికోన మాజీ జడ్పీటీసీ ఇసుకపట్ల వెంకటేశ్వర రావు, వెంట్రు సుధీర్, టీడీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకం




రెడ్డిగూడెం, ఫిబ్రవరి 13, (మనం న్యూస్): మండల వ్యవసాయ కార్యాలయం దగ్గర ఏపీ సి ఎన్ ఎఫ్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు బియ్యం ములక్కాయలు తోటకూర గోంగూర మినుములు చిక్కుడు తదితర కూరగాయలు విక్రయించడం జరిగింది. ఈ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మండల ఉపాధ్యక్షులు చాట్ల రాబర్ట్ మండల అభివృద్ధి అధికారి శంకర్రావు వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు ఎస్సై ఆనంద్ బాబు సందర్శించారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు వాడటం వల్ల ఆరోగ్యం బాగుంటుందని మనిషి దృఢంగా ఉంటాడని అన్నారు. ప్రతివారం వ్యవసాయ కార్యాలయం దగ్గర ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించడం జరుగుతుందని మాస్టర్ ట్రైనర్ సిహెచ్ రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం వి హెచ్ ఎ సుబ్బారావు ప్రకృతి వ్యవసాయ మండల యాంకర్ శ్రీనివాసరావు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ భరత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కడియాల



రాజమండ్రి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్ )అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు డైరెక్టర్గా నియమితులైన కడియాల లక్ష్మణరావు సోమవారం మర్యాదపూర్వకంగా రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, ఆర్యాపురం కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ మార్గాని సురేష్, గుర్రం గౌతమ్, రామ్ శర్మ పాల్గొని కడియాల లక్ష్మణరావుకి శుభాకాంక్షలు తెలిపారు.

## 25న ప్రపంచ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం జయప్రదం చేయండి



రెడ్డిగూడెం, ఫిబ్రవరి 13, (మనం న్యూస్): అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం పురస్కరించుకొని ఫిబ్రవరి 25న మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రెడ్డిగూడెం ప్రధాన సెంటర్ నందు ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు మల్లాది ప్రసాదరావు తెలిపారు. సోమవారం నాడు రెడ్డిగూడెం లోని మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయంలో సంస్థ సభ్యులతో కలిసి అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఎన్జీవో దినోత్సవం అన్ని ప్రభుత్వేతర మరియు లాభపక్ష లేని స్వచ్ఛంద సంస్థలను వాటిని ప్రోత్సహిస్తూ సమాజానికి దోహదపడే వ్యక్తులను గౌరవించుకోవటానికి అంకితమైన రోజుగా బు అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం జరుపుకోవటం జరుగుతుందని ప్రసాదరావు అన్నారు. గౌరవ అధ్యక్షులు మోహనరావు మాట్లాడుతూ మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా రెడ్డిగూడెం లో జరిగే కార్యక్రమంలో దాతల సహకారంతో నిరాశ్రయులైన వృద్ధులు, వితంతువులకు చీరల పంపిణీ చేయటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు విద్యాధరరావు సభ్యులు కె.మహేష్, ఎస్కే ఫిరా, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కట్టించి ఇస్తాం

- సీఎం జగనన్న లక్ష్యం కూడా అదే
- పట్టాలిచ్చి..ఇళ్లు కూడా కట్టించి ఇచ్చే బాధ్యత నాది
- రాజమండ్రి ఎంపీ భరత్

రాజమండ్రి, ఫిబ్రవరి 13, (మనం న్యూస్): అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాదేనని, ఈ విషయంలో ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ స్పష్టమైన భరోసా కల్పించారు. సోమవారం పలువురు మహిళలు రాజమండ్రి నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయానికి వచ్చి ఎంపీ భరత్ ను కలిశారు. తమ సమస్యలను ఎంపీ ఎదుట ఏకరువు పెట్టారు. ప్రధానంగా గత ఇరవై ఏళ్ళుగా తమ సమస్యలు ఎవరూ పట్టించుకోవడం లేదని, గూడు లేదని చెప్పినా స్పందించిన నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. మీపైనే ఆశలు పెట్టుకున్నామన్నారు. జగనన్న పాలనలో తమ సొంతింటి కల నెరవేరుతుందనే ఆశతో ఉన్నామని, కాస్త దృష్టి పెట్టమని ఎంపీ భరత్ ను ఆ మహిళలు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ తనని నమ్ముకున్న వారికి జగనన్న ఎప్పుడూ మోసం, అన్యాయం చేయరని, అన్నమాట ప్రకారం న్యాయం చేస్తారన్నారు. రాజమహేంద్రవరం నగరంలో 45 వేల పట్టాలు ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటి వరకూ 15 వేల మందికి ఇచ్చామని, వీటిలో 6,500 ఇళ్ళ నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. పేదలకు ఇళ్ళు ఇవ్వాలని తమ నేత జగనన్న, మేమూ కార్యక్రమం చేపడుతుంటే ప్రతిపక్ష టీడీపీ నేతలు ఎక్కడికక్కడ కోర్టులలో కేసులు వేసి అడ్డుకోవడానికి యత్నించడం వల్ల జాప్యం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం న్యాయ స్థానాలలో అడ్డు తొలగిందని, త్వర లోనే లబ్ధిదారులకు పట్టాలిస్తామని చెప్పారు. మీకందరికీ పట్టాలిచ్చి, ఇళ్ళు కట్టిస్తే మీరంతా జగనన్నపై అభిమానంతో ఓటేస్తారనే భయంతో టీడీపీ వాళ్ళు రకరకాలుగా అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేస్తునే ఉన్నారన్నారు. ఎవరెన్ని అవరోధాలు సృష్టించినా మీకు పట్టాలిచ్చి, ఇళ్ళు కట్టించి ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. ఒకేసారి ఇన్ని వేల ఇళ్ళు నిర్మించడం కష్టమని, అందుకే దఫదఫాలుగా కట్టిస్తున్నామని ఎంపీ భరత్ వారికి వివరిం చారు. త్వరలోనే మీకు స్థలాలు కేటాయించిన వెలుగుబందలో లబ్ధిదారుల సమావేశం నిర్వహించి వివరిస్తానని ఎంపీ మాట ఇచ్చారు. మీకు పట్టా మంజూరైందని సూచిస్తూ హామీ పత్రాలిచ్చారు కదా..వాటిని జాగ్రత్తగా ఉంచండి..ఇవి ఉన్న ప్రతీ ఒక్కరికీ తప్పకుండా ఇళ్ళ పట్టాలిచ్చే బాధ్యత పూర్తిగా తనదేనని ఎంపీ భరత్ తెలిపారు. మీపైనే ఆశలు పెట్టుకున్నామని, ఎప్పుడు ఎక్కడికి రమ్మన్నా వస్తామని ఈ సందర్భంగా



మహిళలు ఎంపీ భరత్ కు మాట ఇచ్చారు. ఇరవై సంవత్సరాలుగా ఎవరూ తమ ఇబ్బందులు పట్టించుకోలేదని, జగనన్న పై పూర్తి నమ్మకం ఉందని ఈ సందర్భంగా మహిళలు తమ మనసులోని మాట ఎంపీ భరత్ ఎదుట చెప్పారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయబోం..తప్పక ఇళ్ళు నిర్మించి ఇస్తామని ఎంపీ భరత్ హామీ ఇచ్చారు. హామీ పత్రాలున్న లబ్ధిదారులందరికీ త్వరలోనే పట్టాలిచ్చే ఏర్పాటు చేస్తామని ఎంపీ భరత్ తెలిపారు.

# కల్లు తాగి మృతిచెందిన కేసులో ముద్దాయి అరెస్ట్

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 13, (మనం న్యూస్): గూడెం కొత్తవీధి మండలం, సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకులూరు గ్రామానికి చెందిన పాంగి లోవరాజు మృతి కేసును చేదించి ముద్దాయిని అరెస్ట్ చేసిన పోలీసులు. దీనిపై పోలసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అకులూరు గ్రామానికి చెందిన పాంగి రామదాసు ఇంటికి చుట్టాలు రావటంతో అదే గ్రామానికీ చెందిన మఠం సహదేవ్ దగ్గర 06-02-2023 న 10లీటర్ల జిలుగు కళ్ళుకొనితెచ్చుకొని అతను అతని కుమారుడు పాంగి లోవరజు చుట్టాలు కొర్ర డాలిమ, కొర్ర బొందు లతో కలిసి రామదాసు ఇంట్లో సేవించారని. ఆ కళ్ళు తాగిన కొద్ది సేపటికి వారికి వాంతులు, విరోచానాలు కావడంతో గ్రామస్తుల సహాయంతో సప్పర్ల పిహెచ్సికి తరలించారని. అక్కడి నుండి అంబులెన్స్‌లో చింతపల్లి ఆసుపత్రి కి తీసుకొని వెళ్ళారని, అక్కడ వైద్యం అందిస్తున్న సమయంలో 07-02-2023 పాంగి లోవరాజు మృతి చందినట్లుగా తెలిపారు. పాంగి లోవరాజు మృతిపట్ల అతని భార్య సుమిత్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీలేరు పోలీస్ స్టేషన్లో పైన పేర్కొనబడిన కేసు నమోదు చేశామని చెప్పారు. ఈ కేసును సీరియస్ గా పరిగణించి ఎస్పీ ఎస్ సతీషకుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు చింతపల్లి సబ్ డివిజనల్ ఆఫీసర్ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆధ్వర్యంలో జి.కే.వీధి సిఐ అశోక్ కుమార్, సీలేరు ఎస్ఐ రామ కృష్ణలు కేసును సవాలుగా తీసుకుని ధర్యాప్తు చేస్తుండగా గతంలో మఠం త్రినాధ్ రావు (49 సం) అతని.చిన్నాన్న కొడుకు అయిన మఠం సహదేవ్ తో కలిసి వ్యవసాయం చేస్తూ, జీలుగు చెట్లు కల్లు గీసుకొని వచ్చిన డబ్బులను ఇద్దరు సమానంగా పంచుకొనేవారు. అయితే మఠం త్రినాధ్ రావుకు వయసు అయిపోవడం వల్ల, త్రాగుడుకు అలవాటు పడి సరిగ్గా పని చేయకపోవడంతో, మఠం సహదేవ్ రెండు సంవత్సరాలు క్రితం మఠం త్రినాధ్ రావుతో విబేదించి వారి ఇద్దరి మధ్య భూమి, కల్లు చెట్లు పంపకాలు జరిగిపోయాయి. అప్పటినుండి ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. సహదేవ్ వేరు అవ్వడం వల్ల మఠం త్రినాధ్ రావు జీవనం కష్టంగా మారింది. అదే సమయంలో మఠం సహదేవ్ కుటంబంతో ఆనందంగా జీవిస్తున్నాడు. అది చూడలేక సుమారు రెండు వారాల క్రితంఆ గ్రామ వాలీబాల్ కోర్ట్ దగ్గర మఠం త్రినాధ్ రావు వ్యవసాయం చేయలేక పోతున్నాను. ఆ కల్లు చెట్టు తనికి ఇచేయమని గొడవ పడ్డాడు. ఉన్న చెట్లనే సరిగా పట్టించుకోవట్లేదు ఆ చెట్టుని కూడా నీకే ఇచ్చేస్తే నేను ఎలా బతకాలని సహదేవ్ అడిగాడు.

అప్పుడు మఠం త్రినాధ్ రావు ఆ చెట్టుకి కళ్ళు తీసి ఎలా అమ్ముతావో నేను చూస్తానని హెచ్చరించి మఠం త్రినాధ్ రావు వెళ్లి పోయాడు. తే 05-02-2023 దీన ఆకులూరులో గ్రామ దేవత పండగ జరిగే సమయంలో అందరూ ఇంటి వద్దనే ఉండడం మఠం త్రినాధ్ రావు గమనించి, సుమారు సమయం మధ్యాహ్నం 03.00 గంటల ప్రాంతంలో కొండపై ఉన్న కల్లు చెట్టు వద్దకు వెళ్ళి అక్కడ దగ్గరలో ఉన్న 20 బుగ్గి చెట్టు పిక్కలను తీసుకొని వాటిని చెట్టు క్రింద ఉన్న రాయి పై పొడిలా చేసి చెట్టు ఎక్కి కల్లు బిందెలో ఆ పొడిని వేసి దాన్ని అటూ, ఇటూ కలిపి వెళ్లిపో యాడు. ఆ తర్వాత రోజు ఉదయం సహదేవ్ ఆ కల్లును త్రాగకుండా ఆకు లూరు గ్రామంలో ఎగువ వీధికి చెందిన పాంగి రామదాసు కి అమ్మగా ఆ కళ్ళుని త్రాగి పాంగి



రామదాసు ,లోవరాజు మరియు ఒరిస్సా నుండి వారి ఇంటికి వచ్చిన ఇద్దరు బంధువులు ఆ కల్లు తాగి వాంతులు, విరేచనాలు చేసుకున్నట్లు వారిలో లోవరాజుచనిపోయాడని పోలీస్ దర్యాప్తులో తేలింద న్నారు. అయితే ఈ విషయం తెలుసుకున్న మఠం త్రినాథరావు ఎప్పుడైనా తనను పోలీసులు పట్టుకుంటారని గ్రామంలో లేకుండా తిరుగుతున్నాడని , సోమవారం నాడు ఇంటిలో డబ్బులు తీసుకొని ఒడిసా రాష్ట్రంలోని తన కుమార్తె ఇంటికి పారిపోదలచి సప్పర్లలో బస్ ఎక్కడానికి నడిచి వస్తుండగా పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుని ఛాలెంజ్ గా తీసుకొని మారుమూల గ్రామమైన ఆకులూరు గ్రామానికి వెళ్లి కొండలు ఎక్కి ఆధారాలు సేకరించి, అత్యంత చాకచక్యంగా సాంకేతిక ఆధా రాల సహాయం లేకపోయినప్పటికీ అత్యంత చాకచక్యంగా నిందుతుడిని గుర్తించి అతడిని అరెస్ట్ చేసిన జి.కే.వీధి సిఐ అశోక్ కుమార్‌ను, సీలేరు ఎస్ఐ రామకృష్ణ, సిబ్బందిని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీషకుమార్ ఐపిఎస్, చింతపల్లి సబ్ డివిజనల్ ఆఫీసర్ కె ప్రతాప్ శివకిషోర్ ఐపిఎస్ అబినందించారు.

# జగన్ క్రూరత్వం ప్రజలకు తెలిసింది

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) : వివేకానందరెడ్డి హత్యపై అన్ని అధారాలతో టీడీపీ విడుదల చేసిన జగనాసుర రక్త చరిత్ర పుస్తకంతో ప్రజలకు జగన్ క్రూరత్వం తెలిసిపోయిందని అందుకే తాడేపల్లి ప్యాలెస్ కంపించిపోతుంది అని కొండపల్లి పురపాలక తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాసరావు అన్నారు. సోమవారం నాడు ఇబ్రహీంపట్నం రిజిస్టర్ ఆఫీస్ వద్ద పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాటాడారు. వివేకా హత్య కేసులో సూత్రధారి తాడేపల్లి ప్యాలెస్‌లో ఉంటే ప్రధాన పాత్ర ధారులు ఎంపీ అవినాశ్రెడ్డి, అతని కుటుంబ సభ్యులని ప్రజలకు తెలిసిపోయింది. ఇన్నాళ్లు ఆస్కార్ స్థాయికి మించి నటించారు. తీగలాగితే డొంక కదలింది. సీబీఐ అవినాశ్రెడ్డిని విచారించ గానే తాడేపల్లి గుట్టు అంతా బయటపడింది. వాస్తవాలు బయటకు రావడంతో పిచ్చి కుక్కల్ని మీడియా ముందుకు వదిలి మాట్లాడిస్తున్నారు. ఎన్ని కుక్కల్ని వదలినా, సొంత పేపర్లో ఎన్ని



తప్పుడు రాతలు రాసినా నిజాన్ని చెరపలేరు అన్నారు. తీసేసిన తాసిల్దార్ మాజీ మంత్రులు తాడేపల్లి ప్యాలెస్ స్క్రిప్టు చదివి వెళ్లాడని వ్యాఖ్యానించారు. వివేకా హత్యలో ప్రధాన పాత్ర దారులు అవినాశ్రెడ్డి, అతని బంధు వర్గమైతే, సూత్రధారి జగన్రెడ్డి. ఇది కాదనలేని నిజం. గుట్టు అంతా బయటపడినా ఇంకా అవినాశ్రెడ్డి అమాయకుడైనట్టు వైసీపీ నేతల చేత జగన్రెడ్డి మాట్లాడించడం సిగ్గుచేటు. వివేకా హత్యా ఘటన సమాచారమంతా మినిట్ టూ మినిట్ అవినాశ్రెడ్డికి తెలుసు. అర్ధరాత్రి తన అనుచ రులకు, తాడేపల్లి ప్యాలెస్కు టచ్లో ఉండి ఈ కిరాతకానికి ఒడిగట్టారు. వివేకా హత్య కేసులో సీబీఐ విచారణతో ఇంకా అన్ని నిజాలు ప్రజలకు తెలుస్తాయి అని స్పష్టం చేశారు. జగనాసుర రక్త చరిత్ర పుస్తకంలో లేవనెత్తిన పలు ప్రశ్నలకు నేరుగా సీఎం జగన్ ఎందుకు సమాధానం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పుస్తకంలోని అంశాలను వక్రీకరిస్తూ జగన్ మీడియా వేసిన ప్రశ్నలకు సమాధానాలు ఇవిగో అంటూ జగన్కు రాసిన ఆ బహిరంగ లేఖలో వివరించారు. తాడేపల్లి ప్యాలెస్ పై వస్తున్న ఆరోపణలకు జగన్రెడ్డి దంపతులు ఎందుకు సమాధానం చెప్పడం లేదని నిలదీశారు. ఈ సమావేశంలో కొండపల్లి పురపాలక చైర్మన్ అభ్యర్థి చెన్ను బోయిన చిట్టిబాబు, కౌన్సిలర్లు చనుమోలు నారాయణ రావు, వల్లూరి జమాయి దేవకుమారి (అమ్మాజీ), తెదేపా నాయకులు రావి ఫణి, సైదులు, మిక్కిలి విజయ్ కుమార్, బాడిస నాగరాజు, పులి దాసు, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు మంద మురళీమోహన్, కూచిపూడి దిలీప్ కుమార్, కొత్తపల్లి ప్రకాష్, ఎండ్లూరి గోపి, బసవ ఉమా మహేశ్వర రావు, కోట సురేష్, మాతంగి రమేష్, వల్లూరి జనార్ధన దాస్, కోట్ల రాజు, నల్లమోతు గిరీష్ కుమార్, షేక్ బుడే పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనే లక్ష్యంగా ఎన్సీఎస్ సేవలు

- లోక్సభలో రాజమండ్రి ఎంపీ భరత్ అడిగిన ప్రశ్నలకు కేంద్ర ఉపాధి కల్పన శాఖ మంత్రి రామేశ్వర్ తెలి సమాధానం



రాజమండ్రి, ఫిబ్రవరి 13(మనం న్యూస్ )దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం అనేక రకాల చర్యలు తీసుకుంటోందని, అలాగే అనేక పథకాలు, ప్రోజెక్టులు నిర్వహిస్తోందని కేంద్ర ఉపాధి శాఖ మంత్రి రామేశ్వర్ తెలి తెలిపారు. లోక్సభలో వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ నేషనల్ కెరీర్ సర్వీసెస్ (ఎన్సీఎస్), మోడల్ కెరీర్ సెంటర్లు (ఎంసీఎస్ లు) పై అడిగిన ప్రశ్నలకు సంబంధిత శాఖ కేంద్ర మంత్రి రామేశ్వర్ తెలి సోమవారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించే నిమిత్తం 207 మోడల్ కెరీర్ సెంటర్లు (ఎంసీసీ)లను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉద్యోగ సాధన వంటి వివిధ రకాల ఉపాధి సంబంధిత సేవలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మ్యాచింగ్, కెరీర్, కౌన్సెలింగ్, వృత్తిపరమైన మార్గదర్శకత్వం, నైపుణ్యంపై సమాచారం, డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా అభివృద్ధి కోర్సులు మొదలైనవి నేషనల్ కెరీర్ సర్వీసెస్ ప్రాజెక్ట్ విధులని తెలిపారు. గత 2021-22 వరకూ దేశ వ్యాప్తంగా 207 మోడల్ కెరీర్ సెంటర్ల (ఎంసీసీ) లు దేశ వ్యాప్తంగా సమర్ధవంతంగా పనిచేసినట్టు మంత్రి తెలిపారు. వాటి వల్లే 2023, జనవరి 30 నాటికి 2.88 కోట్లమంది ఉద్యోగార్థులు ఎన్సీఎస్ పోర్టల్ లో నమోదు చేసుకున్నారని మంత్రి తెలిపారు. ప్రారంభంలో 1.12 కోట్లమంది ఉద్యోగులు లాగిన్ అయ్యారని వెల్లడించారు. అలాగే గతేడాది ఎన్సీసీ పోర్టల్ లో 7.82 లక్షల మంది ఉద్యోగులు చురుకుగా ఉన్నారని తెలిపారు. వివిధ రకాల ఎన్సీసీ పోర్టల్ లో సేవల లభ్యత గురించి రెగ్యులర్ సోషల్ మీడియాలో పోస్టులు విడుదలవుతాయని చెప్పారు. అలాగే నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, సెక్టార్ వారీగా, రాష్ట్రాల వారీగా ఖాళీల లభ్యత గురించి వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. వాటి భర్తీకి సంబంధించి వర్క్ షాప్ లు, అవగాహన, ఓరియంటేషన్ ప్రోగ్రామ్స్, వాటాదారులు తదితర వాటిపై నిత్యం అనేక కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయని మంత్రి తెలిపారు. ఎన్సీఎస్ పోర్టల్ అనేక ప్రైవేటు జాబ్ పోర్టల్స్ తో భాగస్వామ్యం కలిగి ఉందని కేంద్ర ఉపాధి శాఖ మంత్రి రామేశ్వర్ ఎంపీ భరత్ కు వివరంగా తెలియజేశారు.

## స్టింగ్ నూతన ప్రచారాన్ని ప్రారంభించిన అక్షయ్ కుమార్

గాంధీనగర్, ఫిబ్రవరి 13,( మనం న్యూస్): స్టింగ్ నేడు తమ నూతన ప్రచారాన్ని తమ బ్రాండ్ అంబాసిడర్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ తో విడుదల చేసింది. ఈ చిత్రం ఓ కళాశాలలోని రసాయన ల్యాబ్ లో ప్రారంభమవుతుంది. ఇక్కడ చికాకుగా ఉన్న ఓ ప్రొఫెసర్ సైన్స్ ప్రాజెక్టులను సమీక్షిస్తుంటారు. ఒకరి తరువాత ఒకరు విద్యార్థులు తమ వినూత్నమైన ప్రోటోటైప్స్ను సమర్పిస్తుంటారు. అయితే వారంతా కూడా ప్రొఫెసర్ నుంచి ఎలాంటి స్పందననూ అందుకోరు. కోపిష్టి అయిన ప్రొఫెసర్, అన్ని ప్రాజెక్ట్లను తిరస్కరిస్తుంటాడు. అలాంటి వాడు కూడా అక్షయ్ కుమార్ స్టింగ్ శక్తితో తీర్చిదిద్దిన తన ప్రాజెక్ట్ రాగానే ఆశ్చర్య పోతాడు . తక్షణమే శక్తిని అందించే స్టింగ్ ను అక్షయ్ కుమార్ ఒక్క గుటక వేయగానే, లేబరేటరీ తలకిందులవుతుంది. ప్రొఫెసర్ను ఆశ్చర్యపోయేలా చేయడమే కాదు, మూగవాడిగానూ మారుస్తుంది. ప్రొఫెసర్ రియాక్షన్ కోసం వేచి చూసిన అక్షయ్ , నవ్వుతూ ప్రొఫెసర్ను హిందీలో ' అబ్ మజా ఆయా సర్ ? ' అని ప్రశ్నిస్తాడు . ఇది బ్రాండ్ ట్యాగ్ లైన్ ' ఎనర్జీ బోలే తో స్టింగ్ ' అంటూ ముగుస్తుంది . తద్వారా ఒక్క లైన్లో చిత్రం గురించి చెబుతుంది .

## చట్టప్రకారం చర్యలు

- ఏసి సత్యనారాయణ

అంతర్వేది, ఫిబ్రవరి 13, మనం న్యూస్: సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి సంబంధించిన కేశవ దాసుపాలెం గ్రామంలో గల దేవాలయ భూములలో అక్రమంగా మట్టి త్ర వ్వకాలు జరుగుతున్నాయని సమాచారం అందడంతో వెంటనే ఆలయ అధికారులు స్పందించి సిబ్బందితో సహా భూములు వద్దకు వెళ్లి సోమవారం పరిశీలించడమైనది సంబంధిత రైతులు మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి సత్యనారాయణ, ఆలయ పర్యవేక్షకులు పి విజయ సారధి తెలియజేసారు.



## ఉత్సాహంగా.. ఉల్లాసంగా షార్ట్ ఫిలిం కాంటెస్ట్-2023




గాంధీనగర్, ఫిబ్రవరి 13,( మనం న్యూస్): ప్రతిభ కలిగిన వారిని ప్రోత్సహించడంతో పాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికితీయడమే ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, మధు ఫిలిం స్టూడియోస్, మా ఏపి ఆధ్వర్యంలో షార్ట్ ఫిలిం కాంటెస్ట్-2023 పోటీలు నిర్వహించడం ముదావహమని ప్రముఖ దర్శకులు కస్తూరి శ్రీనివాస్, ఎం.వి.రఘు, సంగీత దర్శకులు సాకేత్ సాయిరాం అన్నారు. మంగళగిరి ఆత్మకూరులోని హ్యాపీ రిసార్ట్స్లో జరిగిన షార్ట్ ఫిలిం కాంటెస్ట్-2023 కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన అనంతరం బాలీవుడ్ నటీమణులు అంకితా బ్రహ్మ, యుక్తా రక్షిత్లు పాల్గొని మాట్లాడుతూ, సినిమా పరిశ్రమ అంటే ఒక యూనిటీ అని ప్రపంచ దేశాలు మన భారతీయత సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన చిత్రాలను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. చిన్న దర్శకులు నుండి పెద్ద దర్శకులు దాకా ప్రతి ఒక్కరిలో ఓక క్రియేటీవిటి, నూతన కధాంశము ఉంటేనే ఆ కథ ప్రాధాన్యత సంతరించుకుంటుందని ఈ తరహా లఘు చిత్రాల పోటీలను తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తాము ముఖ్య అతిథులుగా రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు అంబటి మధుమోహన్ కృష్ణ మాట్లాడుతూ, షార్ట్ ఫిలిం కాంటెస్ట్-2023 పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా అనూహ్య స్పందన లభించిందన్నారు. ఎంట్రీలలో టెక్నికల్ వ్యాల్యూ మరియు కథాంశంతో పాటు ప్రతిభ కలిగిన అందరినీ ఎంపిక చేశామని తెలిపారు. ఇదే స్పూర్తితో త్వరలో జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. ప్రతిభ కలిగిన వారందరినీ అభినందిస్తూ వారు భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కళాభిమానం కలిగిన తనకు చిత్రాలు అంటే ఎంతో ఇష్టమని ఇటువంటి కళాత్మకమైన చిత్రాలను ప్రోత్సహించడం ద్వారా వారిలో సామర్థ్య నైపుణ్యం బయటకు వస్తుందని పేర్కొన్నారు. న్యాయ నిర్ణేతలుగా విచ్చేసిన ప్రముఖ దర్శకులు, సినీ విమర్శకులు ప్రముఖ మేధావులచే చిత్రాల ప్రదర్శన అనంతరం న్యాయ నిర్ణేతల తుది నిర్ణయం మేరకు విజేతలకు ఎంపిక చేసినట్లు చెప్పారు. ఎంపిక కాని వారంతా కూడా నిరాశ చెందకుండా భవిష్యత్తులో మంచి కాన్సెప్ట్, క్రియేటీవీటి ఉన్న చిత్రాలను నిర్మించాలని కోరారు. మొదటి బెస్ట్ షార్ట్ ఫిలిం గా ఐ వాంట్ హాలిడే, రెండో బెస్ట్ షార్ట్ ఫిలిం గా హగ్, మూడో బెస్ట్ ఫిలిం గా మా నాన్న ఆల్కహాలిక్ నిలిచాయి. బెస్ట్ డైరెక్టర్ - ఐ వాంట్ హాలిడే, బెస్ట్ మ్యూజిక్ - హగ్, బెస్ట్( డి ఓ పి) స్వేఛ్ఛ, బెస్ట్ యాక్టర్ - రామ స్వామి (పశువు), బెస్ట్ యాక్ట్రెస్ - స్రవంతి (పశువు), స్పెషల్ అప్రీసియేషన్ అవార్డు ఫర్ చైల్ ఆర్టిస్ట్ - పీ. సాయి హశ్విన్ (చైల్ బెగ్గర్) కు లభించాయి. ఈ సందర్భంగా విజేతలకు గౌరవ అతిథులుగా విచ్చేసి బాలివుడ్ నటీమణులు అంకితా బ్రహ్మ, యుక్తా రక్షిత్ చేతులు మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల నుంచి అభ్యర్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా తృతీయ సప్తాహ మహోత్సవాలు.

పామర్రు ప్రభన్యూస్. కె గంగవరం మండలం పాతకోట గ్రామంలో శ్రీ లోపముద్రంబ సమేత అగస్త్యేశ్వర స్వామి ఆలయం వద్ద 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు తృతీయ శ్రీ అఖండ రామ నామ సప్తాహ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం తెల్లవారుజామున 5 గంటల నుండి భజన కార్యక్రమాలు మొదలయ్యాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అఖండ రామ నామ మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# కోటిఫల ప్రదాయని కోటిపల్లి పుణ్యక్షేత్రం

కె గంగవరం, ఫిబ్రవరి 13, మనం న్యూస్: గౌతమి గోదావరి నది తీరాన ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లే కోటిపల్లిలో వేంచేసి ఉన్న శ్రీ ఛాయా సోమేశ్వరుడిని గోదావరిలో స్నానమాచరించి దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరతాయని ప్రతీతి. మహాశివరాత్రి రోజున రాత్రి ఆలయ గోపురంపై స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి కోటి దీపాలు వేలిగించడం ఇక్కడ ప్రత్యేకత. అష్ట సోమేశ్వరాలయాలో ఇది ఒకటి. ఈ ఆలయంలో పరమశివుడు అత్యంత చిన్న లింగాకారంలో వెలసియున్నారు ఈ పుణ్యక్షేత్రంలో కోటేశ్వర స్వామి శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి సిద్ధ జనార్ధనస్వామి సువర్చల సమేత ఆంజనేయ స్వామి ఆలయాలు ఉన్నాయి.



### పురాణ ప్రశస్తి

చంద్రుడు గురుపత్నిని మోగించిన కారణంగా గురువు శాపానికి గురై ఛాయను కోల్పోతాడు దాంతో సృష్టి కల్లోలు రాగా శాపవిమోచనంగా పవిత్ర గోదావరిలో స్నానమాచరించి శివలింగాన్ని ప్రతిష్ఠించాడని చెప్పడంతో చంద్రుడు ఆ కార్యాన్ని పూర్తి చేసి కోల్పోయిన చాయను తిరిగి పొందుతాడు దీంతో అక్కడ పరమేశ్వరుడిని శ్రీ ఛాయా సోమేశ్వర స్వామిగా పిలుస్తారు.

### శివునికి ప్రీతిపాత్రం శివరాత్రి

మహాశివరాత్రి రోజున జరిగే రుద్రాధ్యాయ పారాయణంలో చేసి అభిషేకాలు ఎంతో లాభదాయకాలు సమస్త పాపక్షయానికి ,అనావృష్టి నివారణకు, గోరక్షణకు, అకాలమృత్యు దోష నివారణకు, ఆభయానికి నాయకత్వం పొందడానికి ,వ్యాధుల నివారణకు, సంతాన ప్రాప్తికీ, కుటుంబ సంక్షేమం తదితరాలకు మొదటి అనువాకం ధనప్రాప్తికి విజ్ఞాన ప్రాప్తికి రెండవ అనువాకం ఆరోగ్యానికి మూడవ క్షయవ్యాధి నివారణకు సంపూర్ణ ఆరోగ్యానికి నాలుగవ అనువాకం మోక్ష ప్రాప్తికి ఐదవ అనువాకం శివునితో సమానమైన పుత్ర పార్టీకి ఐదు ఆరు అనువాకాలు ఆయువుకు ఏడవకు రాజ్య ప్రాప్తికి ఎనిమిదవ అనువాకం ధన కనక వస్తు వాహనాలు వివాహం జరగడానికి తొమ్మిదవ అనువాకం సమస్త భయనాశనానికి పదవ అనువాకం తీర్థయాత్రలకు జ్ఞానార్జనకు పదకొండవ అనువాకం ఇలా సకల కార్యసిద్ధికోసం మహాశివరాత్రి అనువాకాలను ఉద్ధరిస్తూ అభిషేకం చేయడం ఆచారం దీని తర్వాత శివునితో మమేకమవుతూ చమకంతో అభిషేకం జరుపుతారు ఈశ్వరుడు మనకోసం ఎంచుకున్న కాలం మహా శివరాత్రిగా పూర్వీకులు చెబుతారు కాలగమనంలో శుక్లపక్షం కృష్ణపక్షం ఎలా ఉన్నాయో పూర్తి చీకటి అమావాస్య వైపుకు తిరిగి కాలంలో ఇంద్రియ నిగ్రహం ఆత్మసమన్వయం అనే మార్గాల ద్వారా ఈశ్వరతత్వానికి దగ్గరగా వెళ్ళి పాపం మహాశివరాత్రి ఇవి మాసానికి ఒకమారు సంవత్సరానికి ఒకమారు మనకు లభిస్తాయి ఈశ్వరుడు మన కోసం ఎంచుకున్న కాలంగా శివరాత్రిని చెబుతారు.

### మహాశివరాత్రి గాధ

మహాశివరాత్రి రోజు రాత్రి ఆటవికులు బిల్వ వృక్షం పై కూర్చుని క్రూరమృగం నోటికి దొరకకుండా రాత్రంతా ఒక్కో దళం చిందుతూ తెలియకుండానే కింద ఉన్న శివలింగంపై వేస్తూ నిద్రపోకుండా జాగారం అనుకోకుండానే చేశాడు దీంతో మోక్షం పొంది తరించాలని మనకు మహా శివరాత్రి చెబుతుంది ఉపవాసం జాగరణ అనేవి ఇంద్రియ నిగ్రహాలు మనలోని చీకటిని తొలగించుకుని ఈశ్వరతత్వాన్ని తెలుసుకోవడానికి మనకు ఇచ్చిన సాధనాలు ఇలా నీరసంతోను అనారోగ్యంతో ఉన్నవారు ఉపవాసాలు చేసి మరింత అనారోగ్యాన్ని తెచ్చుకోవడం కాదు అదేవిధంగా ఆత్మసాక్షాత్కారానికి తొలిమెట్టు ఇంద్రియ నిగ్రహం శాస్త్రాలు నిర్దేశించిన సమయాలు శక్తివంతమైనవి ఆయా సమయాల్లో చేపట్టే శివుడు స్మరణ శివశక్తుల సమ్మేళనం సృష్టిలోని అన్ని ప్రక్రియలకు అస్తిత్వాలకు మూలమని చెబుతుంది ఈ పత్రిక మహాశివరాత్రి రోజున మహర్షులకు విధితమైనట్లు పురాణాలు చెబుతున్నాయి మానవశరీరంలో నాడులు వాటి నిర్మాణం సకల విశ్వంలోని శక్తులు వాటినుండి ప్రసారమయ్యే శక్తి పెద్ద బ్రహ్మం లయవిన్యాసం అనుసరించి నిర్మించడం జరిగింది శివునికి రెండు స్వరూపాలు చంద్రస్త స్వరూపం అగ్ని స్వరూపం సామాన్యంగా మనం పూజించే శివునిది చంద్ర స్వరూపం కాలాన్ని సాధించే శివుడు కాలాన్ని సూచించే చంద్రుడు కలిసి స్వరూపం చంద్రశేఖర స్వరూపం గృహ దోషాలు గ్రహ దశల్లో సమస్యలు వాటి నివారణకు మహాశివరాత్రి రోజున జరిపే అభిషేకం ఎంతో ప్రధానమైనది మహాశివరాత్రి రోజున ద్వాదశ జ్యోతిర్లింగాలలో వివిధ పంచభూతలింగాలలో ఏ క్షేత్రమైన లేదా మన ఇంటి దగ్గర లోని ఏ శివలింగాన్నేనా సందర్శించి పంచాక్షరీ ఉచ్చరించినవారికి ఎంతో ఫలితం దక్కుతుంది పరమేశ్వరునికి తత్వం ఒక్కటే పరిపూర్ణమైనది ఈ పరిపూర్ణ మైన దానిలో అణువులన్నీ పరిపూర్ణమైన అని తెలుసుకోవడమే సాధన సృష్టి శివలింగమే. ఈ భూమిని కూడా ఒక శివలింగంగా భావించి ధ్యానించాలి సర్వం శివమయం జగత్ అనేది అందరూ ఆచరించాలి.

మహాశివరాత్రి పర్వదినం లో ఏ శివ క్షేత్రంలోనేనా స్నానమాచరించి శివునికి అభిషేకం గావించినచో మంచి ఫలితాలు సిద్ధస్తాయనేది అనాది గా వస్తున్న ఆచారం అందుకే ప్రతియేటా మహాశివ రాత్రి రోజున కోటిపల్లి గోదావరి స్థానం ఘట్టం వద్ద వేలాది మంది భక్తులు స్నానమాచరించి శివునికి ప్రతి రూపంమైన సోమేశ్వర లింగాన్ని దర్శించి అభిషేకాలు చేసి పూజించి అదేరోజు రాత్రి కోటి దీపాలను దర్శించి దీపం వెలిగించి కోటిరెట్లు ఫలితాలు పొందుతున్నారనేది జగమెరిగిన సత్యం.

## జనసేన పార్టీలో చేరిన గౌడుచింత గ్రామస్తులు



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 13(మనం న్యూస్): అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి మండలంలోని. రింతాడ పంచాయతీకి చెందిన గౌడుచింత గ్రామంలోని 80 కుటుంబాల వారు సోమవారం అల్లూరి జిల్లా అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జి వంపూరి గంగులయ్య సమక్షంలో పార్టీ కండువా వేసికొని జనసేన పార్టీలో చేరారు.

## 17న జేఏసీ సదస్సు..

తిరుపతి ప్రెస్ క్లబ్, ఫిబ్రవరి 13, మనం న్యూస్: స్థానిక బైరాగి పట్టెడలోని గంధమనేని శివయ్య భవన్ నందు ఈనెల 17వ తేదీ దళిత , గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాయలసీమ సదస్సును నిర్వహిస్తున్నట్లు... రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత అధ్యక్షులు పి. అంజయ్య పిలుపునిచ్చారు.. ప్రెస్ క్లబ్లో సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ .. పాలకులు తీసుకునే నిర్ణయ లోపాల వలనే తమ వారు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు... నిధులను మార్చి టు మార్చి ఖర్చు పెట్టేయాలని పేర్కొన్నారు .. రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన 27 ఎస్సీ ఎస్టీ సంక్షేమ అభివృద్ధి పథకాలను పునరుద్దించాలని డిమాండ్ చేశారు .. ఎస్సీ ఎస్టీల ప్రత్యేక కుల చట్టాలను రాజ్యాంగబద్ధంగా సక్రమంగా అమలు జరపాలన్నారు .. 41 ఏ సిఆర్ పిసి నోటీసు ద్వారా స్టేషన్ బెయిల్ ఇచ్చి ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రక్రియను నిలుపుదల చేసి , దోషులను శిక్షించాలని కోరారు.. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఆర్డినెన్సు ఎస్సీ ఎస్టీల సమగ్ర అభివృద్ధి నిధి చట్టంగా మార్పు చేయాలని కోరారు. తమ డిమాండ్ల పై తలపెట్టిన సదస్సుకు దళిత , గిరిజన యోధులంతా తరలి రావాలని పిలుపునిచ్చారు.. ఈ విలేకరుల సమావేశంలో ఏపీ యానాదుల సంఘం అధ్యక్షుడు చందమామల కోటయ్య , గిరిజన జేఏసీ చైర్మన్ కృష్ణవేణి , గౌడుగుచింత గోవిందయ్య , లక్ష్మి , సుబ్రహ్మణ్యం , రామచంద్రయ్య అమర్నాథ్ , ప్రసాద్ రావు , గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశవాణి.. వార్తలు చదువుతున్నది..!!

కురబలకోట, ఫిబ్రవరి 13, మనం న్యూస్: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాల నందు ప్రపంచ రేడియో దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ రేడియో ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించేందుకు ఫిబ్రవరి 13న ప్రపంచ రేడియో దినోత్సవాన్ని జరుపుకుంటారు అని, అనేక దేశాలలో, ఇది సమాచారాన్ని అందించడానికి ప్రాథమిక మూలం అని విద్యార్థులతో అన్నారు. మాస్ మీడియా రంగం తొలుత ప్రింట్ మీడియంతో ప్రారంభమైంది. చాలా ఏళ్ల ప్రింట్ మీడియా ద్వారానే వార్తలు తెలిసేవి. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కొద్దీ, శాస్త్రవేత్తలు ధ్వని తరంగాల ద్వారా వార్తలను ప్రసారం చేయడం ప్రారంభించారు. ఈ ప్రయత్నాలే రేడియో ఆవిష్కరణకు తొలి అడుగులు అని అన్నారు. చరిత్రను పరిశీలిస్తే.. 19వ శతాబ్దం మధ్యకాలంలో రేడియో అందుబాటులోకి వచ్చింది. నిర్దిష్ట బ్యాండ్ విడ్త్కు ధ్వని తరంగాలను ప్రసారం చేసేందుకు ఉపయోగపడుతుంది. ఇక మన దేశం విషయానికొస్తే.. 20వ శాతాబ్దం తొలి నాళ్లలో రేడియో అందుబాటులోకి వచ్చింది. అయితే రేడియో ప్రధాన వార్తా ప్రసార మధ్యమంగా అవతరించేందుకు చాలా ఏళ్లు పట్టింది అని అన్నారు. చదువులేని వారికి సమాచారాన్ని సులభంగా చేరవేసేందుకు గానూ రేడియోలలో వార్తలు ప్రసారం చేయడం ప్రారంభించారు. దీనితో వార్తా పత్రికలు చదవలేని వారు, ధ్వని రూపంలో వార్తలను వినడం ద్వారా విషయాలను అర్థం చేసుకోవడం పెరిగిపోయింది. ఈ మాధ్యమం వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి ఏడా ఫిబ్రవరి 13న వరల్ రేడియో డేను జరుపుకుంటున్నాం అని అన్నారు. అధునాతన సాంకేతికతతో దూసుకుపోతున్న ఆధునిక యుగంలోను రేడియో తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ముఖ్యంగా కరోనా సంక్షోభం సమయంలో ఎన్నో నకిలీ వార్తలు ఇంటర్నెట్లో వివరించగా.. రేడియోలో విశ్వసనీయమైన వార్తలను మాత్రమే ప్రసారం చేశాయి. దీనితో పాటు ప్రస్తుతం కమ్యూనిటీ రేడియో వ్యవస్థ కూడా ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందింది అని అన్నారు. అతి త్వరలో ఈ కమ్యూనిటీ రేడియో ను మిట్స్ కళాశాల లో ఘనంగా ప్రారంభిస్తున్నాము అని కూడా ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో రేడియో జాకీ లు, విద్యార్థులు అధ్యాపకుల పాల్గొన్నారు.

## ముత్యపు పందిరి వాహనంపై వెంకన్న


చంద్రగిరి, ఫిబ్రవరి 13, మనం న్యూస్ : శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన సోమవారం ఉదయం 8 గంటలకు అనంతతేజోమూర్తి అయిన శ్రీనివాసుడు యోగనరసింహుడి అలంకారంలో సింహ వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. వాహనం ముందు వృషభాలు, గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

సింహ వాహనం – ధైర్యసిద్ధి:శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి మూడో రోజు ఉదయం దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహ వాహనాన్ని అధిరోహించారు. సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహాధ్వనికి సంకేతం. సింహ రూప దర్శనంతో పైన పేర్కొన్న శక్తులన్నీ చైతన్యవంతమవుతాయి. సోమరితనం నశించి పట్టుదలతో ప్రవర్తించి విజయస్ఫూర్తి సిద్ధిస్తుంది. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను, నా వాహనమైన సింహమూ సమాన ప్రయత్నంతో ఉంటామని ఈ సింహ వాహనోత్సవం ద్వారా శ్రీవారు చెబుతున్నారు.రాత్రి 7 నుంచి 8 గంటల వరకు ముత్యపుపందిరి వాహనంపై స్వామివారు కటాక్షిస్తారు.. వాహన సేవలో జేఈవో వీరబ్రహ్మం దంపతులు, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గురుమూర్తి, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులతో ఒకరైన వేణుగోపాల దీక్షితులు, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, కంకణ భట్టార్ ,బాలాజి రంగాచార్యులు, టెంపుల్ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శభాష్ పోలీస్

తిరుపతి, ఫిబ్రవరి 13, మనం న్యూస్: జిల్లా ఎస్పీ పి. పరమేష్ రెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు దిశ మహిళా పోలీసులు మహిళల యొక్క భద్రత ధ్యేయంగా రద్దీ ప్రాంతాలలో పెట్రోలింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఈస్ట్ దిశా ఫోర్స్ రైల్వే స్టేషన్ శ్రీనివాసం వైపు మూవింగ్ చేస్తున్న సమయంలో ఒక ముసలి ఆయన గాంధీ సర్కిల్ వద్ద రోడ్డు పక్కన నడుస్తూ పక్కనే వున్న డ్రైనేజ్ లో పడిపోయాడు. మేము వెంటనే పక్కనే వున్న షాప్ లోని వ్యక్తుల సహాయం తో ఆ తాత ను పైకి తీసి, శస్త్రచికిత్స చేసి 108 అంబులెన్స్ కి ఫోన్ చేసి ఆస్పత్రి పంపి సేవ చేశారు. ప్రజలు మహిళా పోలీసులు యొక్క సేవలను అభినందించారు.

## ఆధ్యాత్మిక చింతనతో మెరుగైన జీవితం




తిరుపతి (టీటీడీ),ఫిబ్రవరి 13, మనం న్యూస్: జీవనశైలి రుగ్మతలపై మహతిలో ముగిసిన టిటిడి ఉద్యోగుల అవగాహన సదస్సు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడంతో పాటు ఆధ్యాత్మిక చింతన పెంచుకోవడం ద్వారా మరింత మెరుగ్గా జీవితాన్ని సాగించవచ్చని టిటిడి జెఈఓ సదా భార్గవి తెలిపారు. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో టిటిడి ఉద్యోగులకు జీవనశైలి రుగ్మతలు, వ్యాధులు అనే అంశంపై మూడు రోజుల పాటు జరిగిన అవగాహన సదస్సు సోమవారం ముగిసింది.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెఈఓ మాట్లాడుతూ అన్నమయ్య ఒక సంకీర్తనలో పేర్కొన్న విధంగా పుట్టడం, మరణించడం ఖాయమని, కావున ఉన్న జీవితాన్ని శ్రీవారిని స్మరించుకుంటూ ఇతరులకు సహాయపడుతూ గడపాలని కోరారు. టిటిడి యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ఇలాంటి అవగాహన సదస్సులు భవిష్యత్తులో మరిన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రస్తుతం దాదాపు రెండు వేల మంది పురుష ఉద్యోగులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని, మిగిలిన ఉద్యోగులకు త్వరలో మరో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఇంత గొప్ప కార్యక్రమానికి అవకాశం కల్పించిన టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డికి, ఈవో ఎవి.ధర్మారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మూడు రోజులు పాటు ఈ శిక్షణ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన శ్వేత డైరెక్టర్ శ్రీమతి ప్రశాంతికి, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులకు, సహకరించిన సీనియర్ అధికారులకు, ఉద్యోగులకు, శ్రీవారి సేవకులకు ఇతర అన్ని విభాగాల వారికి ధన్యవాదాలు తెలియజేశారు. టాటా క్యాన్సర్ ఆసుపత్రి మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ పి.నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మన శరీరంలో ఒక క్రమ పద్ధతిలో ఉన్న కణాల్లో మార్పులు జరిగి అస్తవ్యస్తంగా మారడాన్నే క్యాన్సర్ అంటారని చెప్పారు. పురుషుల్లో ప్రధానంగా నోరు, గొంతు, ఊపిరితిత్తులు, జీర్ణకోశం, మూత్రాశయం, కిడ్నీలు, ప్రోస్టేట్, మెదడు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఆల్కహాల్, పొగాకుకు దూరంగా ఉండడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా క్యాన్సర్ ను దాదాపు దూరం చేయవచ్చని చెప్పారు. పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి మాట్లాడుతూ తల్లి జన్మనిస్తే అవయవ దానం పునర్జన్మనిస్తుందని చెప్పారు. ఆరోగ్యవంతులుగా ఉండి ఏదైనా కారణంగా బ్రెయిన్ డెడ్ అయినవారు గుండె, కిడ్నీలు, కార్నియా దానం చేయవచ్చన్నారు. ఇటీవల తమ ఆసుపత్రిలో 15 ఏళ్ల బాలుడికి బ్రెయిన్ డెడ్ అయిన ఒక మహిళ గుండెను శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా అమర్చినట్టు తెలిపారు. అవయవ దానం పైన ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. దీనిపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని కోరారు. వ్యాధులు వచ్చినంత మాత్రాన భయపడిపోవాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఉంటూ మంచి చికిత్స తీసుకోవడం ద్వారా నాణ్యమైన జీవితాన్ని గడపవచ్చని తెలియజేశారు. తిరుపతికి చెందిన న్యూట్రిషనిస్ట్, వెల్నెస్ కన్సల్టెంట్ దీప్తి మాట్లాడుతూ 80 శాతం ఆరోగ్య సమస్యలకు ఒత్తిడే ప్రధాన కారణమని, మానసిక ప్రశాంతత అత్యంత ముఖ్యమని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా ముద్ర గల ఆహార ఉత్పత్తులను మాత్రమే వినియోగించాలని సూచించారు.ఆకట్టుకున్న డా.తిరుచ్చి శంకరన్ మృదంగ విన్యాసం. ఎస్వీ సంగీత నృత్య కళాశాల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ప్రపంచ ప్రఖ్యాత మృదంగ వాద్య విద్వాంసులు, కెనడాలోని టొరెంటోలో గల యార్క్ విశ్వవిద్యాలయం ఆచార్యులు డా.తిరుచ్చి శంకరన్(81) మృదంగ లయ విన్యాసం టిటిడి ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకుంది.శంకరన్ మాట్లాడుతూ మెదడు కు సంబంధించిన సమస్యలు ఉన్నవారికి మ్యూజిక్ థెరపీ ఉపశమనం కలిగిస్తుందని చెప్పారు. లయ విన్యాసాన్ని వినడం ద్వారా మతిమరుపు దూరం అవుతుందన్నారు. శ్వేత డైరెక్టర్ శ్రీమతి ప్రశాంతి, 1500 మందికి పైగా పురుష ఉద్యోగులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా అప్రమత్తంగా ఉండండి

### ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట ఫిబ్రవరి 13 మనం న్యూస్ : రానున్న వేసవికాలం దృష్ట్యా పట్టణంలో అన్ని వార్డుల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తుగా యుద్ధప్రాతిపాతికన ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను అధికారులకు సూచించారు. పట్టణంలోని డాం గేనగర్ వాటర్ ట్యాంక్ వద్ద పైప్ లైన్ పునర్ నిర్మాణ పనులకు సామినేని ఉదయభాను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో తాగునీరు సరిగా రావడం లేదని ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పలువురు తమ దృష్టికి తీసుకువచ్చారని ముఖ్యంగా డాంగే నగర్ లో ఉన్న వాటర్ ట్యాంకు వద్ద మోటార్లు సరిగా పనిచేయకపోవడంతో ట్యాంక్ పైకి నీరు ఎక్కటం లేదని తన దృష్టికి తీసుకు రావటంతో కొత్తగా పైపులైన్ వాల్వ్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. దీని ద్వారా ఐదు వార్డులకు ఎటువంటి అంతరాయం లేకుండా పుష్కలంగా నీరు అందించడం జరుగుతుందని వివరించారు. పట్టణంలో ఎక్కడా కూడా నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.సమస్య ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు. రానున్న వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు ఎలాంటి తాగు నీటి ఎద్దడి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వైస్ చైర్మన్ లు తుమ్మల ప్రభాకర్ హ్యాపీ జున్నీసా ఫిరోజ్ ఖాన్ కౌన్సిల్ సభ్యులు కొలగాని రాము వట్టెం మనోహర్ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పింగాళి నరసింహారెడ్డి నేతలు పూసల పుల్లారావు దువ్వల రామకృష్ణ మోరే బాబి కాటకాని నరసింహారావు చిరంజీవి మున్సిపల్ ఏఈ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



### క్రికెట్ పోటీలను ప్రారంభించిన సామినేని

జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్రౌండ్స్ లో రామి శెట్టి సాయి సంగమేష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటును ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను లాంచనంగా ప్రారంభించారు. కోవిడ్ సమయంలో పట్టణానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రామిశెట్టి సాయి కోవిడ్ కారణంగా మృతి చెందారు.ఈ సందర్భంగా అతని స్నేహితులు రామ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో రామిశెట్టి సాయి సంగమేష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సామినేని మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యతోపాటు మానసిక ఉల్లాసాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత చెడు వ్యసనాలకు

బానిసలై తమ భవిష్యత్తును పాడు చేసుకోకుండా క్రీడల వైపు దృష్టి సారించాలని తద్వారా శారీరక ఆరోగ్యంగా పాటు మానసిక ఉల్లాసాన్ని పొందాలన్నారు. అంతర్జాతీయంగా ప్రావీణ్యం పొందిన ఈ క్రికెట్ క్రీడలో యువత నైపుణ్యాన్ని పెంపొందించుకు ంటే మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వైస్ చైర్మన్ లు తుమ్మల ప్రభాకర్ హాఫీ జున్నిస ఫిరోజ్ ఖాన్ తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు డిపో మేనేజర్ ప్రసాద్ పట్టణ ఎస్ఐ కే వి రామారావు క్రికెట్ కోచ్ రాజేంద్ర రామిశెట్టి సాయి సంగమేష్ మెమోరియల్ సభ్యులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో పొట్టి శ్రీరాములు విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు

జగ్గయ్యపేట ఫిబ్రవరి 13 మనం న్యూస్ : జగ్గయ్యపేట పట్టణంలో ఎగుమతి దిగుమతి వర్తక సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీ రాములు విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురాం మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ తదితర తెలుగుదేశం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుని విగ్రహాన్ని పునః ప్రతిష్ట చేసుకోవడం అభినందనీయమని ఈ సందర్భంగా నేతలు అన్నారు ఈ



కార్యక్రమంలో ప్రముఖులు తుమ్మేపల్లి నరేంద్ర రావు తాడేపల్లి సోమేశ్వరరావు తుము లూరి ఆంజనేయులు అప్పన భాస్కరరావు నూకల మురళి తొండపు మోహన్ కొత్త పురుషోత్తం నూకల బాలకృష్ణ సంగీపు బుజ్జిబాబు షేక్ కాసిం బేతు ప్రభాకర్ మద్దుల ఉమామహేశ్వరరావు రాయపూడి శ్రీకాంత్ కనమర్లపూడి అలేఖ్య తదితర నేతలు ఛాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపారులు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి గోల్డెన్ యారో అవార్డుకు ఎంపికైన స్కౌట్ విద్యార్థులు

**- ఇన్ఛార్జ్ కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రశంసలు**



రాయచోటి, ఫిబ్రవరి 13, మనం న్యూస్: జాతీయ స్థాయి గోల్డెన్ యారో అవార్డుకు ఎంపికైన స్కౌట్స్ విద్యార్థులను అన్నమయ్య జిల్లా గౌరవ జాయింట్ కలెక్టర్ తమీం అన్సారియా గారు సోమవారం ఉదయం కలెక్టరేట్లో అభినందించారు. అన్నమయ్య జిల్లా నుండి 6 మంది విద్యార్థులు జాతీయస్థాయి గోల్డెన్ యారో అవార్డుకు ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు తర్ఫీదునిచ్చిన స్కౌట్ అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా డిఇఓ రాఘవరెడ్డి మాట్లాడుతూ ఈనెల 19 నుండి 23 వరకు హర్యానాలో జరిగే గోల్డెన్ యారో అవార్డు ఉత్సవంలో అన్నమయ్య జిల్లాకు చెందిన స్కౌట్ విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. ఈ విద్యార్థులు ప్రాథమిక స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ చతురచరణ్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసినందువలన, స్కౌట్ సంబంధ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనడం వలన గోల్డెన్ యారో జాతీయ అవార్డులకు వీరు ఎంపికయ్యారన్నారు. వీరిలో కురబలకోట మండలం నార్లపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన బి.భువనేష్,దిగువ చెన్నామరి ప్రాథమిక పాఠశాలకు చెందిన బి.చరిత్ రెడ్డి, బి.కార్తీక్, వాయల్పాడు మండలం ప్యారం పల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన ఎన్.శ్రీనివాసులు, బి.అభిషేక్, మదనపల్లి మండలం బాబు నగర్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఎన్. నవీన్ కుమార్ లు ఉన్నారని తెలిపారు . వీరితోపాటు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కబ్ (డీ) మాస్టర్స్ ఆర్.సిద్ధారెడ్డి,కె.సుబ్బారెడ్డి, ఏ.చంద్రశేఖర్ రెడ్డి, వై.రవీంద్రారెడ్డిలు పాల్గొంటున్నారన్నారు. చిన్ననాటి నుండే విద్యార్థులలో సేవాభావం, క్రమశిక్షణ, దేశభక్తి అలవడడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ దోహదం చేస్తుందన్నారు. ఈ జాతీయ స్థాయి అవార్డులకు ఎంపికైన విద్యార్థులకు అన్నమయ్య జిల్లా విద్యాశాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో స్కౌట్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, డిఆర్ఓ సత్యనారాయణ, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 15న జమ్మలమడుగుకు సీఎం రాక



కడప, ఫిబ్రవరి 13, మనం న్యూస్ : ఈనెల 15న(బుధవారం) జమ్మల మడుగు నియోజకవర్గంలో ని సున్నపురాళ్లపల్లె గ్రామంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ చేయడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి విచ్చేయుచున్న సందర్భంగా ఆయా ప్రదేశాలను



పరిశీలించిన కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి,జమ్మల మడుగు శాసన సభ్యులు సుధీర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మైలవరం మండలం లోని పెద్దకొమెర్ల, చిన్నకొమర్ల గ్రామాలలో ఆరోగ్య పరిస్థితులు కారణం గా మరణించిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి అనంతరం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల నాయకులతో సమీక్షించిన కడప పార్లమెంట్ సభ్యులు వై.యస్ .అవినాష్‌రెడ్డి, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరులో రైస్ మిల్ పై విజిలెన్స్ దాడులు

కడప,ఫిబ్రవరి 13, మనం న్యూస్ : మైదుకూరు మున్సిపాలిటీ ప్రొద్దుటూరు రోడ్డులోని ఓ రైస్ మిల్ పై విజిలెన్స్ దాడులు జరిగాయి. ఈ దాడుల్లో భారీగా చౌక బియ్యం బస్తాలు పట్టుబడినట్లు సమాచారం. ఈ మధ్యకాలంలో జిల్లాలోనే కాక మైదుకూరు నియోజకవర్గం లో స్థానికంగా కొంతమంది డీలర్ల నుండి రేషన్ బియ్యం ప్రజలకు అందాల్సిన బియ్యాన్ని కొందరు ఏజెంట్లుగా వ్యాపారాలు చేస్తూ నియోజకవర్గంలో దువ్వూరు, చాపాడు, కాజీపేట, కడప, చెన్నూరు, జీవి సత్రం, వనిపెంట, అనేకచోట నుండి అధికారులు అండదండతో రాజకీయ నాయకుల పలుకుబడితో దర్జాగా రేషన్ బియ్యం వ్యాపారం చేస్తూ కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు. సామాన్యులకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని రైస్ మిల్లులు చేరి బడా వ్యాపారుల చేతులకు వెళుతున్న రెవెన్యూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా ఇలాంటి వారిపై విజిలెన్స్, మండల రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించి ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులకు, స్థానిక ఎమ్మెల్యే ను ప్రజలు వేడుకుంటున్నారు.

## 12 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

**-1 లక్ష 12 వేలు నగదు స్వాధీనం**

**-4 ద్విచక్ర వాహనాలు,7 సెల్ ఫోన్లు స్వాధీనం.**

**-ఎస్ఐ తులసి నాగ ప్రసాద్**

సిద్దవటం, పిబ్రవరి 13, మనం న్యూస్ : మండలంలోని మాధవరం –1 గ్రామపంచాయితీలోని మహబూబ్ నగర్ గ్రామ సమీపంలోని కంపచెట్లలో పేకాట రాయుళ్లపై దాడులు నిర్వహించి రూ.1 లక్ష 12 వేల 630 రూపాయలు నగదు స్వాధీనం చేసుకొని 12 మందిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు సిద్ధవటం ఎస్ఐ తులసి నాగప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మహబూబ్ నగర్ గ్రామంలోని కంపచెట్లలో పేకాట ఆడుతున్నారనే సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి మూళ్ళ పొదలలో 12 మంది పేకాట ఆడుతున్న పేకాటరాయుళ్లపై దాడులు నిర్వహించి అరెస్టు చేశామన్నారు. అలాగే పేకాటరాయుళ్లకు చెందిన 4 ద్విచక్ర వాహనాలతో పాటుగా 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## 600 బస్తాల రేషన్ బియ్యం, లారీ పట్టివేత

**-అక్రమ రేషన్ బియ్యం వ్యాపారంలో అధికారుల అండతో రెచ్చిపోతున్న ఏజెంట్లు**

**-రెవిన్యూ అధికారులు నామ మాత్రం చర్యలతో ప్రజలకు ప్రభుత్వ బియ్యం అందడం లేదు**



కడప, ఫిబ్రవరి 13, మనం న్యూస్ : మైదుకూరు నుండి బద్వేలు కు అక్కడినుండి నెల్లూరు జిల్లాకు తరలిస్తున్న రేషన్ బియ్యం లారీని బద్వేలు మండలం లో గుంతపల్లె వద్ద ఆదివారం గ్రామీణ పోలీ సులు పట్టుకున్నారు. మైదుకూరు నుంచి చౌకబియ్యం లారీలో అక్రమంగా తరలిస్తు న్నట్లు బద్వేలు గ్రామీణ ఎస్సై చంద్రశేఖర్ కు సమాచారం వచ్చింది. వెంటనే ఆయన గుంతపల్లె కూడలి వద్దకు వెళ్లి నిఘా పెట్టారు. లారీ రాగానే సోదా చేయగా అందులో 600 రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. రూ.11 లక్షల విలువైన రేషన్ బియ్యం, రూ.12 లక్షలు విలువైన లారీని పట్టుకుని స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. మైదుకూరు మైదుకూరు నుంచి ప్రభుత్వ రేషన్ తరలిస్తున్న బియ్యం లారీ రవాణా వ్యాపారి శ్రీరామారావు, లారీ ఓనర్ మచునురు సుధీర్, డ్రైవర్ ఖాదర్ బాషాపై కేసు నమోదు చేసినట్లు ఆదివారం సాయంత్రం గ్రామీణ ఎస్సై చంద్రశేఖర్ విలేఖరులకు తెలిపారు.

## సంరక్షణ లేక మృతి చెందుతున్న మూగజీవలైన ఆవులు, లేగదూడలు



కడప, ఫిబ్రవరి 13, మనం న్యూస్ : అన్నమయ్య ఉమ్మడిజిల్లా రాజంపేట నియోజకవర్గంలో సంరక్షణ లేక మూగజీవలైన ఆవులు, లేగదూడలు మృతి చెందుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రాజంపేట పట్టణం లోని ఆకులవీధిలో ఉన్న (బందులదొడ్డి) గోశాలని 2వార్డ్ స్కూల్ గా మార్చడంతో ఇప్పుడు మూగజీవాలైన ఆవులు సేద తీరేందుకు (బందులదొడ్డి) గోశాల లేకపోవడంతో ఆవులకు పశుగ్రాసం, త్రాగునీరు లేక రోడ్లపై ఉంటుండడంతో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తూ,ప్రమాదాబారిన పడుతున్న సంఘటనలు చూసి ఇటీవల మూగజీవాలైన ఆవులకు సేవ చేయాలనే సంకల్పంతో ఇటీవల ఎర్పడిన గోవుల సంరక్షణ సేవా సమితి వారికి ప్రజాప్రతినిధులు,ఉన్నతాధికారులు స్పందించి మూగజీవలైన ఆవులకు ఆశ్రయం ఎర్పాటు చేయాలని పలువురు వాపోతున్నారు. గోవులసంరక్షణ సేవా సమితి వారికి గోశాల ఏర్పాటు చేసేందుకు స్థలం మంజూరు చేసి గోవుల సంరక్షణ సేవా సమితి,సభ్యులకు సహాయ సహకారాలందించాలని గోవుల సంరక్షణ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శి, కార్యవర్గసభ్యులు కోరుచున్నారు.

# మిట్టమీదపల్లి గ్రామ పంచాయితీలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

**-ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల**

**-ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టిన మిట్టమీదపల్లి గ్రామ పంచాయితీ ప్రజలు**




రాజంపేట, ఫిబ్రవరి 13, మనం న్యూస్ : మిట్టమీదపల్లి గ్రామ పంచాయతీలో మండల అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, గ్రామంలోని కుటుంబసభ్యుల నేతృత్వంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మిట్టమీదపల్లి, మిట్టమీదపల్లి హరిజనవాడ, సింగనవారిపల్లి, గొందివారిపల్లి, కొమ్మివారిపల్లి, సుండువారిపల్లి గ్రామాలలో ప్రతి ఇంటికి తిరుగుతూ వైకాపా పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య, అడ్డగోలుగా నిత్యవసర ధరలు, మద్యపానం/మాదకద్రవ్య సమస్య, కుంటుపడిన అభివృద్ధి, ఇసుక మాఫియా, తాగునీటి సమస్య, అవినీతి, మహిళల భద్రత, కరెంటు సమస్య, దుర్భరమైన రోడ్లు, నిధులు దుర్వినియోగం, గిట్టుబాటు ధరలు, రాజధాని రాజకీయాలు, నిలకడలేని పాలన, రేషన్ కార్డులు, పించన్లు కోత వంటి విషయాలపై అవగాహన కల్పిస్తూ వారు వీటిలో ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారో తెలుసుకుంటున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు,ఈ కార్యక్రమానికి హాజరైన బత్యాల గారికి గ్రామాల్లోని ప్రజలు పూలు చల్లుతూ బాణసంచా కాలుస్తూ శాలువాలు వేసి పూలమాలతో సత్కరిస్తూ అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు., ముందుగా మిట్టమీదపల్లి గ్రామంలోని శ్రీ అంకాలమ్మ తల్లి, సీతారా ముల వారి దేవాలయాలను సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు గుడారు విష్ణువర్ధన్ నాయుడు, పొందూరు కొండాయి నాయుడు, గుడారు సుబ్రమణ్యంనాయుడు,నాగినేని నాగేశ్వరరావు, పత్తిపాటి రవి, కొమ్మి బాలాజీ, దియ్యాల రమణ ఇంకా మండలం మరియు గ్రామ పంచాయితీ లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 14 కోట్ల 87 లక్షల రూపాయలతో మండల పరిషత్ బడ్జెట్

గంగవరం ఏజెన్సీ, ఫిబ్రవరి 13, మనం న్యూస్: 2023 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 14 కోట్ల 87 లక్షల 37,300 బడ్జెట్ను మండల పరిషత్ అధ్యక్షుడు పల్లాల కృష్ణారెడ్డి అనుమతితో ఎంపీడీవో బి శ్రీనివాసులు మండల పరిషత్ సాధారణ సమావేశంలో ప్రవేశపెట్టారు. 2023 24 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ అంచనాలుమండల పరిషత్ నిధులు రెండు లక్షల 7 300, సీనరేజీ గ్రాంట్ 18 లక్షలు మొత్తం 20 లక్షల 7300. మండల పరిషత్ 23% పనులు నాలుగు లక్షల 50 వేలు, మండల పరిషత్ 15% పనులు రెండు లక్షల 93600 రూపాయలు, కార్యాలయ ఖర్చులు 12 లక్షల 13500, ప్రాథమిక విద్య ఉపాధ్యాయుల జీతభత్యాలు 8 కోట్ల ఐదు లక్షల నలభై వేలు, ఉపాధి హామీ పథకం నాలుగు కోట్ల 65 లక్షలు, సమాజ అభివృద్ధి ఒక కోటి 14 లక్షల 40 వేలు ప్రజాప్రతినిధుల గౌరవ వేతనం మూడు లక్షల 34 వేలు, 15వ ఆర్థిక సంఘం నిధులు78 లక్షల 66 వేలు, బడ్జెట్ ఆదాయం 14 కోట్ల 87 లక్షల 37,300, వ్యయం 14 కోట్ల 86 లక్షల 87 వేల ఒక వంద, మిగులు బడ్జెట్ 50 గా చూపించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బేబీ రత్నం, ఎంపీడీవో శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు గంగాదేవి, రామ తులసి, కో ఆప్షన్ సభ్యుడు కేఎస్ ప్రభాకర్ రావు, ఎంఈఓ వై మల్లేశ్వరరావు, మండల ఇంజనీ రింగ్ అధికారి వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి విశ్వనాథ్, ఎంపీ టీసీలు, సర్పంచులు, శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 15న నైతిక మానవ విలువల పరీక్షలు

**ప్రిన్సిపాల్ పార్వతి**



డుంబ్రిగుడ, ఫిబ్రవరి 13, మనం న్యూస్: 2022 - 2023 వార్షిక విద్యా సంవత్సరంలోని ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలోని విద్యానభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 15న నైతిక, మానవ విలువల పరీక్షలను నిర్వహిస్తున్నట్లు డుంబ్రిగుడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పార్వతి వెల్లడించారు.ఈ మేరకు సోమవారం స్థానిక విలేకరులకు ప్రకటన విడుదల చేశారు. ఆ ఏడాదిలోని విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు పైన పేర్కొన్న పరీక్షలతో పాటు 17న పర్యావరణ విద్యపై పరీక్షలు నిర్వహించనున్నట్టు ఆమె తెలిపారు. ఆయా పరీక్షల్లో ప్రథమ సంవత్సర విద్యార్థిని విద్యార్థులు తూచా తప్పకుండా విధిగా హాజరు కావాలని ఆమె అన్నారు. కాగా ఆయా పరీక్షల్లో హాజరుకాని విద్యార్థిని విద్యార్థులు ఇంటర్మీడియట్ వార్షిక పబ్లిక్ పరీక్షల్లో హాజరవుతూ ఉత్తీర్ణులై నపటికీ అనర్హులుగా గుర్తించబడుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించి రెండు రోజులపాటుగా ఆయా తేదీల్లో జరగనున్న ఆయా పరీక్షల్లో ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఆమె సూచించారు. పరీక్షల నిర్వహణ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడుతుందని ఈ విషయాన్ని విద్యార్థిని విద్యార్థులు గమనించాలని ఆమె కోరారు.

## నేడు మునిసిపల్‌లో అత్యవసర సమావేశం

కుప్పం, ఫిబ్రవరి 13, మనం న్యూస్ : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం కుప్పం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పిఎస్ మునిరత్నం సూచనల మేరకు రేపు అనగా 14-2-2023 మంగళవారము సాయంత్రము 4 గంటలకు కుప్పం మున్సిపల్ కు సంబంధించిన అత్యవసర సమావేశము తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరుగును కాబట్టి కార్యకర్తలు నాయకులుహాజరు కావలసిందిగా మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్ తెలిపారు

## స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ జీతాలు త్వరగా రిలీజ్ చేయాలి

**-ఎంపీడీవోకు వినతి**



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 13, మనం న్యూస్: శ్రీకాళహస్తి సోమవారం ఉద యం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 11:30 గంటలకి స్వచ్ఛభారత్ కార్మికులకు 12 నెలల జీతాలు త్వరగా రిలీజ్ చేయాలని ఎంపీడీవో ఆఫీస్ నిధిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్వచ్ఛభారత్ కార్మికుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాములు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్మికులకు 12 నెలలుగా జీతాలు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారు వారి కుటుంబాలు ఏ విధంగా పోషించుకోవాలి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తున్నారు 6000 రూపాయలు నుండి పదివేల రూపాయలు పెంచుతామని 2020 లోని పంచాయతీరాజ్ కమిషనర్ గిరిజా శంకర్ సారు ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది జీవో నెంబర్ 680 ప్రకారంగా వీరికి 15 ఫైనాన్స్లో పదివేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాల పైన గడుస్తున్న ఇంతవరకు ఆ వేతనాలు ఇవ్వకపోగా ఇచ్చేటటువంటి ఆరువేల రూపాయలు కూడా సమస్యల కాలంగా ఇవ్వలేదు కార్మికులు ఆవేదన చెందుతున్నారు మరోపక్క పని భారం ఎక్కువై కార్మికులు ఇబ్బంది పడుతున్నారు నిత్యవసర సరుకులు విపరీతంగా పెరిగిపోవడం జరిగింది పెట్రోల్ డీజిల్ ఆయిల్ ధరలు ఆకాశనందుతున్నాయి ఇటువంటి తరుణంలో స్వచ్ఛభారత్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి సంవత్సర కాలంగా జీతాలు రిలీజ్ చేయకుండా వాళ్ళ ఇబ్బందులకు గురి చేస్తున్నారు వారికి గుర్తింపు కార్డులు బ్లౌజులు సోపులు ఆయిల్ బాటిల్ సంవత్సరానికి మూడు జతలు యూనిఫాం ఇవ్వాలని మున్సిపల్ కార్మికులు మాదిరిగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా పారుశుద్ధి కార్మికులకు గుర్తించి వారికి 21 జీతం ఇవ్వాలని కార్మికుల తరపున డిమాండ్ చేయడం జరిగింది వీరికి త్వరగా జీతాలు రిలీజ్ చేయకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున కార్యాలయం చేస్తామని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వైయస్ మనీ సిపిఐ పట్టణ కార్యదర్శి గోపి రూరల్ మండలం సిపిఐ కార్యదర్శి శివకుమార్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సింహవాహనంపై శ్రీసోమస్కందమూర్తి







తిరుపతి (టీటీడీ),ఫిబ్రవరి 13, మనం న్యూస్: తిరుపతిలోని శ్రీకపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడవ రోజైన సోమవారం రాత్రిశ్రీసోమస్కందమూర్తిసింహవాహనంపై అభయమిచ్చారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. మృగరాజుసింహం. దేవతల్లో అత్యంత ఉత్కృష్టుడు పరమేశ్వరుడు. భక్తుల హృదయం గుహ వంటిది. ఆ గుహలోసింహం వంటి ఈశ్వరుని ఆరాధిస్తూ ఉంచుకుంటే జీవుడు ఏ భయాన్ని పొందడు. మృగరాజు వంటి శివపరమాత్మ కొలువై అభయమిచ్చి జీవనాన్ని పాలిస్తుంటే, అరిషడ్వర్గాలనే క్షుద్రమృగాల భయం ఉండదు.ఆకట్టుకున్న సంగీత కార్యక్రమాలు ఆలయం వద్ద గల వేదికపై ఎస్వీ సంగీత, నృత్య కళాశాల, నాదస్వరం పాఠశాల, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. సాయంత్రం ఎస్వీ నాదస్వర పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి రవిప్రభ నాదస్వరం, చంద్రశేఖర్ డోలు బృందం మంగళధ్వని వినిపించారు. ఆ తర్వాత కె.సుధాకర్ బృందం గాత్ర సంగీతం, శ్రీమతి బి.చిన్నమదేవి బృందం గాత్ర సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓదేవేంద్ర బాబు, ఏఈఓపార్థ సారధి, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.


# సాంప్రదాయ కళల పోషణకు టీటీడీ కృషి

**- శిల్పకళాశాలలో మూడు రోజుల శిల్పకళా ప్రదర్శన, అమ్మకాలను ప్రారంభించిన ఈవో ఎవి ధర్మారెడ్డి**





తిరుపతి (టీటీడీ), ఫిబ్రవరి 13, మనం న్యూస్: అంతరించిపోతున్న శిల్పకళ సాంప్రదాయ సంగీత, నృత్య కళలను పోషించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం కృషి చేస్తోందని ఈవో ఎవి ధర్మారెడ్డి చెప్పారు. టీటీడీ శిల్ప కళాశాలలో మూడు రోజులపాటు నిర్వహించే శిల్పకళా ప్రదర్శన, అమ్మకాలను సోమవారం ఈవో ప్రారంభించారు.శిల్ప కళాశాల విద్యార్థులు తయారుచేసిన ఆలయ నిర్మాణం, శిల్ప, సుధా, దారు, లోహ శిల్పాలు, సాంప్రదాయ వర్ణ చిత్రాలు, కలంకారి చిత్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఈవో మాట్లాడుతూ, టీటీడీ అనేక హిందూ ధార్మిక కార్యక్రమాలతో పాటు, సాంఘిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తోందనిచెప్పారు. ఇందులో భాగంగా 30 కి పైగా పాఠశాలలు, ఆసుపత్రులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. శిల్పకళలో నైపుణ్యం సంపాదించిన వారికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. టీటీడీ శిల్ప కళాశాల నుంచి వెళ్లిన అనేక మంది విద్యార్థులు దేశ, విదేశాల్లో మంచి స్థాయిలో ఉన్నారని ఆయన చెప్పారు. విద్యార్థులు శిల్పకళలో ప్రావీణ్యం సాధించి, శిల్పకళను బతికించాలని ఉద్బోధించారు. శిల్ప కళాశాలలో కలంకారి కోర్సులో చేరే విద్యార్థులకు కూడా అడ్మిషన్ సమయంలో రూ. లక్ష డిపాజిట్ చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. శిల్ప కళాశాల నిర్వహణ,



పరిసరాల వాతావరణం చక్కగా ఉందని అధ్యాపకులను, విద్యార్థులను ఈవో అభినందించారు.జేఈవో సదా భార్గవి, డిఈవో శ్రీ భాస్కర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి తో పాటు వివిధకళాశాలలప్రిన్సిపాళ్ళు,విద్యార్థులు పాల్గొన్నారు. కాగా,ఫిబ్రవరి 15వ తేదీ వరకు రోజు ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకుశిల్పకళాప్రదర్శన,అమ్మకాలు జరుగుతాయి.

**ఫిబ్రవరి 14న వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా విడుదల...**

తిరుమల శ్రీవారి దర్శనానికి సంబంధించి ఫిబ్రవరి 22 నుంచి 28వ తేదీ వరకు వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారికి ఆన్లైన్ కోటాను ఫిబ్రవరి 14న ఉదయం 9 గంటలకు టిటిడి విడుదల చేయనుంది.భక్తులు ఈ విషయాన్ని గమనించి ఆన్లైన్లో టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

# ఆ విషయాన్ని కోహ్లీ కెప్టెన్సీ నుంచి నేర్చుకున్నా

- టీమిండియా సారథి రోహిత్ శర్మ




న్యూఢిల్లీ: విరాట్ కోహ్లీ నుంచి కెప్టెన్సీ పగ్గాలు అందుకున్న రోహిత్ శర్మ .. సారథిగా అన్ని ఫార్మాట్లలో విజయవంతమవుతున్నాడు. ఇప్పటికే అతడి నాయకత్వంలో పరిమిత ఓవర్ల క్రికెట్‌లో నంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్న టీమ్ఇండియా.. టెస్టుల్లోనూ విజయాలు సాధిస్తోంది. తాజాగా రోహిత్ కెప్టెన్సీలో బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ఆసీస్‌తో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో కోహ్లీ కెప్టెన్‌గా ఉన్నప్పుడు తాను జట్టులో ఆటగాడిగా ఉన్నానని, ఆ సమయంలో విరాట్ నుంచి కొన్ని నైపుణ్యాలను నేర్చుకున్నానని రోహిత్ శర్మ అన్నాడు.'నేను ఆటగాడిగా ఆడుతున్నప్పుడు విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఉన్నాడు. ఆ సమయంలో నేను ఒక విషయం గమనించా. మనకు వికెట్ రాకపోయినా ఫర్వాలేదు. కానీ, ప్రత్యర్థి తప్పు చేసేలా ఒత్తిడి తీసుకురావాలి. ఈ విషయాన్నివిరాట్ కెప్టెన్‌గా ఉన్నప్పుడు, మన బౌలర్ల నుంచి చూసి నేను నేర్చుకున్నా. అదే నేనెప్పుడు అమలు చేస్తున్నా. ప్రత్యర్థి జట్టుపై ఒత్తిడి తేవాలి. ప్రతి బంతికి వికెట్‌ను ఆశించవద్దు. బంతిని సరైన ప్రాంతాలలో వేయాలి. అప్పుడు పిచ్ కూడా సహకరిస్తుంది'' అని రోహిత్ శర్మ వివరించాడు. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో టీమ్ఇండియా ఎన్నో విజయాలు సాధించి తిరుగులేని జట్టుగా నిలిచింది. దూకుడైన ఆటతీరును కూడా అలవాటు చేసుకుంది. కోహ్లీ నాయకత్వంలోనే ఆస్ట్రేలియాను వారి సొంతగడ్డపై ఓడించి టెస్టు సిరీస్‌ను కూడా కైవసం చేసుకుంది. 2021 ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్‌కూ దూసుకెళ్లింది. రోహిత్ నాయకత్వంలోని టీమ్ఇండియాకు మరోసారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆసీస్‌తో జరుగుతున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత్ మరో రెండు మ్యాచ్‌లలో విజయాలు సాధిస్తే 2023 డబ్ల్యూటీసీ ఫైనల్‌కు దూసుకెళ్తుంది.

## మళ్లీ పెళ్లి చేసుకోబోతున్న హార్దిక్ పాండ్య..



న్యూఢిల్లీ: టీమ్ఇండియా స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్య మళ్లీ పెళ్లి చేసుకోబోతున్నాడు. అవును మీరు విన్నది నిజమే! అయితే, పాండ్య రెండో పెళ్లి చేసుకోవడం లేదు. తన సతీమణి, సెర్బియా నటి నటాషా స్టాంకోవిచ్‌ను మరోసారి వివాహం చేసుకోబోతున్నాడు. వీరిద్దరికి ఇదివరకే పెళ్లయి ఓ కుమారుడు కూడా ఉన్న సంగతి తెలిసిందే. 2020 లాక్‌డౌన్‌లో వీరు రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. దీంతో ఆత్మీయులు, బంధుమిత్రుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా మరోసారి వివాహం చేసుకోవాలని పాండ్య ఎప్పట్నుంచో భావిస్తున్నాడట. ఈ క్రమంలోనే ఈ ఫిబ్రవరి 14న (ప్రేమికుల దినోత్సవం) హార్దిక్ - నటాషా జోడీ ఘనంగా పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ వేడుకకు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ వేదిక కానుంది. ఫిబ్రవరి 13 నుంచి ఫిబ్రవరి 16 వరకు వివాహ వేడుకలు జరుగుతాయని సమాచారం. ఈ నాలుగు రోజుల్లో హల్దీ, మెహందీ, సంగీత్ వేడుకలు నిర్వహిస్తారని తెలుస్తోంది. ఈ విషయంపై హార్దిక్ -నటాషా ఇంకా స్పందించలేదు. 2019 డిసెంబర్ 31న దుబాయ్‌లో పాండ్య.. నటాషా చేతికి ఉంగరం తొడిగి వినూత్నంగా తన ప్రేమను వ్యక్తపరిచి ఎంగేజ్మెంట్ చేసుకున్నాడు. ఆమె కూడా పాండ్య ప్రేమను అంగీకరించింది. ఆ తర్వాత కుటుంబ సభ్యుల సమక్షంలో ఆమెను పెళ్లి చేసుకున్నాడు. 2020లో లాక్‌డౌన్‌లో తన భార్య గర్భవతి అని సోషల్ మీడియాలో పెట్టినప్పుడే అతడికి పెళ్లైందని తెలిసింది. అదే ఏడాది జులైలో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది నటాషా. ఆ బాబుకి అగస్త్య పాండ్య అని నామకరణం చేశారు.

## డబ్ల్యూపీఎల్.. అత్యధిక ధరకు ఎంపికైన టాప్ 5 ప్లేయర్లు వీరే..



ముంబయి: మహిళల ప్రీమియర్ లీగ్ వేలం సోమవారం ముంబయిలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభమైంది. ఈ వేలంలో ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, గుజరాత్, ఉత్తరప్రదేశ్‌ఫ్రాంచైజీలు పాల్గొంటున్నాయి. మరి, ఈ వేలంలో అత్యధిక ధరకు ఎంపికైన మహిళా క్రికెటర్లు ఎవరు? అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో ఇప్పటి వరకు వారి గణాంకాలు ఎలా ఉన్నాయో చూద్దాం.

**స్మృతి మంధాన**

అందరూ ఊహించినట్లుగానే భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన కళ్లు చెదిరే ధరకు ఎంపికయింది. ఆమెను రూ. 3.40 కోట్లకు ఆర్సీబీ జట్టులోకి తీసుకుంది. దీంతో డబ్ల్యూపీఎల్ తొలి సీజన్‌లో అత్యధిక ధరకు ఎంపికైన మహిళా క్రికెటర్‌గా మంధాన నిలిచారు. ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ ఇప్పటి వరకు వన్డేలు, టెస్టులు, టీ20లు కలిపి 193 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఆరు సెంచరీలు, 47 అర్ధ సెంచరీలు చేసింది.

**ఆష్లీ గార్డనర్**

మంధాన తర్వాతి అత్యధిక ధరకు ఆస్ట్రేలియన్ ఆల్రౌండర్ ఆష్లీ గార్డనర్ ఎంపికైంది. ఈమెను గుజరాత్ జెయింట్స్ రూ.3.20 కోట్లకు జట్టులోకి తీసుకుంది. గార్డనర్ ఇప్పటి వరకు 123 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. 12 అర్ధ సెంచరీలు చేసి 110 వికెట్లు తీసింది.

**నాట్ స్కివర్**

ఈ వేలంలో ఇంగ్లాండ్‌కు చెందిన మహిళా ఆల్రౌండర్ నాట్ స్కివర్ను ముంబై ఇండియన్స్ రూ.3.20 కోట్లకు జట్టులోకి తీసుకుంది. ఈమె కుడి చేతి వాటం బ్యాటర్, బౌలర్. ఇప్పటి వరకు ఈమె 206 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఐదు సెంచరీలు, 32 అర్ధ సెంచరీలు చేసి, 153 వికెట్లు పడగొట్టింది.

**దీప్తి శర్మ**

భారత ఆల్‌రౌండర్ దీప్తి శర్మను ఉత్తరప్రదేశ్ వారియర్స్ రూ. 2.60 కోట్లకు జట్టులోకి తీసుకుంది. ఎడమ చేతి వాటం బ్యాటర్, కుడి చేతి వాటం బౌలర్. దీప్తి శర్మ ఇప్పటి వరకు 170 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఒక సెంచరీ, 16 అర్ధ సెంచరీలు చేసి, 193 వికెట్లు తీసింది.

**జెమీమా రోడ్రిగ్స్**

భారత్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.2.20 కోట్లకు జట్టులోకి ఎంపిక చేసింది. ఈ కుడిచేతి వాటం మిడిల్ ఆర్డర్ బ్యాటర్ ఇప్పటి వరకు 97 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. 13 అర్ధసెంచరీలు చేసింది.

## రిటైర్మెంట్ ప్రకటించిన ఇంగ్లండ్ స్టార్ క్రికెటర్



లండన్: ఇంగ్లండ్ స్టార్ క్రికెటర్, ఆ దేశ పరిమిత ఓవర్ల మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ ప్రొఫెషనల్ క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు ఇవాళ (ఫిబ్రవరి 13) ప్రకటించాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు ఇదివరకే (2022 జూన్ 28) గుడ్‌బై చెప్పిన మోర్గాన్.. తాజాగా అన్ని ఫార్మాట్ల ప్రొఫెషనల్ క్రికెట్ నుంచి వైదొలుగుతున్నట్లు ట్విటర్ వేదికగా వెల్లడించాడు. మోర్గాన్.. ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి తప్పుకున్న తర్వాత మిడిల్సెక్స్ (ఇంగ్లండ్ కౌంటీల్లో), సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో పార్ల్ రాయల్స్ జట్ల తరఫున కొనసాగుతున్నాడు. తాజాగా వీటి నుంచి కూడా వైదొలుగుతున్నట్లు పేర్కొన్నాడు.అయితే క్రికెట్‌తో తన అనుబంధం కొనసాగుతుందని స్పష్టం చేశాడు. వ్యాఖ్యాతగా, విశ్లేషకుడిగా బ్రాడ్‌కాస్టర్లతో తన అనుబంధం కొనసాగుతుందని తెలిపాడు. తాను విడుదల చేసిన లేఖలో మోర్గాన్ ఇలా అన్నాడు. విశ్వవ్యాప్తంగా ఫ్రాంచైజీ క్రికెట్ ఆడటం వల్ల చాలా నేర్చుకున్నానని, ఈ క్రమంలో చాలామంది వ్యక్తులతో జీవితకాల పరిచయం ఏర్పరచుకున్నానని తెలిపాడు.అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలిగిన తర్వాత కుటుంబంతో ఎక్కువగా గడపగలుగుతున్నానని.. తాజాగా తీసుకున్న నిర్ణయంతో ఇంకాస్త అధిక సమయం వారికి కేటాయించే అవకాశం ఉంటుందని అన్నాడు. తన క్రికెట్ జర్నీలో తోడుగా, అండగా ఉన్న అభిమానులకు, సహచరులకు, కుటుంబానికి మోర్గాన్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపాడు. కాగా, ఐర్లాండ్ జట్టు తరఫున అంతర్జాతీయ కెరీర్ ప్రారంభించిన మోర్గాన్.. ఇంగ్లండ్ తరఫున తన 13 ఏళ్ల కెరీర్లో 225 వన్డేలు, 115 టీ20లు ఆడాడు. ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్లు, అత్యధిక పరుగుల రికార్డులు మోర్గాన్ పేరిటే నమోదై ఉన్నాయి. 2019లో ఇంగ్లండ్కు తొలి వన్డే ప్రపంచకప్ అందించిన 36 ఏళ్ల మోర్గాన్.. గత సంవత్సరకాలంగా ఫిట్నెస్ సమ స్యలు, ఫామ్ లేమితో సతమతమవుతున్నాడు.ఏడేళ్ల పాటు ఇంగ్లండ్ కెప్టెన్‌గా సేవలందించిన మోర్గాన్.. కెరీర్ మొత్తంలో (ఐర్లాండ్‌తో కలుపుకుని) 16 టెస్టులు, 248 వన్డేలు, 115 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 2 శతకాలు, 3 అర్ధశతకాల సాయంతో 700 పరుగులు, వన్డేల్లో 14 సెంచరీలు, 47 హాఫ్ సెంచరీల సాయంతో 7701 పరుగులు, టీ20ల్లో 14 హాఫ్ సెంచరీల సాయంతో 2458 పరుగులు చేశాడు.

## జాక్‌పాట్ కొట్టిన తెలుగు తేజం..

- వేలంలో కర్నూలు ముద్దుబిడ్డపై కాసుల వర్షం



ముంబయి: ముంబై వేదికగా జరుగుతోన్న వుమెన్స్ ప్రీమియర్ లీగ్ వేలంలో తెలుగు తేజం అంజలి శర్వాణీపై కాసుల వర్షం కురిసింది. అండర్-19 ఫార్మాట్‌లో సత్తాచాటి గతేడాది చివర్లో టీమిండియాలోకి అడుగుపెట్టిన అంజలిని రూ.55 లక్షలకు కొనుగోలు చేసింది యూపీ వారియర్స్.గతేడాది డిసెంబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్ ద్వారా అంతర్జాతీయ క్రికెట్లోకి ఎంట్రీ ఇచ్చింది అంజలి. ఆ తర్వాత దక్షిణాఫ్రికా సిరీస్‌కు కూడా ఎంపికైంది. కాగా అంజలిది ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా ఆదోని సొంత గ్రామం. 2012లో భారత్-19 మహిళల క్రికెట్ జట్టుకు ఎంపికైన ఆమె ఆ తర్వాత 2012-13 సీజన్‌లో రైల్వేస్‌కు ప్రాతినిధ్యం వహించింది. ఆతర్వాత 2019-20 మధ్య ఆంధ్రా జట్టు తరఫున ఆడింది. 2017-18 సీనియర్ మహిళల క్రికెట్ ఇంటర్ జోనల్ త్రీ డే గేమ్ మ్యాచ్‌లో సౌత్‌జోన్ తరఫున ఆడిన అంజలి అద్భుతమైన బౌలింగ్‌తో ఆకట్టుకుంది. ఆ ట్యాలెంట్ తోనే ఇండియా-బీ జట్టుకు ఎంపికైంది. 2020లో పాట్నా వేదికగా జరిగిన మహిళల టీ20 క్వాడ్రాంగులర్ సిరీస్‌లో ఇండియా-బీ జట్టు తరఫున ఆడి మంచిప్రదర్శన కనబర్చింది. అదే ఊపులో టీమిండియాలోకి అడుగుపెట్టింది.

## ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా శుభ్మన్ గిల్..

- 23 ఏళ్లకే ప్రపంచ రికార్డులు బ్రేక్..



న్యూఢిల్లీ: ఫార్మాట్ ఏదైనా పరుగుల వర్షం కురిపించే టీమిండియా నయా సెన్సేషన్ శుభ్మన్ గిల్ జనవరి నెలకు గానూ పురుషుల విభాగంలో ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా నిలిచాడు. జనవరిలో పరిమిత ఓవర్ల క్రికెట్‌లో గిల్ రికార్డులు బద్దలు కొట్టాడు. శ్రీలంక, న్యూజిలాండ్ సిరీస్‌లలో సెంచరీల మీద సెంచరీలు చేశాడు. 23 ఏళ్ల గిల్ జనవరిలో ఏకంగా మూడు సెంచరీలు కొట్టేశాడు. అంతేకాదు ఈ కాలంలో ఏకంగా 567 పరుగులు బాదేశాడు. ఇక హైదరాబాద్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో డబుల్ సెంచరీ సాధించాడు. కేవలం 149 బంతుల్లో 28 బౌండరీల సహాయంతో 208 పరుగులు చేశాడు. తద్వారా వన్డే ఫార్మాట్‌లో డబుల్ సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా ప్రపంచ రికార్డు సృష్టించాడు. కాగా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు కోసం గిల్.. టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్, కివీస్ స్టార్ బ్యాటర్ డెవాన్ కాన్వే నుంచి పోటీ ఎదుర్కొన్నాడు. అయితే ఐసీసీ గిల్ వైపే మొగ్గు చూపించింది.మరోవైపు జనవరి నెలకు గాను మహిళల ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు ఇంగ్లండ్ యంగ్ క్రికెటర్ గ్రేస్ స్క్రీవెన్స్‌కు లభించింది. ఈ ఏడాది జరిగిన అండర్-19 ప్రపంచకప్‌లో ఆమె భారీగా పరుగులు చేసింది. ఇప్పుడీ ఈ అవార్డు గెలుచుకున్న అత్యంత పిన్న వయసు క్రికెటర్‌గా స్క్రీవెన్స్ చరిత్ర సృష్టించింది. కాగా అహ్మదాబాద్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో గిల్ చెలరేగాడు. కేవలం 63 బంతుల్లో 126 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. తద్వారా సచిన్ టెండూల్కర్, రోహిత్, సురేశ్ రైనా, విరాట్ కోహ్లీతో తర్వాత మూడు అంతర్జాతీయ ఫార్మాట్లలో సెంచరీ చేసిన ఐదో టీమండియా క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు.

## స్టార్ హీరోయిన్ల కోల్డ్‌వార్..



నయనతార – మాళవికా మోహన్ మధ్య కోల్డ్‌వార్ ఇప్పుడు ఇటు కోలీవుడ్‌లోనూ అటు మాలీవుడ్‌లోనూ హాట్ టాపిక్‌గా మారింది. ఇటు మళయాళీ అందాల తార మాళవిక.. అటు తమిళ అభినయ సుందరి నయన తార.. ఇద్దరి మధ్యా ఇగోల ఇష్యూ కాకరేపుతోంది. తన కొత్త 'క్రిస్టి' ప్రమోషన్స్‌లో భాగంగా మాళవికా మోహన్ ఓ మలయాళీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తనకు 'లేడీ సూపర్‌స్టార్' పిలుపంటే నచ్చదని, హీరోయిన్లను కూడా హీరోల మాదిరిగానే సూపర్‌స్టార్ అంటూ అభివర్ణించాలన్నారు. నయనతారని లేడీ సూపర్ స్టార్ అనడమేంటి.. ఓన్లీ సూపర్ స్టార్ అంటే చాలంటూ కామెంట్ చేశారు.మాళవిక మదిలోని అంతరార్థమేంటో కానీ.. ఈ వ్యాఖ్యలు నయనతార అభిమానులకు ఆగ్రహం తెప్పించాయి. ఇవే కామెంట్స్‌పై మలయాళ బ్యూటీ మాళవికా మోహన్‌పై లేడీ సూపర్ స్టార్ నయనతార ఫ్యాన్స్ అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. సోషల్ మీడియా వేదకగా పోస్టులు పెడుతూ రచ్చ రచ్చ చేశారు. అయితే, వీరిద్దరి మధ్యా పాత గొడవలు కూడా లేకపోలేదు. గతంలోనూ నయనతారను ఉద్దేశిస్తూ పరోక్షంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు మాళవిక. తాను ఓ లేడీ సూపర్‌స్టార్‌ను చూశానని, అందులోని ఆస్పత్రి సీన్‌లో ఆమె ఫుల్ మేకప్‌తో ఉందని.. ఆ సీన్స్ చూసి షాక్ అయ్యానని మాళవిక వ్యాఖ్యానించారు.మాళవిక కామెంట్స్‌పై స్పందించిన నయనతార దర్శకుడు చెప్పిందే నేను చేశానన్నారు. కమర్షియల్‌కీ, వాస్తవికతకూ ఎంతో వ్యత్యాసం ఉంటుందని మాళవికకు సమాధానమిచ్చారు. కమర్షియల్‌లో హీరోయిన్స్.. ఏ సీన్లోనైనా కాస్త గ్లామర్‌గానే ఉంటారు. వాస్తవిక చిత్రాల్లో సీన్‌కు అనుగుణంగా వాళ్లు మారాల్సి ఉంటుంది. అది కొంత మంది తెలుసుకోవాలంటూ మాళవికకి ధీటుగా కౌంటర్ ఇచ్చారు. ఆ గొడవ సద్దుమణిగిందనుకునేలోపే వీరిద్దరి మధ్యా మరో కొత్త వివాదం రాజుకుంది. అదే ఇప్పుడు నయనతార అభిమానులను మండిపడేలా చేసింది.వివాదం పెద్దదవుతుండడంతో దిగొచ్చిన మాళవికా మోహన్.. నటీమణులందరినీ ఉద్దేశిస్తూ ఆ పదాన్ని ఉపయోగించాను తప్ప నయనతార ఒక్కరిగురించే కాదన్నారు. నాకు నయనతార అంటే ఎంతో ఇష్టమనీ, ఆమెను ఒక సీనియర్‌గా భావించి.. నటనపరంగా ప్రేరణ పొందుతాననీ.. నయనతార అభిమానులను శాంతించమని కోరారు.

## తిండి పెట్టలేదు, నా పరిస్థితి చూసి లైట్‌బాయ్ ఏడ్చాడు



హీరోగా, హీరో తండ్రిగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా అన్ని రకాల పాత్రల్లో పరకాయ ప్రవేశం చేయగల సత్తా ఉన్న నటుడు జగపతి బాబు. వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న ఆయన కెరీర్‌లో గుర్తుండిపోయిన ఓ సంఘటనను మీడియాతో పంచుకున్నాడు.'నేను ఇండస్ట్రీకి వచ్చి దాదాపు 35 ఏళ్లవుతోంది. నాకు సినిమా తప్ప మిగతా ఏం తెలియదు. నాకు బాగా గుర్తుండిపోయిన చేదు సంఘటన చెప్తాను.. సాహసం సినిమాలో నేను సెకండ్ హీరో. ఆ మూవీ షూటింగ్‌లో ఏడు రోజుల పాటు నాకు తిండిపెట్టలేదు, కనీసం తింటారా? అని కూడా అడగలేదు. అప్పుడు లైట్బాయ్ కూడా నా దగ్గరకు వచ్చి ఏడ్చాడు.ఈ అవమానం నాకు మంచి గుణపాఠం నేర్పించింది. ఇక్కడే ఉంటాడులే, ఎలాగో సినిమా చేస్తాడులే అని నన్ను చులకనగా చూసేవారు. ఇతర భాషల్లో సినిమాలు చేసి వస్తే మాత్రం అప్పుడిక్కడ మనకు ప్రత్యేక గౌరవమిస్తారు' అని చెప్పుకొచ్చాడు. తన కుటుంబం గురించి మాట్లాడుతూ.. 'పెద్దమ్మాయి అమెరికన్‌ను పెళ్లాడింది. చిన్నమ్మాయినైతే పెళ్లే వద్దన్నాను. వివాహం అనే సాంప్రదాయాన్నే నమ్మను. పెళ్లి, పిల్లలు.. అని బాధ్యత తీర్చుకోవడానికి వారి వెంటపడటం కరెక్ట్ కాదు. చిన్నమ్మాయి పెళ్లి చేసుకోవాలనుకుంటే తననే వెతుక్కోమన్నాను' అని చెప్పుకొచ్చాడు జగ్గూభాయ్.

# మనం సినిమా

manamcinema

## టాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమైన జాన్వీ.. ఎన్టీఆర్ సినిమాలో ఛాన్స్..!




'జనతా గ్యారేజ్' సూపర్ హిట్ ఫిల్మ్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్‌లో మరో కొత్త సిని మా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ నటిస్తున్న చిత్రాన్ని నంద మూరి కల్యాణ్‌రామ్, మిక్కిలినేని సుధాకర్ నిర్మించనున్నారు. ఈ సినిమాకు తాత్కాలికంగా ఎన్టీఆర్30 టైటిల్ ఖరారు చేశారు. అయితే ఈ సినిమాలో ఎన్టీ ఆర్ సరసన శ్రీదేవి ముద్దుల కూతురు జాన్వీ కపూర్ నటించనున్నట్లు ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఎన్టీఆర్ సినిమాలో జాన్వీ కపూర్ నటించడం ఖాయ ంగా కనిపి స్తోంది. ఎన్టీఆర్ 30 చిత్రంలో నటించేదుకు జాన్వీ ఒప్పుకున్నట్లు సమాచారం. దీంతో టాలీవుడ్‌లో జాన్వీ ఎంట్రీ యంగ్ టైగర్‌తోనే మొదలవనుంది. దీనిపై ఈ నెలాఖరులో మరింత స్పష్టత రానుంది. ఎన్టీఆర్ 30 చిత్ర బృందం గత 6 నెలలుగా పలువురు హీరోయిన్లతో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అయితే ఈ పాన్ ఇండి యా చిత్రాన్ని నెలాఖరులోగాసెట్స్‌పైకి వెళ్లాలని భావిస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఆర్ఆర్ఆర్ తర్వాత జూనియర్ నటిస్తున్న చిత్రమిదే. ఈ సినిమాను ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. ఫిబ్రవరి 23 నుంచి సెట్స్‌పైకి వెళ్లి 6 నుంచి 7 నెలల వ్యవధిలో పూర్తి చేయనున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

## ప్రభాస్ కీలక నిర్ణయం.. ఆ సినిమాకు నో రెమ్యూనరేషన్..!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ఓ సినిమా రాబోతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకు ఇప్పటికే రాజా డీలక్స్ అనే టైటిల్ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస పాన్ ఇండియా చిత్రాలు చేస్తుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఓ వార్త వైరలవుతోంది. ప్రభాస్ ఈ చిత్రానికి ఎలాంటి రెమ్యూనరేషన్ తీసుకోవడం లేదని సమాచారం.ప్రభాస్ వరసగా ఆదిపురుష్, ప్రాజెక్ట్ కె, సాలార్ లాంటి భారీ బడ్జెట్ ప్రాజెక్టుల్లో నటించనున్నారు. ఆ తర్వాత మారుతీ దర్శకత్వంలో రాజా డీలక్స్‌లో కనిపించనున్నారు. తాజా నివేదికల ప్రకారం ఈ సినిమా కోసం ఆయన ఒక్క పైసా కూడా తీసుకోవడం లేదట. కొన్ని కథనాల ప్రకారం సినిమా బడ్జెట్ పరిమితికి మించి పెరగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పరిమిత బడ్జెట్‌తో తెలుగు ప్రేక్షకులకు మంచి సినిమా అందించాలని ప్రభాస్ కోరుకుంటున్నట్లు చెబుతున్నారు.ప్రస్తుతం ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో సాలార్ షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఆ తర్వాత అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొణె, దిశా పటానీలతో నాగ్ అశ్విన్ ప్రాజెక్ట్ కె కూడా నటించనున్నారు. నటుడు సందీప్ రెడ్డి వంగాతో స్పిరిట్ కూడా ప్రకటించారు.

## ఆ చిత్రం చూసే అమ్మాయిలతో ఎలా మాట్లాడాలో నేర్చుకున్నా: రణ్‌బీర్



దర్శక-నిర్మాత యశ్ రాజ్ చొప్రా స్మృత్యంజలిగా నెట్‌ఫ్లిక్స్ ఓ డాక్యుమెంటరీ సిరీస్‌ను రిలీజ్ చేస్తోంది. 'ది రొమాంటిక్స్' పేరుతో రూపొందించిన ఈ డాక్యుమెంటరిని రేపు(ఫిబ్రవరి 14న) వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పలువురు బాలీవుడ్ స్టార్స్‌తో యశ్ చొప్రాతో ఉన్న అనుబంధం, ఆయన దర్శకత్వంలో వచ్చిన పలు లవ్‌స్టోరీ చిత్రాలపై వారి అభిప్రాయలను సేకరించింది నెట్‌ఫ్లిక్స్. ఈ సందర్భంగా 'దిల్‌వాలే దుల్హనియా లేజాయేంగే' సినిమాను ఉద్దేశిస్తూ 'ది రొమాంటిక్స్'లో షారుక్ ఖాన్, కాజోల్ ఈ మూవీ విశేషాలను పంచుకోగా.. ఆయుష్మాన్ ఖురానా, రణ్బీర్ కపూర్ ఈ మూవీ తమని ఎంతగా ప్రభావితం చేసిందో తెలిపారు.ఈ సందర్భంగా బాలీవుడ్ లవర్ బాయ్ రణ్బీర్ కపూర్ మాట్లాడుతూ.. 'దిల్‌వాలే దుల్హనియా లేజాయంగే మా తరానికి నిర్వచనంగా నిలిచింది. ఈ సినిమా చూసినప్పుడు నేను పొందిన అనుభూతి మాటల్లో చెప్పలేను. డీడీఎల్జే నాపై ఎంతో ప్రభావం చూపింది. ఎంతగా అంటే ఈ సినిమా చూశాకే నా తల్లిదండ్రులతో ఎలా నడుచుకోవాలో తెలుసుకున్నాను. డ్రెస్సింగ్ స్టైల్ ఎలా ఉండాలో తెలిసింది. అలాగే అమ్మాయిలతో ఎలా మాట్లాడాలో కూడా ఈ సినిమా చూసే నేర్చుకున్నా' అంటూ చెప్పుకొచ్చాడు. కాగా ఈ డాక్యుమెంటరీ సిరీస్‌ని ఆస్కార్, ఎమ్మీ అవార్డుల నామినీ స్మృతి ముంద్రా నిర్మించారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 14న విడుదల చేస్తున్నారు.


## స్పీడ్ పెంచిన మాస్ రాజా..

### సెకండ్ సింగిల్‌తో రానున్న రావణాసుర




వరుస బ్లాక్‌స్టర్లతో ఫుల్ స్వింగ్‌లో ఉన్నారు మాస్ మహారాజా రవితేజ. ఇటీవలే ధమాకాతో సూపర్ హిట్ అందుకున్నాడు రవితేజ. అలాగే మెగాస్టార్ చిరంజీవితో కలిసి వాల్తేరు వీరయ్యతో మరో సూపర్ హిట్ అందుకున్నాడు. ఈ క్రమంలోనే మరో ఇంట్రెస్టింగ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్ వర్మ దర్శకత్వంలో అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టీ టీమ్‌వర్క్స్‌పై రూపొందుతున్న ఎంగేజింగ్ యాక్షన్ థ్రిల్లర్ 'రావణాసుర'తో ఈసారి థ్రిల్ చేయడానికి సిద్ధంగా వున్నారు. అభిషేక్‌నామా, రవితేజ ఈ చిత్రానికి నిర్మాత లుగా వ్యవహరిస్తున్నారు.రవితేజ పుట్టినరోజున రావణాసుర డిఫరెంట్ షేడ్స్ చూపించే ఒక గ్లింప్స్ విడుదల చేయడం ద్వారా ప్రమోషన్లను ప్రారంభించారు మేకర్స్. ఇటీవల హర్షవర్ధన్ రామేశ్వర్ స్వరపరిచిన థీమ్ సాంగ్‌ను విడుదల చేయడం ద్వారా మ్యూజిక్ ప్రమోషన్లనుస్టార్ట్ చేశారు. ఎలక్ట్రిఫైయింగ్, వైబ్రెంట్ ట్రాక్ మ్యూజిక్ చార్టులలో అగ్రస్థానంలో నిలిచింది. హర్షవర్ధన్ రామేశ్వర్‌తో పాటు భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ రోజు మేకర్స్ రెండవ సింగిల్ ప్యార్ లోన పాగల్ లిరికల్ వీడియోను ఫిబ్రవరి 18న విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశాడు.షేడ్స్‌తో బ్లాక్ అవుట్ ఫిట్ ధరించిన రవితేజ పోస్టర్లో అల్ట్రా-స్టైలిష్‌గా కనిపిస్తు గ్రేస్ ఫుల్ డ్యాన్స్ మూమెంట్‌తో ఆకట్టుకున్నారు. సుధీర్ వర్మ రవితేజను లాయర్ పాత్రలో మునుపెన్నడూ చూడని విధంగా హై యాక్షన్‌లో ప్రజంట్ చేస్తున్నారు. శ్రీకాంత్ విస్సా ఈ చిత్రానికి సరికొత్త కథని అందించారు. సుధీర్ వర్మ తన మార్క్ టేకింగ్‌తో ఈ చిత్రాన్ని కథనంలో ఊహించని మలుపులతో స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు. సుశాంత్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో అను ఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా,దక్షానాగర్కర్, పూజిత పొన్నాడ.. కథానాయికలుగా నటిస్తున్నారు. విజయ్ కార్తీక్ కన్నన్ టోగ్రఫీ అందిస్తుండగా శ్రీకాంత్ ఎడిటర్ గా పని చేస్తున్నారు. ఏప్రిల్ 7,2023న రావణాసురు గ్రాండ్‌గా విడుదల కానుంది.

## నెట్‌ఫ్లిక్స్‌కు వెంకటేశ్ వార్నింగ్, వీడియో రిలీజ్..



దగ్గుబాటి హీరోలు వెంకటేశ్, రానా కలిసి నటిస్తున్న వెబ్ సిరీస్ రానా నాయుడు. సుపర్ణ్ వర్మ, కరణ్ అన్షుమాన్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ అమెరికన్ క్రైమ్ డ్రామా సిరీస్ రే డొనవన్కు రీమేక్‌గా తెరకెక్కుతోంది. ఈ వెబ్ సిరీస్ త్వరలో నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. ఈ క్రమంలో నెట్‌ఫ్లిక్స్‌పై గరమయ్యాడు వెంకీ. చేతిలో గన్ పట్టుకుని బెదిరిస్తున్న ఓ వీడియోను ట్విటర్లో షేర్ చేశాడు. 'చాలా పెద్ద తప్పు చేస్తున్నావు నెట్‌ఫ్లిక్స్.. రానా నాయుడులో హీరో ఎవరు? నేను. అందరికంటే పెద్ద స్టార్ ఎవరు? నేను. అందంగా కనిపించేది నేనే, ఫ్యాన్స్ కూడా నా వాళ్లే! కాబట్టి షోకి రానా నాయుడు కాదు నాగా నాయుడు అని ఉండాలి. నాతో మజాక్‌లొద్దు' అని వార్నింగ్ ఇచ్చాడు వెంకీ. ఈ వీడియోను సురేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్ రీట్వీట్ చేయగా అది వైరల్‌గా మారింది. ఈ వీడియోలో వెంకీ లుక్ బాగుందంటూ కామెంట్లు చేస్తున్నారు నెటిజన్లు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.